
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
గురువారం 3 ఆగస్టు 2017 | 16





పేగు బంధం

తెంచుకెళ్లారు!

ఎవరో తెలియదు.. ఎక్కడి నుంచో వచ్చిందో తెలియదు. అమ్మ చేత గోరుముద్దలు తింటూ నాన్నతో ఆడుకోవాల్సిన ఈ పాలబుగ్గల చిన్నారిని వదిలించుకున్నారు. ఆడబిడ్డ అనో.. మరే ఇతర కారణాలచేతనో అభంశుభం తెలియని పసిపాపను ఆత్మకూరులోని వంద పడకల ఆసుపత్రిలో వదిలి వెళ్లారు. పడక మీద ఏడుస్తున్న బాలికను అక్కడున్న సిబ్బంది చేరదీశారు. వివరాలేవీ చెప్పలేకపోవడంతో ఐసీడీఎస్ అధికారులకు, పోలీసులకు సమాచారం అందించారు.

6వ పేజీలో

గ్రంథాలయాలపై

బకాయి బండ!

- రూ.2.51 కోట్లపైగా సెస్ బకాయిలు
- భారంగా లైబ్రరీల నిర్వహణ

9

6

1.5 టన్నుల

ఎర్రచందనం పట్టివేత

ఏసీబీ చూస్తోంది..

బ్యాంకు ఖాతాల్లోనే

లంచం వేయండి!

అవినీతి అధికారుల కొత్త పంథా

వరుసదాడులతో ఇంజనీర్ల బెంబేలు

నేరుగా తీసుకునేందుకు నిరాకరణ

బంధుమిత్రుల ఖాతాలకు సొమ్ము మళ్లింపు

మరికొందరు వస్తువుల కొనుగోళ్లు

ఓకే.. అన్నాకే బిల్లులు సిద్ధం

ఇరిగేషన్, పీఆర్‌లో ఇదీ సంగతి


9వ పేజీలో

తీగ లాగితే..

నెలంతా కదిలింది!

- ముంగిపు దశకు బెట్టింగ్ వేట
- కృష్ణ సింగ్ ఇచ్చిన సమాచారమే కీలకం
- తెరవెనుక టీడీపీ, వైసీపీ నేతలు, అనుచరులు
- పోలీస్ అదుపులో 50 మంది బుకీలు, వంద మంది బెట్టింగ్ రాయుళ్లు, పంటర్లు
- నేడు అరెస్టు చూపనున్న పోలీసులు
- ఇప్పటికే ఇద్దరు డీఎస్పీలు వీఆర్‌కు..
- మరో ఇద్దరు సీఐలు, ఆరుగురు కానిస్టేబుళ్లపై వేటు
- జిల్లాలో అక్కడక్కడా మూలాలు
- విద్యానగర్‌లో బెట్టింగ్ బంగార్రాజులు
- సూళ్లూరుపేటలోనూ తీగలాగుతున్న పోలీసులు
- కావలిలో జీవీ, మరికొందరు
- సింగిల్ నెంబర్ ఆటకూ ఫుల్‌స్టాప్
- జిల్లా విడిచి అజ్ఞాతంలో ఎందరో..

క్షణం.. క్షణం ఉత్కంఠ రేపుతున్న క్రికెట్ బుకీలు, బెట్టింగ్ రాయుళ్ల అరెస్టుకు ఎట్టకేలకు ముహూర్తం ఖరారయ్యింది. గురువారం ఉదయం వీరిని అరెస్టు చూపేందుకు పోలీసులు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే ఇద్దరు డీఎస్పీలు, ఇద్దరు సీఐలు, ఆరుగురు జీడీ కానిస్టేబుళ్లపై వేటు పడింది. నెల రోజులుగా బుకీలు, బెట్టింగ్ రాయుళ్ల కోసం కొనసాగిన వేటకు ముగింపు పలుకుతున్నారు. వారు వీరు అన్న తేడా లేకుండా టీడీపీ, వైసీపీ నేతలు ఉమ్మడి దందా సాగించినట్లు సమాచారం. జిల్లా ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ మాత్రం నిబ్బరంగా వ్యవహరిస్తూ ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తూ ఈ కేసు ఛేదిస్తున్నారు. నాటి పేకాట నుంచి నేటి అరెస్టుల వరకు ఎన్నో మలుపులు, ట్విస్ట్‌లు కొనసాగాయి. ఇక జిల్లాలో క్రికెట్ బెట్టింగ్‌లు, పేకాట అన్నవి విని పించవని ప్రజలు సంబర పడుతున్నారు.



బుకీలుగా 'నవరత్నాలు'

- కృష్ణ సింగే బాస్
- అంతా నెల్లూరు, పేట, కావలి వాసులే
- మరో 21 మంది బెట్టింగ్ రాయుళ్లు

8లో..



ఇన్‌'స్టెంట్' మాయాజాలం

గుండె జబ్బుతో ప్రైవేటు ఆసుపత్రులకు వెళితే గుండెలు పిండేస్తున్నారు. రక్తనాళం మూసుకుపోయిందంటూ జేబుకు చిల్లు పెడుతున్నారు!. గుండెకు రక్త సరఫరా ఆగిపోకముందే స్టెంట్ వేయాలంటూ ఇష్టారాజ్యంగా బిల్లులు వసూలు చేస్తున్నారు. అనారోగ్యాన్ని ఆసరాగా తీసుకొని ఇన్‌స్టెంట్ మాయాజాలం సృష్టిస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన దానికన్నా అధిక ధరలకు స్టెంట్‌లు విక్రయిస్తున్నారు. మరోవైపు ఎన్టీఆర్ వైద్యసేవ స్టెంట్ అమర్చి అటు ప్రభుత్వం నుంచి ఇటు రోగి నుంచి కూడా నగదు వసూలు చేస్తున్నారు.

6

'పసుపు' మరకపై ఆరా

- టీడీపీ రాష్ట్ర కమిటీ దృష్టికి వ్యవహారం
- బీదను వివరణ కోరినట్లు సమాచారం
- నేడు కీలక నిర్ణయం
- ఎమ్మెల్యే బొల్లినేని పీఏ రాజశేఖర్ తొలగింపు
- ఓ సీఐ పాత్రపై అనుమానం

7లో..

ఏ పట్టణంలోనైనా.. పల్లెలోనైనా వారు వ్యాపారం చేసేచోటే నివాసం. అయినా వారి జీవితాల్లో ఎదుగూబొదుగూ లేదు. వారిది లిపి లేని భాషే అయినా దేశమంతా మాట్లాడతారు. పిల్లల ఆటబొమ్మలు, మొలతాళ్లు, పిన్నీసులు, బొట్లు, క్యాట్‌బాల్‌లు, గోలీలు, బొంగరాలు, పూసల వస్తువులను ఇంటి దగ్గర ఆడవారు విక్రయిస్తుంటారు. మగవారు మాత్రం పట్టణంలోని పందులను, కోతులను, కుక్కలను పట్టి, అధికారులు లేదా ప్రజలు ఇచ్చే తులమో.. ఫలమోతో జీవిస్తారు. వీరి పిల్లలెవరూ బడిబాట పట్టిందిలేదు. వీరిలో ఎవరికీ పక్కాగృహాలు, సంక్షేమ పథకాలు అందిన దాఖలాలు లేవు. ఇంతకీ వీరు ఎవరంటా రా? అదేనండీ... నక్కలోళ్లు. ప్రతి పట్టణంలోనూ వీరు కనిపిస్తారు.

- నాయుడుపేట

సామాన్యశాస్త్రం



నక్కలోళ్లు సామూహికంగా నివసించే పాతబస్టాండ్ సెంటర్

తరాలు మారినా.. మారని తలరాతలు

ఏళ్ల తరబడి ఎదుగూ బొదుగూ లేని బతుకులు

నాటి పిట్టల రాజులే.. నేటి నక్కలోళ్లు

పథకాలెన్ని ఉన్నా.. దరిచేరని వైనం ● కులమే ఇంటిపేరుగా..

లిపిలేని భాష వారిది..


ఇంటిపేర్లు మార్చండి..



మా ఇంటి పేర్లను, మా కులాల్లోని తెగలను గుర్తించి ఆ ప్రకారం నమోదు చేసి మమ్మల్ని మనుషులుగా గుర్తించాలి. మా జాతి అందరిని ఒకే ఒక్క నక్కలోళ్ల ఇంటి పేరు మార్చేయడం అమానుషం. దాంతో మేము ఎలా వివాహాలు చేసుకోవాలి.

- నక్కల చరణ్

ప్రభుత్వ పథకాలు అందజేయాలి



ప్రభుత్వ పథకాలు ఏవీ మాకు అందటం లేదు. ఇటీవల అన్న చిరంజీవి, అతడి రెండేళ్ల కుమారుడు అగ్ని ప్రమాదంలో మృతి చెందారు. అయినా ప్రభుత్వం నుంచి మాకు ఆపద్బంధు పథకం కిందగానీ, చంద్రన్నబీమా కిందగానీ సాయం అందలేదు.

- నక్కల రాజశేఖర్

● కులమే ఇంటిపేరుగా..

పిట్టల దొరలుగా.. పిట్టల రాజులుగా ఉండే నక్కలోళ్లను... నేడు నక్కలోళ్లుగా పిలుస్తారు. నక్కలోళ్లు అంతా ఒకే కులమైనా, ఆ కులంలో అనేక వర్గాలు ,ఇంటి పేర్లు ఉన్నాయి. వాళ్లల్లో అగ్రస్థానంగా గోవిందవాలా, రాముడువాలా, జంబ్లావాలా, సేతియాలు ముఖ్యులు. తరువాత మన్నెవాలా, మక్రేవాలా, దత్తా, గాలీవాలా, దార్కేవాలా, పోవర్ తదితర వర్గాలు ఉన్నాయి. అయినా నక్కలోళ్ల అందరి ఇంటిపేర్లు, తెగలు లేకుండా రేషన్‌కార్డుల్లో, ఓటర్ కార్డుల్లో నక్కలోళ్లుగా పేర్కొన్నారు. తమకు అనేక ఇంటిపేర్లు, వర్గాలు ఉన్నా అందరిని నక్కలోళ్లుగా పేర్కొనడం బాగా లేదని వారు తెలిపారు. దీంతో తమ వివాహాలకు ఎలా వరుస కలుస్తుందని వారు ప్రశ్నిస్తున్నారు.

● అందని సంక్షేమం

వీరిలో కొందరికి రేషన్‌కార్డులు, ఓటరు కార్డులు ఉన్నాయి. అయినా వివిధ సంక్షేమ పథకాలు వీరికి అందడంలేదు. ప్రభుత్వ రుణాలు కూడా అందడంలేదు. వీరికి ఇళ్ల స్థలాలుగానీ,పక్కాఇళ్లు కానీ ప్రభుత్వం మంజూరు చేయడంలేదు. ఏళ్ల తరబడి కులవృత్తినే నమ్ముకుని జీవిస్తున్నారు.

వృత్తిపరంతా ప్రోత్సాహాలు కూడా అందడం లేదు. విద్య, వైద్య సౌకర్యాలకు వీరు దూరం. ఎన్నికప్పుడు నాయకులు వీరిని ఉపయోగించుకుంటారేగానీ, ఆ తరువాత వీరి గురించి పట్టించుకోరు. రోడ్డు పక్కన, ఖాళీ స్థలాల్లో వీరు గుడారాలు వేసుకుని జీవిస్తారు. అక్కడే వ్యాపారులు చేసుకుంటూ, అందులోనే నివా సాలు ఉంటుంటారు.



నక్కలోళ్ల స్నానాలగది

కోతితో ఆడుకుంటున్న చిన్నారి


వ్యాపారాలకు స్థలం కేటాయించాలి



తాము ఎన్నో ఏళ్లుగా వ్యాపారం చేసుకొంటున్న స్థలంలోనే వ్యాపారాలకు స్థలం కేటాయించాలి. అలాగే పక్కా గృహాలు అందజేయాలి. తద్వారా మా పిల్లలను చదివించుకునే అవకాశం ఉంటుంది.

- నక్కల సంధ్య

ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి



పూసలు, పిన్నీసులు, బొమ్మలు అమ్ముకొంటూ జీవనం సాగిస్తున్నాం. పట్టణంలో కుక్కలు, పందులు, కోతులు పట్టుకొని కొంతమందిమి బతుకుతున్నాం. అయినా మా జీవితంలో ఎలాంటి అభివృద్ధి లేదు. ప్రభుత్వ పథకాలు పూర్తిగా తెలియడం లేదు. మాకు అన్ని పథకాలు అందేలా చూడాలి.

- నక్కల చంద్రబాబు

ఆధ్యాత్మికం

కోరిన కోర్కెలు తీర్చే సాయిబాబా

● ప్రధాన అర్చకుడు బండారు సుబ్బయ్య



"నాయుడుపేట బ్రాహ్మణవీధిలోని షిరిడీ సాయిబాబా మందిరం 39 ఏళ్ల క్రితం ఈ ప్రాంతంలో తొలి ఆలయం. నాటి నుంచి బాబాకు నిత్య దూపదీప నైవేద్యాలతో, వేడుకలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు. కోరిన కోర్కెలను తీర్చేబాబాగా భక్తులు విశ్వసిస్తున్నారు. బాబాను సందర్శించిన అనంతరమే ఏ శుభకార్యాలయాలైనా ప్రారంభించడం ఇక్కడ ఆనవాయితీ."

- నాయుడుపేట

ఉద్యోగపర్వం

10 శాతం కంట్రిబ్యూషన్ ఎత్తివేయాలి

● బీటీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టేటి రమేష్



"సీపీఎస్ ఉద్యోగులకు ప్రభుత్వం ఎంతో ఉపయోగకరమైన జిఓ121ను ఈనెల 18న విడుదల చేసింది. ఈ జిఓలో పలు అంశాలు ఉద్యోగులకు ఆమోదయోగ్యంగా ఉన్నాయి. దీని ప్రకారం సీపీఎస్ ఉద్యోగులకు ఫ్యామిలీ పెన్షన్ సౌకర్యం కల్పించారు. సీపీఎస్ ఉద్యోగి సర్వీసులో ఉండి మరణించినా, లేక ఉద్యోగ విరమణ తర్వాత చనిపోయినా అతని భార్యకు ఫ్యామిలీ పెన్షన్ వర్తిస్తుంది. ఏడు సంవత్సరాలు సర్వీసు చేసి ఉద్యోగి చనిపోతే అతని భార్యకు బేసిక్‌పేలో 30 శాతం ఫ్యామిలీ పెన్షన్ ఇస్తారు. ఏడేళ్లకుపైగా సర్వీసు పూర్తిచేసి ఉద్యోగంలో ఉండగానే మరణిస్తే మొదటి ఏడేళ్లకు 50శాతం పెన్షన్, ఏడేళ్ల తర్వాత 30 శాతం పెన్షన్ వస్తుంది. అయితే నూతన పెన్షన్ కోసం ఉద్యోగి చెల్లించిన 10 శాతం కంట్రిబ్యూషన్ డబ్బు మొత్తం ప్రభుత్వ ఖాతాకు జమచేస్తూ అంగీకరపత్రం ఇవ్వాలి. అప్పుడే ఈ ఫ్యామిలీ పెన్షన్ వస్తుంది. ప్రభుత్వం ఈ 10 శాతం కంట్రిబ్యూషన్ జమను ఎత్తివేయాలి."

- నెల్లూరు(కలెక్టరేట్)

అమ్మానాన్న లేరు.. చదువుకోవాలనుంది సారూ..

● ఆర్డీవోకి విన్నవించుకున్న చిన్నారి ● గురుకుల కన్వీనర్‌తో మాట్లాడిన ఆర్డీవో

నాయుడుపేట : చిన్నతనంలో అమ్మా,నాన్న చనిపోయారు.. అమ్మమ్మ వద్ద ఉంటూ చదువుకుంటున్నా ఇటీవల అమ్మమ్మ కూడా చనిపోవడంతో తాతయ్య కూలి పని చేసి నన్ను చదివంచలేకున్నాడని ఓ చిన్నారి ఆర్డీవోకు మొర పెట్టుకుంది. సైదాపురం మండలం చీకవోలు గ్రామానికి చెందిన చంద్ర పార్వతి-శివయ్యల కుమార్తె స్వాతి తన తాతతో కలిసి బుధవారం ఆర్డీవోకి వినతిపత్రం సమర్పించింది. తనకు చదువుకోవాలని ఉందని ఇందుకు సహకరించాలని కోరింది. దీంతో ఆర్డీవో గురుకుల పాఠశాల, కళాశాలల కన్వీనర్ టి. హేమలతతో మాట్లాడి 5వ తరగతిలో ప్రవేశం కల్పించాలని కోరారు. దీంతో స్పందించిన హేమలత ఉన్నతాధికారులకు సమాచారం అందించి స్వాతి విద్యాభ్యాసానికి ఏర్పాటు చేస్తానని చెప్పారు.



ఆర్డీవోతో మాట్లాడుతున్న చిన్నారి స్వాతి

కొనసాగుతున్న ఉపాధ్యాయ

బదిలీల కౌన్సెలింగ్

- షెడ్యూల్‌లో మార్పులు చేసే అవకాశం
- నేడు షెడ్యూల్ ప్రకారం కౌన్సెలింగ్



అధికారులతో చర్చిస్తున్న డీఈవో

నెల్లూరు (క్యాంపస్) : ఉపాధ్యాయ బదిలీల కౌన్సెలింగ్ ప్రక్రియ బుధవారం నగరంలోని కొత్త జడ్పీ హాలులో యథావిధిగా కొనసాగింది. ఎస్ఏలకు, ఎస్ఏ పీడీలకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సెలింగ్‌లో ఎస్ఏ తెలుగు (ఎల్‌బీ)లో 109 మంది కౌన్సెలింగ్‌కు హాజరుకాగా 87 మంది బదిలీ అయ్యారు. ఎస్ఏ తెలుగు (ప్రభుత్వ)లో 9 మందికి నలుగురు బదిలీ అయ్యారు. ఎస్ఏ హిందీ (ఎల్‌బీ)లో 111 మందికి 63 మంది బదిలీ కాగా ఎస్ఏ హిందీ (ప్రభుత్వ) లో ఆరుగురికి ఇద్దరు, ఎస్ఏ ఉర్దూలో ఒకరు, ఎస్ఏ సంస్కృతంలో ఒకరు బదిలీ అయ్యారు. ఎస్ఏ పీడీ (ఎల్‌బీ)లో 47 మందికి 44 మంది బదిలీ కాగా, ఎస్ఏ పీడీ (ప్రభుత్వ)లో ఏడుగురు బదిలీ అయ్యారు. ఈ కౌన్సెలింగ్ రెండవ రోజు ప్రశాంతంగా ముగిసింది.

షెడ్యూల్‌లో మార్పులు

ఉపాధ్యాయ బదిలీల కౌన్సెలింగ్ డీఈవో విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల ఒకటో తేదీ నుంచి 14వ తేదీ వరకు కొనసాగాల్సి ఉంది. అయితే విద్యాశాఖ కమిషనర్ సంధ్యారాణి 7వ తేదీ లోపు కౌన్సెలింగ్ పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో షెడ్యూల్‌లో పలు మార్పులు చోటుచేసుకొనున్నాయి. దీనిపై డీఈవో మువ్వారామలింగం బుధవారం అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ఏయే తేదీల్లో ఎవరికి కౌన్సెలింగ్ నిర్వహించాలన్న దానిపై చర్చించారు. రాత్రి 9గంటల వరకు ఈ చర్చలు కొనసాగాయి. అయితే కమిషనర్‌తో చర్చించి మరో రెండు రోజులు అధిక సమయం అడిగి స్పష్టమైన సమాచారం అందజేస్తామని డీఈవో తెలిపారు. ప్రస్తుతం కౌన్సెలింగ్ జరుగుతున్న నూతన జడ్పీ కార్యాలయంతో పాటు మూలాపేటలో ఉన్న బాలికల పాఠశాలలోను మరో కౌన్సెలింగ్ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. ఆ కేంద్రంలో ఏ తేదీల్లో ఏ నెంబర్ల ప్రకారం కౌన్సెలింగ్ నిర్వహిస్తారన్న వివరాలను ఈ రోజు వెల్లడించే అవకాశం ఉంది.

నాలుగవ తేదీ ఎల్‌పీ, పీఈటీలకు ప్రమోషన్లు

జిల్లాలో అర్హత కలిగిన లాంగ్వేజ్ పండిట్‌లకు, పీఈటీలకు ఎస్ఏ, పీడీలుగా ప్రమోషన్లకు కౌన్సెలింగ్ నాలుగో తేదీ ఉదయం 9గంటలకు డీఈవో కార్యాలయంలో జరగనుంది. దీనికి సంబంధించిన సీనియారిటీ జాబితా బుధవారం రాత్రి విడుదలైంది. 3వ తేదీ సాయంత్రం 5గంటల లోపు డీఈవో వెబ్‌సైట్‌లో అభ్యంతరాలు తెలపాలని, నాలుగవ తేదీ కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని డీఈవో మువ్వారామలింగం తెలిపారు.

అండర్- 15 సబ్ జూనియర్ జట్టు ఎంపిక



ఎంపికైన క్రీడాకారులు

నెల్లూరు (క్యాంపస్) : అండర్ -15 బాలబాలికల చెస్ చాంపియన్ షిప్ క్రీడాపోటీలకు జిల్లా జట్టును బుధవారం నగరంలోని శాంతినగర్‌లో ఉన్న సాయి చెస్ అకాడమీలో ఎంపికచేశారు. ఈ సందర్భంగా జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి వై సుమన్ మాట్లాడుతూ ఈ పోటీల్లో ఎంపికైనవారు ఈ నెల 4వ తేదీ నుంచి గుంటూరు జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కే రియాజ్, నవీన్ పాల్గొన్నారు.

రిమాండ్‌కు కోవూరు

పంచాయతీ కార్యదర్శి

కోవూరు: ఏసీబీ అధికారులకు పట్టుబడిన ఇన్‌చార్జ్ పంచాయతీ కార్యదర్శి నలగట్ల మురళీమోహన్‌ను నెల్లూరులోని అవినీతి నిరోధక శాఖ కోర్టులో బుధవారం రాత్రి హాజరుపర్చారు. అవినీతి నిరోధక శాఖ అధికారుల సూచనల మేరకు న్యాయమూర్తి ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించారు.

విదేశీ విద్య ఆర్థిక సాయానికి దరఖాస్తుల ఆహ్వానం

నెల్లూరు (వేదాయపాళెం): జిల్లాలోని మైనారిటీ విద్యార్థులు విదేశీ విద్య కోసం ఆర్థిక లబ్ధి పొందేందుకు మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎస్ఎండీ ఇస్మాయిల్ తెలిపారు. పీజీ కోర్సులను అమెరికా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మనీ, న్యూజిల్యాండ్, స్వీడన్, నెదర్లాండ్స్, ఫ్రాన్స్, డెన్మార్క్, రష్యా, ఫిలిఫెన్స్, కజికిస్తాన్, చైనాలో, ఎంబీబీఎస్‌ను ఫిలిఫైన్స్, కజకిస్తాన్ దేశాలలో చేయవచ్చన్నారు. లబ్ధిదారులు ఈపీఏఎస్ఎస్ . ఏపీసీఎఫ్ఎస్ఎస్ . ఇన్ అనే వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 0861 - 2311678 నెంబరును సంప్రదించాలని కోరారు.

పేదల ఉన్నత విద్యకు

స్వచ్ఛంద సంస్థల సాయం

- జాయింట్ కలెక్టర్ ఇంతియాజ్ అహ్మద్



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ ఇంతియాజ్

నెల్లూరు(కలెక్టర్): పేద విద్యార్థుల ఉన్నత విద్యకు ఆర్థికసాయం అందించి చదివించడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకువచ్చాయని జాయింట్ కలెక్టర్ ఇంతియాజ్ అహ్మద్ తెలిపారు. కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో బుధవారం స్వచ్ఛంద సంస్థల వారితో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల 10వ తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణులైన పేద విద్యార్థులను ఇంటర్ చదివించడానికి 9 స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చాయని తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదుల విభాగంలో దరఖాస్తు చేసుకొన్న పేద విద్యార్థులకు ఆర్థికసాయం అందిస్తాయన్నారు. ఈ సమావేశంలో చాంబర్ ఆఫ్ కామర్స్, లయన్స్ క్లబ్, ఐరన్ అండ్ హార్డ్‌వేర్ అసోసియేషన్, బులియన్ మర్చంట్స్ అసోసియేషన్, వాకర్స్ అసోసియేషన్ తదితర అసోసియేషన్‌ల నిర్వాహకులు పాల్గొన్నారు.

రేపు సామూహిక వరలక్ష్మి వ్రతం

కావలి: స్థానిక కలుగోళ శాంభవి ఆలయంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని 4వ తేదీన సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కె.వెంకటమురళీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. వ్రతంలో పాల్గొనే మహిళలు పూజా సామగ్రి తెచ్చుకోవాలని తెలిపారు. ముత్తైదువులచే అత్యంత వైభవంగా జరుగు ఈ వ్రతంలో మహిళలు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి కలుగోళ శాంభవిదేవి కృపకు పాత్రులు కాగలరని కోరారు. మహిళలు ముందుగా ఆలయంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

విద్యార్థులు తరగతుల బహిష్కరణ



నిరసన కార్యక్రమంలో విద్యార్థులు

కావలిటౌన్: జేబీ అధ్యాపకేతర సిబ్బందిని విధుల నుంచి తొలగించారని చేస్తున్న నిరసన కార్యక్రమానికి బుధవారం విద్యార్థులు మద్దతు తెలుపుతూ తరగతులు బహిష్కరించారు. విద్యార్థి నాయకులు మాట్లాడుతూ సిబ్బంది ఉద్యోగాలు కోల్పోయి ఆకలి, ఆర్తనాదాలు వినిపిస్తుంటే యాజమాన్యం పట్టించుకోకుండా విహార యాత్రలకు తిరగడం సిగ్గుచేటన్నారు. యూజీసీ నిధులు దుర్వినియోగం చేస్తూ ఆ నిధులతో కట్టిన ఇండోర్ స్టేడియాన్ని అద్దెకు ఇస్తున్నారని ఆరోపించారు. అది చాలక స్విమ్మింగ్‌పూల్ నిర్మాణానికి నిధుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. జిల్లా లేబర్ అధికారి వద్ద జరిగిన విచారణలో లేబర్ అధికారి జేబీ యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేసి మొట్టికాయలు వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు మనోజ్, పొట్టెయ్య, పవన్, సిబ్బంది కృష్ణ, నాగరాజు, ముజాహిదీన్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న
ఎమ్మార్పీఎస్ దీక్షలు



దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు

కావలిటౌన్: ఎస్సీ వర్గీకరణ కోసం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 14వ రోజుకు చేరుకున్నాయి. మాదిగ విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు పిడతల అభిషేక్ దీక్షకు సంఘీభావం తెలిపి మాదిగ దండోర ఉద్యమాన్ని సామాజిక కోణంలో చూడాలని కోరారు. వర్గీకరణకు మద్దతు తెలపని నేతలకు పార్టీలకు 2019 ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. కామ్రేడ్ గడ్డం కోటారెడ్డి బ్రాహ్మణ సంఘం నాయకులు గంగుప్రసాద్, కాంగ్రెస్ నాయకుడు మన్నెమాల కిషోర్‌రెడ్డి, కాపు నాయకులు ప్రసాద్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోచిపాతల వెంకటేశ్వర్లు శిబిరంలో పాల్గొని సంఘీభావం తెలిపారు. చేవూరి మాల్యాద్రి, అక్కిలిగుంట ఏసు, చింత గుంట సుశీల, బుజ్జయ్య, కాంత్రికుమార్, చేవూరి సూరి, శ్రావణ్‌కుమార్ దీక్షలో పాల్గొన్నారు.

అల్లూరు చెరువుకు మహర్దశ

అల్లూరు : దాదాపు 25 వేల ఎకరాల ఆయకట్టు కలిగిన అల్లూరు చెరువుకు మహర్దశ పట్టనుంది. దీని అభివృద్ధి నిమిత్తం సంబంధిత శాఖ నుంచి రూ.4.34 కోట్లు నిధులు మంజూరయ్యాయి. ఎన్నో ఏళ్లుగా ఈ చెరువులో పూడికతీత పనులు జరుగక నీటి నిల్వ సామర్థ్యం తగ్గి పోవడంతో రైతులతోపాటు నీటి సంఘం నాయకులు, అధికారులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. బీద సోదరులు రూ.4.34 కోట్లు నిధులు మంజూరు చేయించారు. ఈ నిధులతో కట్టలు పటి ష్ఠపరచడం, పూడికతీత పనులు తదితర పనులు చేపట్టనున్నారు.



మౌలిక వసతులు కల్పించాలి

ముసునూరు గిరిజన కాలనీలో నేను పదేళ్లుగా కాపురం ఉంటున్నాం. ఇప్పటికీ మౌలిక వసతులు లేవు. సీసీ రోడ్లు, డ్రైన్‌లు నిర్మించాలి. అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

- ఏలూరి తిరుపతయ్య, కాలనీవాసి

కొద్దిపాటి వర్షానికే
మునిగిన ముసునూరు కాలనీ

- రోడ్లు, డ్రైన్‌లు లేకనే ఈ దుస్థితి
- మౌలిక వసతులు కరువు

కావలిటౌన్: కొద్దిపాటి వర్షానికే ముసునూరు గిరిజన కాలనీ చెరువును తలపిస్తోంది. బుధవారం తెల్లవారుజామున కేవలం ఒక గంట కురిసిన వర్షానికే గిరిజన కాలనీ జలమయమైంది. కేవలం మౌలిక వసతులైన డ్రైన్‌లు, రోడ్లు లేనందువల్లే ఈ దుస్థితి దాపరించిందని గిరిజనులు వాపోతున్నారు. 15 ఏళ్ల కిత్రం ప్రభుత్వం స్థలాలు ఇచ్చి గృహాలు నిర్మించి ఇచ్చిందని ఇంత వరకు మౌలిక వసతులు ఏర్పాటు చేయలేదన్నారు. గత ఏడాది తుఫాన్‌కు ఈ ప్రాంతం పూర్తిగా రెండు వారాలు నీళ్లలో ఉండిపోయింది. ప్రభుత్వాధికారులు స్వయంగా వచ్చి వారికి భోజన వసతి కల్పించి షెల్టర్‌లలో తాత్కాలికంగా బస ఏర్పాటు చేశారు. అమృత్ పథకంతో కోట్లాది రూపాయలతో పట్టణం అభివృద్ధి ఒక పక్క సుందరీకరణ జరుగుతుంటే మరో పక్క ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద కౌన్సిలర్లు నీ వార్డుకు ఇంత, నా వార్డుకెంత అంటూ నిధులు మంజూరు చేయించుకుంటూ ఆయా ప్రాంతాలు అభివృద్ధి చేసుకుంటున్నారు. ముసునూరు గిరిజన కాలనీ విషయంలో పాలకులు, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. తాగేందుకు తాగునీటి వసతి, వాడుకునేందుకు నీటి వసతి లేదంటే నమ్మశక్యం కాదు. దూరం ప్రాంతం నుంచి నీటిని తెచ్చుకుని డ్రమ్ములు, బక్కెట్లు, బిందెలలో నిల్వ ఉంచుకోవాల్సిన పరిస్థితి. అధికారులు స్పందించి సీసీ రోడ్లు, డ్రైన్‌లు ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించాల్సిన అవసరం ఎంతైన ఉంది.



డ్రమ్ములు, బక్కెట్‌లలో నీటి నిల్వ



వర్షపు నీటితో నిండిన రోడ్డు

నీటి సౌకర్యం కల్పించాలి



తాగేందుకు, వాడుకునేందుకు నీటి సౌకర్యం కల్పించాలి. దూర ప్రాంతాల నుంచి నీటిని మోసుకొచ్చుకోవాల్సి వస్తుంది. అధికారులు మాపై దయ ఉంచి నీటి సౌకర్యం కల్పించాలి.

- ఏకుల పార్వతమ్మ, కాలనీ మహిళ

ఇళ్ల స్థలాల భూములకు త్వరలో పరిహారం

కావలి: కావలి పట్టణంలో అందరికి ఇళ్లు పథకంలో భాగంగా నిర్మించనున్న మద్దూరుపాడులోని భూములకు త్వరలో పరిహారం చెల్లించనున్నట్లు రాజధాని నిర్మాణ కమిటీ సభ్యుడు బీద మస్తాన్‌రావు పేర్కొన్నారు. అమరావతిలో బుధవారం జరిగిన సీఆర్‌డీఏ సమావేశంలో పాల్గొన్న బీద మస్తాన్‌రావు పట్టణంలో ఇళ్ళ ప్రాజెక్టుల గురించి చర్చకు వచ్చినప్పుడు కావలి పట్టణంలో ఇళ్ల నిర్మాణానికి కేటాయించిన భూములకు పరిహారం చెల్లింపుల విషయం ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మున్సిపల్ శాఖామంత్రి పి.నారాయణ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారు వెంటనే స్పందించి కావలి మున్సిపాలిటీలో ఇళ్ళ స్థలాలకు కేటాయించిన భూమికి వె ంటనే పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ప్రభుత్వ కార్యదర్శి వల్లభన్‌కు తెలిపారు. అలాగే రాజధాని నిర్మాణ పనులపై చర్చ అనంతరం రాజధాని నిర్మాణ కమిటీ సభ్యులు బీద మస్తాన్‌రావు కావలి నియోజకవర్గంలోని వివిధ సమస్యలను పంచాయతీ రాజ్ శాఖామాత్యులు నారా లోకేష్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలోని అల్లూరు, బోగోలు వంటి పెద్ద పంచాయతీలకు భూగర్భ డ్రైనేజీకి మంజూరు చేయాలని మంత్రి నారా లోకేష్‌ను కోరారు. అలాగే బోగోలు టీడీపీ క్రియాశీలక సభ్యుడిగా ఉండి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసి ఇటీవల మరణించిన మద్దెబోయిన రవీంద్రబాబు కుటుంబాన్ని ఆదుకునేందుకు పార్టీ తరుపున సహాయం అందజేయాలని లోకేష్‌ను కోరారు. దీనిపై స్పందించిన లోకేష్ కావలి నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరు కృషి చేస్తానని తెలిపారు. అలాగే పలు సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

రికార్డుల ప్రక్షాళన వేగవంతం చేయాలి

- తెలుగుగంగ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటరమణారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరమణారెడ్డి



శిక్షణ కార్యక్రమానికి హాజరైన రెవెన్యూ సిబ్బంది

కలిగిరి: భూ సమస్యలకు సంబంధించిన రికార్డుల ప్రక్షాళనను వేగవంతం చేయాలని తెలుగుగంగ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటరమణారెడ్డి రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో కలిగిరి, కొండాపురం, జలదంకి, వింజమూరు రెవెన్యూ సిబ్బందితో ఈ విషయమై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సిబ్బంది క్షేత్రస్థాయిలో గ్రామసభలు నిర్వహించి రైతులకు సంబంధించిన భూ వివరాలను సరిచేసే ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కలిగిరి, కొండాపురం, తహసీల్దారులు బీ.ప్రసాద్, డీ.ప్రమీల, డిప్యూటీ తహసీల్దారు ఏ నవీన్‌కుమార్, ఆర్ఐలు, వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు
అమృతం లాంటిది

బిట్రగుంట: తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటిదని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి అన్నారు. బోగోలు మండలం పాతబిట్రగుంట పంచాయతీ కొండబిట్రగుంట గిరిజన కాలనీలో బుధవారం అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్ర కార్యకర్త లక్ష్మిరాజ్యం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. తల్లి ముర్రుపాల ప్రాముఖ్యతను వివరిస్తూ నినాదాలు చేశారు. అలాగే బిడ్డకు సకాలంలో టీకాలు వేయించాలని అంగన్‌వాడీ కేంద్రాల్లో అందజేసే పౌష్ఠికాహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘబంధం అధ్యక్షురాలు శంకరమ్మ, ఆరోగ్య కార్యకర్తలు సుజాత, అంగన్‌వాడీ కార్యకర్తలు, ప్రభావతి, సులోచన, మల్లిక, గ్రామస్థులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో
ఐదుగురికి గాయాలు

కావలి(క్రైం): ఎదురెదురుగా వస్తున్న మోటారు బైకులు రెండు ఢీకొని ఐదుగురు గాయపడిన సంఘటన కావలి రూరల్ సిరిపురం రోడ్డులో బుధవారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో అమ్మవారి పాలెంకు చెందిన అక్కిలిగుంట జాషువా, దేవదానం, దాసులతో పాటు చామాదలకు చెందిన మహేంద్ర, ప్రవీణ్ గాయపడ్డారు. ఆటోను అధిగమించేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొనడంతో ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. బాధితులను 108లో కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. ఇద్దరికి తీవ్ర గాయాలవ్వడంతో స్థానికంగా ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు.

పక్కా ఇళ్ల మంజూరుకు గ్రామసభలు

కొండాపురం: పక్కా ఇళ్ల మంజూరు కోసం గ్రామసభలు జరుగుతున్నాయని మండల వ్యవసాయ అధికారిణి సుధారాణి అన్నారు. బుధవారం మండలంలోని గొట్టిగుండాల గ్రామంలో ఆమె గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో అధికారికంగా 279 మంది పక్కా ఇళ్ల అవసరమైవుండగా 59 మందిని అధికారులు అర్హులుగా గుర్తించారు. ప్రభుత్వ సూచనల ప్రకారం పక్కా ఇళ్ల మంజూరుకు అర్హులను గుర్తించేందుకు 13 అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉందని తెలిపారు.

అక్రమార్కులకు కామధేనువుగా అటవీ సంపద

● పంచాయతీ ఆదాయానికి గండి

● పట్టించుకోని పాలకులు, అధికారులు



సామాజిక అడవిలో కలప చెట్లు

కొండాపురం: మండలంలోని గానుగపెంట పంచాయతీ సామాజిక అటవీ సంపద అక్రమార్కుల పాలిట కామధేనువుగా మారింది. అడవిలోని సవక, జామాయిల్ చెట్లను నరికి విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. పంచాయతీ, అటవీ శాఖకు చెందిన విలువైన సామాజిక అటవీ సంపద కరిగిపోతోంది. ప్రభుత్వం నిబంధనల ప్రకారం కలపను కొట్టి బహిరంగ వేలం ద్వారా విక్రయించి వచ్చిన ఆదాయాన్ని సగభాగం పంచాయతీ అభివృద్ధికి ఖర్చుచేయాల్సి ఉంటుంది. ఏళ్ల తరబడి అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడంతో పంచాయతీలో నిధులు లేక అభివృద్ధి కుంటుబడుతుంది. కలప వేలం ద్వారానైనా పంచాయతీకి ఆదాయం సమకూరితే గ్రామంలో అంతర్గత రహదారులు, తాగునీరు తదితర మౌళిక వసతులు సమకూర్చుకోవచ్చని స్థానికులు ఎదురుచూస్తున్నారు.

సామాజిక అడవి 26 ఏళ్ల క్రితం ఏర్పాటు

గానుగపెంట పంచాయతీ పరిధిలోని సుమారు 200 ఎకరాల పంచాయతీ పోరంబోకు భూమిని 1991లో సామాజిక అటవీశాఖ తీసుకొని ఆ భూముల్లో జామాయిల్, సవక చెట్లను పెంచుతున్నారు. అడవిలోని చెట్లను ప్రతి ఏడేళ్ల కొకసారి నరికించి సగం నిధులను ప్రభుత్వానికి, సగం నిధులను పంచాయతీకి చెల్లించాల్సి ఉంది. అయితే ఇంతవరకు ఆ ప్రక్రియ జరగకపోవటంతో 200 ఎకరాల్లో పెరిగిన కలపలో సగానికిపైగా చెట్లు ఎండిపోతున్నాయి. దీంతో ఇటు ప్రభుత్వానికి అటు పంచాయతీకి తీరని నష్టం జరుగుతోంది. ఇది అదనుగా భావించిన అక్రమార్కులు కలపను తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇప్పటికైనా అటవీ అధికారులు పట్టించుకోవాలని గ్రామస్థులు అంటున్నారు.



వేలానికి సిద్ధంగా కలప

వేలం ద్వారా విక్రయిస్తే కోటి లాభం

కలప వేసినప్పటి నుంచి ఇప్పటి వరకు మూడు సార్లు నరికి వేలం ద్వారా విక్రయించాల్సి ఉంది. ఇప్పటికైనా కలపను అమ్మినట్లయితే సుమారు కోటి రూపాయలు దాకా ఆదాయం రావచ్చని అధికారులే పేర్కొంటున్నారు. ఇంతవరకు ఆ చెట్లను కొట్టకపోవడంతో సవక, జామాయిలు చెట్లు సగానికి పైగా ఎండిపోతున్నాయని గ్రామస్థులు వాపోతున్నారు.

ప్రభుత్వం ఆదేశాలిస్తే విక్రయిస్తాం



ఆరు నెలల క్రితం అటవీశాఖ అధికారులతో 25 టన్నుల సవక, జామాయిల్ చెట్లను కొట్టి వేలం కోసం ఎదురుచూస్తున్నాం. అధికారుల నుంచి ఎటువంటి అనుమతులు రాకపోవడంతో కొట్టిన కలప ఎండకు, వానకు తడుస్తూ కొనుగోలుకు పనికిరాకుండా పోతున్నాయి. దీంతో పంచాయతీకి రావాల్సిన ఆదాయం దక్కకుండా పోతుంది. అధికారులు అనుమతులలిస్తే వేలం ద్వారా విక్రయిస్తాం.

- ఉషారాణి, సర్పంచ్, గానుగపెంట

పీఏగా రాజశేఖర్ తొలగింపు

● ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు



చాగంటి రాజశేఖర్

కలిగిరి: తనకు ప్రైవేటు వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేస్తున్న చాగంటి రాజశేఖర్‌ను విధుల నుంచి తొలగిస్తున్నట్లు బుధవారం ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడుతూ తనకు పీఏగా పనిచేస్తున్న రాజశేఖర్ పసుపు కొనుగోళ్ల విషయంలో ఉద్యానశాఖ అధికారులకు ఫోన్ చేసిన విషయాలు తన దృష్టికి రాలేదన్నారు. నేను ఎప్పుడూ రాజశేఖర్ చేత ఏ అధికారికి స్వయంగా ఫోన్ చేయించలేదన్నారు. పలువురు కార్యకర్తల ప్రోద్భలంతో రాజశేఖర్ తనను సంప్రదించకుండా నేరుగా అధికారులకు ఫోన్ చేయడం జరిగిందన్నారు. పసుపు కొనుగోళ్ల అక్రమాలపై అతనిపై వచ్చిన అభియోగాల నేపథ్యంలో అతన్ని పీఏగా తొలగించినట్లు పేర్కొన్నారు. కార్యకర్తలకు, సర్పంచులకు, ఎంపీటీసీలకు ఏ అవసరమొచ్చినా తనకు ప్రభుత్వం సమకూర్చిన పీఏ రమేష్ సింగ్‌చే మాత్రమే ఫోన్ చేయించడం జరుగుతుందన్నారు. గతంలో ప్రభుత్వ అధికారులకు రాజశేఖర్ ఫోన్ చేయడాన్ని పలుమార్లు తాను మందలించడం కూడా జరిగిందన్నారు. పసుపు కొనుగోళ్ల కేసులో రాజశేఖర్ ప్రమేయముందన్న వార్తల నేపథ్యంలో అతడిని విధుల నుంచి తొలగించినట్లు తెలిపారు.

సిండికేట్ బ్యాంకు అభివృద్ధికి తోడ్పడండి



మాట్లాడుతున్న బ్యాంకు అధికారులు

దగదర్తి: స్థానిక సిండికేట్ బ్యాంకు ఆవరణలో బుధవారం ఖాతాదారుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దగదర్తి మండల పరిషత్ సీనియర్ సహాయకులు ఎం.అబ్దుల్ రహీం, జూనియర్ సహాయకులు నవీద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ఖాతాదారులకు బ్యాంక్ తల్లిలాంటిదని బ్యాంకు ఆర్థికంగా ఎంత అబివృద్ధి చెందితే ఖాతాదారులు కూడ అంతే ఆర్థింగా అభివృద్ధి చెందుతారన్నారు. బ్యాంకు మేనేజర్ సతీష్ ప్రధాన మంత్రి ఫసల్ యోజన పథకం గురించి వివరించడంతో తమ శాఖపరంగా ఖాతాదారులకు అందిస్తున్న సేవలను వివరించారు. ఖతాదారులు కూడ బ్యాంకు నుంచి తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని కోరారు. ఈ సందర్భంగా ఖాతాదారుల ప్రశ్నలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ బాలాజీ, క్షేత్ర స్థాయి అధికారి నందిని, బ్యాంకు సిబ్బంది అన్వర్‌బాషతో పాటు ఖాతాదారులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థి దాతృత్వం



పాఠశాల గోడలపై వేసిన విజ్ఞానశాస్త్ర చిత్రాలు(ఇన్‌సెట్‌లో) హెచ్‌ఎం రమణ

కొండాపురం: మండలంలోని సాయిపేట దామా చినబాబు మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమణ విద్యార్థుల జ్ఞానాన్ని పెంచేందుకు పాఠశాల గోడలపై పలు చిత్రాలు వేయించారు. పాఠశాలలో తాను చదివిన పాఠశాలకు తన సొంత నిధలను రూ.25 వేలు వెచ్చించి గోడలపై శాస్త్రజ్ఞులు, భౌతిక, రసాయన పట్టికలు, సాంఘికశాస్త్ర పటాలను, పాఠశాల సమగ్ర సమాచార బోర్డును, సూక్తులను వేయించాడు.

టీడీపీ హయాంలోనే మండలాభివృద్ధి



సమావేశంలో మాట్లాడుతున్న బిట్రగుంట ఉమాప్రసాద్‌రెడ్డి

అల్లూరు : టీడీపీ హయాంలోనే మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని ఆ పార్టీ మండల కన్వీనర్ బిట్రగుంట ఉమాప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పదేళ్ల పాలనలో మండలంలో ఎటువంటి అభివృద్ధి సాధ్యపడలేదని టీడీపీ ప్రభుత్వ హయాంలో గడచిన మూడేళ్లలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. బీద సోదరులు చేసిన కృషికి ఫలితమే అల్లూరు మండల అభివృద్ధి సాధ్యపడిందన్నారు. అల్లూరు పంచాయతీ కార్యాలయం కోసం రూ.50 లక్షలు ప్రతిపాదనలు పంపామన్నారు. ఇప్పటికే రూ.80 లక్షలతో తహసీల్దారు కార్యాలయం, రూ.10 లక్షలతో వ్యవసాయశాఖ కార్యాలయం, రూ.2.10 కోట్లతో వ్యవసాయ మార్కెటింగ్ గోదాము భవనం తదితర కార్యక్రమాలు చేపట్టారన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు బీద సోదరులు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ కన్వీనర్ పుచ్చలపల్లి నాగేంద్రరెడ్డి, ప్రధాన కార్యదర్శి సయ్యద్‌సాహెబ్, టౌన్ సెక్రటరీ హరీష్‌రెడ్డి, మైనార్టీసెల్, పఠాన్ అబ్దుల్, బీసీసెల్ అధ్యక్షుడు తోట శ్రీహరి, పరంధామిరెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు పొట్లూరు సుబ్రహ్మణ్యం, కలికి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఈ-పాస్‌తోనే ఎరువులు పొందాలి



రైతులకు సూచనలిస్తున్న ఏవో సుధారాణి

కొండాపురం: రైతులు ఈ-పాస్‌తోనే ఎరువులు పొందాల్సి ఉంటుందని మండల వ్యవసాయ అధికారిణి సుధారాణి అన్నారు. బుధవారం మండలంలోని ఇస్కదామెర్ల గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారులు గ్రామంలో సాగు చేసిన కంది పంటకు ఆశించే పురుగులు, సస్యరక్షణ తదితర వాటిపై రైతులకు వివరించారు. అలాగే తూర్పుఎర్రబల్లి గ్రామంలోని ఎరువుల దుకాణంలో ఉన్న సరకుల వివరాలను ఆన్‌లైన్లో నమోదు చేశారు. ఇక నుంచి ఎరువులు, పురుగు మందుల కోసం రైతులు తమ ఆధార్‌కార్డును తమ వెంట తీసుకురావాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ అధికారులు మనోహర్, ఈశ్వరాచారి, రైతులు పాల్గొన్నారు.

ఈ-పాస్‌లో మారుతున్న సాఫ్ట్‌వేర్ వర్షన్లు

కావలి: రేషన్ దుకాణాల్లోని ఈ-పాస్ యంత్రాల్లో తరచూ సాఫ్ట్‌వేర్ వర్షన్లు మారుతుండడంతో అవి సక్రమంగా పనిచేయడం లేదు. నిత్యావసరాలు పొందేందుకు వినియోగదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఆగస్టు 1 నుంచి రేషన్ దుకాణాల్లోని ఈ-పాస్ యంత్రాల్లో 4.5 సాఫ్ట్‌వేర్ వర్షన్ నుంచి 4.6 సాఫ్ట్‌వేర్ వర్షన్‌కు మార్చడంతో అవి సక్రమంగా అనుసంధానం కాక ఈ-పాస్ యంత్రాలు మొరాయిస్తున్నాయి. కావలిలో మంగళవారం నుంచి రేషన్ సరుకుల కోసం వినియోగదారులు రేషన్ దుకాణాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ప్రస్తుతం కొత్త సాఫ్ట్‌వేర్ వర్షన్ సక్రమంగా అనుసంధానం కాకపోవడంతో అవి ఎప్పుడు పని చేస్తాయో? ఎప్పుడు ఆగిపోతాయో? అర్థం కావడం లేదు. కొన్ని ఈ- పాస్ యంత్రాలు డీలర్ల లాగిన్ కూడ పనిచేయకపోవడం, మరికొన్ని యంత్రాలు డీలర్ల లాగిన్ పని చేసి వినియోగదారులు సరుకులకు వచ్చే సరికి ఆగిపోతున్నాయి. ప్రజలు రేషన్ దుకాణాల చుట్టూ తిరగలేక ఇబ్బందులు పడుతున్నారు. డీలర్లు వీటిపై అవగాహన లేక అవస్థలు పడుతున్నారు. డీలర్లకు ఎలాంటి సమాచారం లేకుండానే కొత్త సాఫ్ట్‌వేర్ వర్షన్ అనుసంధానం చేయడంతో వారు వాటిని వినియోగించే సమయం వరకు తెలియడం లేదు. ప్రభుత్వం కొత్త సాఫ్ట్‌వేర్ వర్షన్‌ను ఆగస్టు ఒకటో తేదీ నాటికి వారం రోజుల ముందు అనుసంధానం చేసి ఉంటే సరుకుల పంపిణీకి ఇబ్బంది లేకుండా ఉండేది. అధికారులు స్పందించి కొత్త సాఫ్ట్‌వేర్ వర్షన్ ఈ-పాస్ యంత్రాలు అనుసంధానానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

'గుండెకు రక్తం సరిగా సరఫరా కావడంలేదు... స్టంట్ వేసుకోండి..' అంటూ జిల్లాలోని కొన్ని ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు, యాజమాన్యాలు సాధారణ రోగులకు గుండెపోటు తెస్తున్నారు. అనారోగ్యాన్ని ఆసరాగా తీసుకొని స్టంట్ల మాయాజాలం సృష్టిస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన దానికంటే అధిక ధరలకు వీటిని విక్రయిస్తున్నారు. ఎన్టీఆర్ వైద్యసేవ పథకంలో స్టంట్ అమర్చి అదనంగా నగదు వసూలు చేస్తున్నారు. ఈ దందాపై అధికారులు దృష్టి పెట్టడం లేదు. - నెల్లూరు, (ఆంధ్రజ్యోతి)

ఇన్ 'స్టంట్ల' మాయాజాలం



- వాటి పేరుతో ప్రైవేటు ఆసుపత్రుల దోపిడీ
- నాణ్యమైనవి వేస్తామంటూ ఇష్టారాజ్యంగా వసూళ్లు
- అమర్చేది మాత్రం ప్రభుత్వం ఇచ్చిందే..
- ఎన్టీఆర్ వైద్యసేవలో కూడా బిల్లుల దండకం
- అడ్డూఅదుపూ లేకుండా పోతున్న దందా




హార్ట్ వాల్ స్టంట్

● రోగులను మభ్యపెడుతూ..

నెల్లూరుకు చెందిన ఓ వ్యక్తి తన తండ్రికి గుండెనొప్పిగా ఉండడంతో ఓ ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లాడు. వైద్యులు పలు పరీక్షలు నిర్వహించి రూ.20 వేలు బిల్లు వేశారు. రోగికి ఓ రక్తనాళం మూసుకుపోయిందని, త్వరగా స్టంట్ వేయాలని చెప్పారు. వారికి ఆరోగ్యశ్రీకార్డు ఉండడంతో ఉచితంగా స్టంట్ వేయించుకునే అవకాశం ఉంది. అయితే ప్రభుత్వం ఇస్తున్న స్టంట్‌లు ఎక్కువ రోజులు పనిచేయడం లేదని, మీరు ఖర్చు పెట్టుకోగలిగితే మంచి స్టంట్‌లు అమర్చుతామని వైద్యులు చెప్పారు. దీంతో భయపడిపోయిన కుటుంబ సభ్యులు వైద్యులు సూచించిన మేరకు వారు చెప్పిన స్టంట్ వేయించుకునేందుకు సిద్ధపడ్డారు. ఇందుకు రూ.70 వేలు ఖర్చవుతుందని ఆసుపత్రి యాజమాన్యం చెప్పింది. అయితే అంత డబ్బా.. అని ఆందోళన చెందే లోపే... మీరు స్టంట్‌కు వరకే నగదు చెల్లించండి, ఆపరేషన్ మొత్తం ఎన్టీఆర్ వైద్యసేవ కింద చేస్తాం.. అంటూ వైద్యులు సెలవిచ్చారు. దీంతో పరిస్థితి అత్యవసరంగా ఉండడంతో వారు చెప్పిన విధంగా రూ.70 వేలు చెల్లించారు. అంటే మొత్తంగా వైద్య ఖర్చులతో కలిపి రూ.90 వేలు చెల్లించారు. అయితే ఆ రోగికి ఎన్టీఆర్ వైద్యసేవ కింద ఆపరేషన్ చేశారు. అంటే స్టంట్ కూడా ప్రభుత్వమే ఇస్తుంది. మరి ఆ స్టంట్‌ను ఏం చేశారో ఎవరికీ తెలియదు.. ప్రభుత్వం ఇచ్చిన స్టంట్‌లనే రోగులకు అమర్చుతూ బయటకు మాత్రం వేరొకటి చెబుతూ రెండు విధాలా డబ్బులు దండుకుంటుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు



గుండె వ్యాధులకు సంబంధించి శస్త్ర చికిత్సలు చేయడంలో ఏ ఆసుపత్రిలోనైనా నిర్లక్ష్యంగా వ్యవహరించి, అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటాం. ఎన్టీఆర్ వైద్యసేవ కింద శస్త్రచికిత్సలకు రోగులు నగదు చెల్లించాల్సిన అవసరం లేదు. ఎవరైనా డబ్బులు అడిగితే ఫిర్యాదు చేయవచ్చు. లేదంటే 104కుగాని, డీఎంహెచ్, లేదా కలెక్టర్‌లకు ఫిర్యాదు చేయవచ్చు. నేరుగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఉన్న ఎన్టీఆర్ వైద్యసేవ విభాగానికి వచ్చి ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదు అందిన వెంటనే ఆయా ఆసుప త్రులపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం.

- డాక్టర్ దయాకర్, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కో ఆర్డినేటర్

● బంధువులకు సమాచారం ఇవ్వకనే..

సాధారణంగా రోగికి ఏ స్టంట్ వేస్తున్నారనేది బంధువులకు తెలియజేయాలి. అలానే సర్జరీ మొత్తాన్ని వీడియో తీసి బంధువులతోపాటు ఎన్టీఆర్ వైద్యసేవ అధికారులకూ అందజేయాలి. అయితే సామాన్యులకు స్టంట్‌ల గురించి అవగాహన లేకపోవడంతో ప్రైవేటు ఆసుపత్రులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నాయి.

● బేరసారాలు..

స్టంట్లు సాధారణంగా బయట దొరకవు. ఆయా ఆసుపత్రుల్లోనే లభిస్తాయి. ఇవి 2.25 మిల్లీమీటర్ల నుంచి 4 మి.మీ. వెడల్పు ఉంటాయి. 8 నుంచి 48 మి.మీ పొడవు ఉంటాయి. డ్రగ్ కోటర్, నాన్ డ్రగ్ కోటర్, బయో డీగ్రేడబుల్ అంటూ వివిధ కాంబినేషన్‌లలో సుమారు 60కుపైగా సైజులు అందుబాటులో ఉన్నాయి. రోగికి ఏ సైజు సరిపోతుందనేది ఆపరేషన్ మొదలైన తర్వాత వైద్యులు నిర్ధారిస్తారు. కొన్ని సార్లు ముందుగా నిర్ణయించే పరిస్థితి ఉన్నా ఒక్కోసారి రోగి పరిస్థితి సీరియస్‌గా ఉంటే ముందుగా అనుకున్నది సరిపోకపోవచ్చు. ఇక్కడే ప్రైవేటు ఆసుపత్రులు రోగి బంధువులతో బేరసారాలు ఆడుతున్నాయి. అదే ప్రభుత్వ ఆసుపత్రుల్లో అయితే అన్ని సైజులను అందుబాటులో ఉంచుకొని ఆపరేషన్ మొదలు పెడతారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో ఆపరేషన్‌కు ముందు స్టంట్ ధర ఒక విధంగా చెబుతారు. ఆపరేషన్ సమయానికి అక్కడ అలా ఉంది.. ఇక్కడ ఇలా ఉంది.. ఆ సైజు సరిపోవడం లేదు.. ఈ సైజు వేయాలంటే మరింత ఖర్చవుతుంది.. అంటూ సన్నాయి నొక్కు లు నొక్కుతారు. దీంతో సామాన్యులు వైద్యుల మాటలకు తలొగ్గక తప్పడం లేదు.

● స్టంట్ ఒక్కటే.. రేట్లతో తేడా

సాధారణంగా గుండె రక్తనాళాలు మూసుకుపోతే స్టంట్ వేసే సర్జరీ ఎన్టీఆర్ వైద్యసేవ కిందకు వస్తుంది. ఇందుకు అయ్యే ఖర్చు మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుంది. ఒక్కో సర్జరీకి గరిష్ఠంగా రూ.2.5 లక్షల వరకు ప్రభుత్వం ఇస్తుంది. వైద్య పరీక్షలు, స్టంట్ వేయడం, మందులు వంటి వాటన్నింటికి రోగి రూపాయి కూడా ఖర్చు చేయాల్సిన అవసరం లేదు. కానీ ఇవేమీ జరగడం లేదు. స్టంట్ అన్న మాట వినిపిస్తే రూ.వేలకు వేలు సమర్పించుకోవాల్సి వస్తోంది. చాలా ఆసుపత్రులు 'స్టంట్' సర్జరీని క్యాష్ సర్జరీగా మార్చుకుంటున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒక్కో ఆసుపత్రిలో నెలకు సుమారు వందకు పైగా గుండెకు సంబంధించిన సర్జరీలు జరుగుతున్నట్లు రికార్డులు చెబుతున్నాయి. అయితే ఎన్టీఆర్ వైద్యసేవ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రైవేటు ఆసుపత్రులు దర్జాగా మాయాజాలానికి పాల్పడుతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అంశంపై వైద్య ఆరోగ్య శాఖాధికారులు దృష్టి పెట్టాలి.

తమిళనాడు సరిహద్దులో
1.5 టన్నుల ఎర్రచందనం పట్టివేత



వ్యాన్‌లో నుంచి స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలు

తడ : తమిళనాడు పోలీసులు బుధవారం తెల్లవారుజామున అక్రమంగా ఎర్రచందనాన్ని తరలిస్తున్న రెండు వాహనాలను పట్టుకున్నారు. 1.5 టన్నుల ఎర్రచందనంతోపాటు వెంకటగిరికి చెందిన టాటా మ్యాజిక్ వ్యాన్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. రాష్ట్ర సరిహద్దుల్లోని తమిళనాడు ప్రాంతానికి చెందిన ఆరంబాకం వద్ద బుధవారం తెల్లవారుజామున అక్కడి పోలీసులు తనిఖీలు చేస్తుండగా ఏపీ 04, టీయూ 4724 నెంబరు గల టాటా మ్యాజిక్ వ్యాన్ చెన్నై వైపుగా వెళ్తుండటంతో పోలీసులు తనిఖీ నిమిత్తం ఆపారు. దీంతో వ్యాన్‌లో ఉన్న ఓ వ్యక్తి పరారు కాగా డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని వ్యాన్ తనిఖీ చేశారు. వ్యాన్ వెనుక డోర్ వైపు ఉండే సీట్ల కింద ఎర్రచందనం దుంగలు ఉన్నట్లు గుర్తించారు. దీంతో వెంకటగిరికి చెందిన డ్రైవర్ గురుప్రసాద్‌ను అదుపులోకి తీసుకొని వ్యాన్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సుమారు 7 కేజీల ఏ-1 గ్రేడ్ ఎర్రచందనాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ఇదే సమయంలో తమిళనాడు రాష్ట్రం మాదరపాకం గ్రామం పోలీస్‌స్టేషన్ వద్ద టీఎన్ 02, వీఎస్ 6537 నెంబరు గల టాటా షిఫ్ట్ వాహనం వేగంగా వెళ్లడాన్ని గుర్తించి పోలీసులు వెంబడించి ఆపేందుకు ప్రయత్నం చేశారు. దీంతో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు కారును వదిలేసి పారిపోయారు. కారును తనిఖీ చేయగా డిక్కీలో ఎర్రచందనాన్ని గుర్తించారు. సుమారు 800 కేజీల ఎర్రచందనం ఉండడంతో వాటిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ఈ రెండు చోట్ల ఒకటిన్నర టన్నుల ఎర్రచందనం స్వాధీనం చేసుకుని, రెండు వాహనాలను అదుపులోకి తీసుకున్నామని పోలీసులు తెలిపారు. కాగా చిత్తూరుజిల్లా నుంచి సత్యవేడు మీదుగా చెన్నైకు తరలిస్తూ ఈ కారు పట్టుబడినట్లుగా తెలుస్తోంది.



కారులో స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం

ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రసవం

- తల్లీబిడ్డను కాపాడిన 108 సిబ్బంది



బాలింతకు చికిత్స చేస్తున్న 108 సిబ్బంది

రాపూరు: పట్టణంలోని అగర్తకట్టకు చెందిన చల్లాయానాది సామాజిక వర్గానికి చెందిన గర్భిణి నరసమ్మ రాపూరు ఆర్టీసీ బస్టాండులో బుధవారం ఆడబిడ్డకు జన్మనిచ్చింది. 108 సిబ్బంది తల్లీబిడ్డకు సకాలంలో చికిత్స చేసి కాపాడారు. స్థానికుల కథనం మేరకు.. పురిటినొప్పులతో బాధపడుతున్న ఆమెను ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు కుటుంబ సభ్యులు ఆర్టీసీ బస్టాండుకు తీసుకొచ్చారు. అప్పటికే నొప్పులు ఎక్కువై ఆర్టీసీ బస్టాండు ప్రాంగణంలోనే ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అయితే రక్తస్రావం ఎక్కువ కావడంతో అక్కడే ఉన్న కొందరు 108కు సమాచారం అందించారు. 108 సిబ్బంది చేరుకుని ప్రాథమిక చికిత్స చేసి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో తల్లీబిడ్డా క్షేమంగా ఉన్నారు.

పేగుబంధం తెంచుకెళ్లారు!

- చిన్నారిని ఆసుపత్రిలో వదిలివెళ్లిన తల్లిదండ్రులు

ఆత్మకూరు:తీగకు కాయ భారమవుతుందా అంటే, ఆత్మకూరు ఆసుపత్రిలో ఒంటరిగా విలపిస్తున్న చిన్నారిని చూసినపుడు అవునేమో అనిపిస్తోంది. గుర్తు తెలియని దంపతులు బుధవారం ఆత్మకూరు పట్టణంలోని 100 పడకల ప్రభుత్వ వైద్యశాలకు తమ బిడ్డతో సహా వచ్చారు. ఎవరూ గమనించకుండా వైద్యశాలలోనే వదిలిపెట్టి జారుకున్నారు. బెడ్డుపై ఒంటరిగా వున్న సుమారు మూడేళ్ల వయసున్న చిన్నారిని గమనించిన వైద్యసిబ్బంది ఎవరి బిడ్డో అని ఆరా తీశారు. ఆ బాలిక సరిగా సమాధానం చెప్పలేక కన్నీరుమున్నీరైంది. దాంతో మాటలు రావని నిర్ధారించుకున్న వైద్యశాల సిబ్బంది తల్లిదండ్రుల కోసం గాలించారు. ఫలితం లేకపోవడంతో ఐసీడీఎస్ అధికారులకు, పోలీసులకు సమాచారం అందించారు. సీడీపీవో ఉషారాణి వైద్యశాలకు చేరుకుని చిన్నారిని అక్కునచేర్చుకుని, పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆరోగ్యపరీక్షల అనంతరం, నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లారు. ఈ విషయమై సీపీడీవో ఉషారాణిని వివరణ కోరగా నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలలో పూర్తిస్థాయిలో ఆరోగ్యపరీక్షలు నిర్వహించిన అనంతరం 'వైద్యశాలలో ఉంచడమో., నెల్లూరులోని శిశువిహార్‌కు తరలించడమో చేస్తామన్నారు. మాటలు రాకపోవడంతోనే చిన్నారిని వదిలించుకుని వుంటారని స్థానికులు అంటున్నారు.



తల్లిదండ్రులు వదిలేసిన చిన్నారిని అక్కున చేర్చుకున్న ఐసీడీఎస్ అధికారులు



పశుగ్రాస క్షేత్రాలతో

జీవనోపాధి, పశువులకు గ్రాసం

● డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ లావణ్యవేణి

? : జిల్లాలో పశుగ్రాస క్షేత్రాలు ఏర్పాటు చేస్తున్నారా...

! : జిల్లాలో పశుగ్రాస క్షేత్రాలు ఏర్పాటు చేసి పశుగ్రాసం పెంపకం ద్వారా పొదుపు మహిళలకు జీవనోపాధి కల్పించాలని నిర్ణయించాం.

? : 2017-18 సంవత్సరంలో ఎన్ని పశుగ్రాస క్షేత్రాలు ఏర్పాటు చేస్తారు.

! : 4,700 క్షేత్రాలలో పశుగ్రాసం పెంచాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించింది. ఇందుకోసం 4,200 ఎకరాలను లీజుకు తీసుకోనున్నాం.

?: పొదుపు మహిళలకు పశుగ్రాస క్షేత్రాలను ఎలా కేటాయిస్తారు.

! : రైతుల నుంచి లీజు పద్ధతిలో భూమిని తీసుకుంటాం. పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటుకు ఉత్సాహం చూపిన పొదుపు సంఘాలకు గానీ, సభ్యులకు గానీ ఆ భూమిని అప్పగిస్తాం.

?: ఎకరాకు ఎంత లీజు చెల్లిస్తారు. ఎలా చెల్లిస్తారు.

!: ఎకరాకు రూ.20 వేల నుంచి రూ.25వేలు లీజు చెల్లిస్తాం. పొదుపు మహిళలకు స్త్రీనిధి నుంచి కానీ, డీఆర్‌డీఏకు సంబంధించిన నిధి నుంచి కానీ 50 శాతం రుణంగా ఇచ్చి, రైతుల భూమికి లీజు చెల్లించే ఏర్పాటు చేస్తున్నాం.

?: లీజు అగ్రిమెంటు చేసుకుంటున్నారా...

!: అవును, రైతుల నుంచి భూమి లీజు అగ్రిమెంటు తీసుకుంటున్నాం.

?: గ్రాసం ఎన్ని నెలల్లో చేతికి అందుతుంది.

!: ప్రతి రెండునెలలకోసారి గ్రాసం చేతికి వస్తుంది. సంవత్సరం పొడవునా కోసే కొద్దీ గ్రాసం పెరుగుతుంది. ఒకసారి గ్రాసం మొక్కలను వేస్తే సంవత్సరం పొడవునా గడ్డిని పెంచి అమ్ముకునే వెసులుబాటు ఉంటుంది.

?: గడ్డిని కిలో ఎంతకు అమ్ముతారు.

!: రైతులకు కిలో గడ్డిని ఒక రూపాయికి ఇచ్చే ఏర్పాటు చేస్తాం. పొదుపు మహిళలు తాము ఉన్న ఊళ్లోనే గడ్డిని అమ్ముకునే వెసలు బాటు ఉంటుంది.

?: పశుగ్రాస క్షేత్రాల ద్వారా పొదుపు మహిళకు ఎకరాకు ఎంత ఆదాయం వస్తుంది.

!: నెలకు ఎకరాకు రూ.8వేలు ఆదాయం వస్తుంది.

?: ఈ పథకంతో పాడి రైతులకు ఏలాంటి ఉపయోగం ఉంటుంది.

!: గ్రామాలలో కావలసినంత గడ్డి దొరకడం వల్ల పాల ఉత్పత్తి పెరుగుతుంది. పశువులను కబేళాలకు తరలించాల్సిన అవసరం ఉండదు.

- నెల్లూరు(హరనాథపురం)

'పసుపు' మరకపై అధిష్ఠానం ఆరా

- టీడీపీ రాష్ట్ర కమిటీ దృష్టికి వ్యవహారం
- బీదను వివరణ కోరినట్లు సమాచారం
- నేడు కీలక నిర్ణయం
- బొల్లినేని పీఏ రాజశేఖర్ తొలగింపు
- సహచరుల వద్ద ఎమ్మెల్యే అసహనం
- ఓ సీఐ పాత్రపై అనుమానం

నెల్లూరు, (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : ఉదయగిరిలో జరిగిన పసుపు కొనుగోల్‌మాల్‌పై టీడీపీ అధిష్ఠానం ఆరా తీసినట్లు సమాచారం. గురువారం జరిగే రాష్ట్ర సమన్వయ కమిటీలో దీనిపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. పసుపు కొనుగోళ్లలో కీలకంగా వ్యవహరించిన తన వ్యక్తిగత సహాయకుడు చాగంటి రాజశేఖర్‌ను బాధ్యతల నుంచి తప్పిస్తున్నట్లు ఉదయగిరి ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు తెలిపారు. పసుపు రవాణాలో ఓ సీఐ కీలక పాత్ర పోషించినట్లు తెలిసింది. ఫిర్యాదు చేసి నాలుగు రోజులు గడుస్తున్నా అరెస్టులు చూపకపోవడంపై హైడ్రామా కొనసాగుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ఉదయగిరి ప్రాంతంలో పసుపు కొనుగోలు కోసం మార్క్‌ఫెడ్ మేనేజర్‌గా పని చేసిన రమాదేవికి బాధ్యతలు అప్పగించారు. మార్క్‌ఫెడ్ సిబ్బంది పూర్తి పర్యవేక్షణలో కొనుగోలు జరగాల్సి ఉండగా, రాజకీయ పైరవీలు, ఒత్తిళ్లతో ఆమె నాశిరకం పసుపు కొనుగోళ్లు ప్రారంభించింది. ఇది పసిగట్టిన టీడీపీ, వైసీపీ నేతలు ఆమెను బెదిరించి, తాము తెచ్చే పసుపు కొనుగోలు చేయాలని ఒత్తిళ్లు తెచ్చినట్లు సమాచారం. అంతేకాదు హార్టికల్చర్, రెవెన్యూ అధికారులను దుర్భాషలాడినట్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందాయి. మార్క్‌ఫెడ్ అధికారులే ఓ లారీకి రూ. 30వేలు చొప్పున వసూలు చేశారు. అలాగే పోలీసులకు రూ. 5వేలు, రెవెన్యూ, హార్టికల్చర్ అధికారులకు మరో రూ. 5వేలు వంతున లారీకి వసూలు చేయగా, సుమారు 210 లారీలు పసుపును రవాణా చేశాయి. అంటే అధికారుల కమీషన్లే సుమారు రూ. కోటికి పైగా ఉన్నట్లు సమాచారం. ఇలా రైతుల కోసం ప్రారంభించిన కొనుగోలు కేంద్రం అధికారులకు వరంగా మారింది. కొండాయపాళెం సర్పంచు, వైసీపీ నేత గానుకపెంట ఓబులరెడ్డి, మార్క్‌ఫెడ్ మేనేజర్ రమాదేవి ఇద్దరూ కలిసి 20 లారీల పసుపును కొని, విక్రయించినట్లు సమాచారం. ఇలా పలువురు వైపీపీ నేతలు ఈ వ్యవహారంలో పాత్రధారులుగా ఉన్నట్లు తెలిసింది.

● పోలీసులపై అనుమానాలు

గత నెల 29న పసుపు కుంభకోణంపై కలెక్టర్ ముత్యాలరాజు సూత్ర, పాత్రధారులు ఎవరని తేల్చారు. ఈ క్రమంలో 17 మంది టీడీపీ, వైసీపీ నేతలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మార్క్‌ఫెడ్ అధికారుల ద్వారా ఉదయగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో నేతలంతా అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. దీనిపై ప్రభుత్వం సీరియస్ అయి చేసిన ఫిర్యాదులపై పోలీసులు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయడం లేదన్న విమర్శలు ఉన్నాయి. గతంలో పసుపు రవాణాలో ఓ సీఐ కీలకంగా వ్యవహరించి ముడుపులు అందుకుని సహకరించడమే ఇందుకు కారణమని విమర్శలు ఉన్నాయి. ఇప్పటికి నాలుగు రోజులు గడిచినా అరెస్టులు చేయకపోవడం వెనుక ఉన్న కారణం ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. కీలకమైన కేసులను సైతం ఛేదిస్తోన్న ఎస్పీ రామకృష్ణ, ఈ కేసులో నిందితులను అరెస్టు చేయడంపై శ్రద్ధ పెట్టాలని కోరుతున్నారు. సస్పెండ్ అయిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

● అధిష్ఠానం దృష్టికి..

ఈ విషయంలో టీడీపీ, వైసీపీ నేతలు కలిసి అవినీతికి పాల్పడ్డారని తేలడంతో టీడీపీ అధిష్ఠానం సీరియస్ అయింది. దీనిపై జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర నుంచి వివరణ కోరినట్లు తెలిసింది. ఇప్పటికే సమాచారం సేకరించిన టీడీపీ అధిష్ఠానం తదుపరి చర్యలు ఏమి తీసుకోవాలన్న దానిపై గురువారం జరిగే రాష్ట్ర కో ఆర్డినేషన్ కమిటీ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. బుధవారం ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు తన వ్యక్తిగత సహాయకుడు చాగంటి రాజశేఖర్‌ను ఆ బాధ్యతల నుంచి తప్పిస్తున్నట్లు ప్రకటించారు. ఈ పథకాన్ని భ్రష్టు పట్టించి చెడ్డ పేరు తీసుకువచ్చారని ఆవేదన వ్యక్తం చేస్తోన్న బొల్లినేని సహచరుల వద్ద తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. గురువారం జరిగే రాష్ట్ర సమన్వయ కమిటీ సమావేశంలో అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనన్నది సర్వత్రా ఉత్కంఠ సాగుతోంది. ఈ కుంభ కోణంలో వైసీపీ నేతలు భాగస్వాములైనా వాటిని పక్కన పెట్టి జిల్లా వైసీపీ నేతలు, టీడీపీ నేతలపై విమర్శలు గుప్పిస్తూ, కేసును నీరు గారుస్తున్నారని ఆరోపిస్తున్నారు. పసుపు మెక్కిన వారిలో వైసీపీ నేతల పాత్ర కూడా ఉండటం, దానిని విస్మరించి వైసీపీ నేతలు మాట్లాడటంపై టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తప్పు జరిగిన తక్షణమే చర్యలు తీసుకుని అధికారులు, నేతలపై క్రిమినల్ కేసులు పెట్టామని టీడీపీ నేతలు అంటున్నారు.

'పసుపు'పై విచారణ ముమ్మరం

● పోలీసుల రికార్డుల్లో మరికొందరి పేర్లు



విచారణ అనంతరం బయటకొస్తున్న మార్క్‌ఫెడ్ ఉద్యోగులు

ఉదయగిరి రూరల్ : పసుపు కుంభకోణంలో పాత్రధారులపై పోలీసులు విచారణ ముమ్మరం చేశారు. బుధవారం సీఐ ఏవీ రమణ తన కార్యాలయంలో మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ రమాదేవి, కొనుగోలు కేంద్రం గోదాము ఇన్‌చార్జి మోహన్‌తోపాటు, సస్పెన్షన్‌కు గురైన వీఆర్వోలను విచారించారు. పసుపు కొనుగోళ్లల్లో అక్రమాలకు ఎలా పాల్పడ్డారు, ఎవరైనా బెదిరింపులకు గురి చేశారా!?. పసుపు కొనుగోళ్లల్లో ఎవరి పాత్ర ఏమేరకు వుందన్న అంశాలపై వివరాలను సేకరించి నమోదు చేశారు. దుత్తలూరు, వరికుంటపాడు మండలాల్లోని రైతులను సైతం విచారించారు.

● అజ్ఞాతంలో ఉన్న వారి కోసం వేట

పసుపు కుంభకోణంలో 17 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి నిందితులు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. విచారణ ముగుస్తుండటం, కోర్టుకు సమర్పించాల్సిన రికార్డులు సిద్ధం కావడంతో, అజ్ఞాతంలో ఉన్న వారి కోసం పోలీసులు వేట ముమ్మరం చేశారు. రెండు రోజుల్లో వారిని అప్పగించాలని ఆయా ప్రాంతాల ఎస్సైలను ఆదేశించారు. దీంతో ఎస్ఐలు తమ సిబ్బందితో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

● రికార్డుల్లో మరికొందరి పేర్లు

జిల్లా అధికారులు అందచేసిన 17 పేర్లతోపాటు, మరికొందరి పేర్లు పోలీసు రికార్డుల్లో ఉన్నట్లు సమాచారం. వీరితోపాటు సర్కిల్ పరిధిలోని మరో పది మంది పసుపు విక్రయాల్లో అక్రమాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించి రహస్య విచారణ చేస్తున్నట్లు సమాచారం. ఈ సమాచారం తెలుసుకుని అక్రమార్కులందరూ ఇప్పటికే పట్టణం విడిచి వెళ్ళినట్లు తెలిసింది.

నిందితులు 60 మందికిపైగానే..

సర్కిల్ పరిధిలో సుమారు 60 మందిపై కేసులు నమోదవుతాయని పోలీసులు అధికారులు చెబుతున్నారు. మార్క్‌ఫెడ్ శాఖకు చెందిన 11 మందితోపాటు, తప్పుడు ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసిన 19 మంది వీఆర్వోలపై కేసులు నమోదు చేస్తారు. జిల్లా అధికారులు సూచించిన 17 మందితోపాటు, మరికొందరు స్థానికులు సైతం పసుపు విక్రయాల్లో అక్రమాలకు పాల్పడినట్లు తేలడంతో, వారిపై కూడా కేసులు నమోదు చేస్తున్నట్లు సమాచారం.

● రుజువైతే సొమ్ము రికవరీయే

పసుపు విక్రయాల్లో దళారులు మోసాలకు పాల్పడినట్లు రుజువైతే సొమ్ము రికవరీ చేయడం తథ్యమని పలువురు అధికారులు చెబుతున్నారు. అక్రమార్కుల ఖాతాల్లో ముందే నగదు జమ అయి ఉంటే, అందులోనుంచి రికవరీ చేస్తారు. నగదు నిల్వ తక్కువగా వుంటే ఖాతాలు సీజ్ చేయడంతోపాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని సమాచారం.


బీవీఎస్ ప్రసాద్‌కు రాష్ట్ర పురస్కారం

నెల్లూరు (సాంస్కృతిక ప్రతినిధి) : ప్రముఖ చిత్రకారుడు బీవీఎస్ ప్రసాద్‌కు రాష్ట్ర స్థాయి జగన్నాథం ప్రతిభా పురస్కారం లభించింది. ఈ నెల 11వతేదీ విశాఖలోని ఆంధ్ర విశ్వ విద్యాలయం ఆడిటోరియంలో జరిగే ఉత్సవంలో ఈ పురస్కారాన్ని అందచేసి ఘనంగా సత్కరిస్తామని నిర్వాహకుడు భువనేశ్వరరావు తెలిపారు. ప్రతి ఏడాది కథ, కవిత, చిత్రకారులకు ఇచ్చే అవార్డు ఈ దఫా నెల్లూరుకు చెందిన ఎల్‌ఐసీ విశ్రాంత మేనేజర్ బీవీఎస్ ప్రసాద్‌కు ప్రకటించారు. నగరంలోని చిత్ర కారులు ఆయనకు అభినందనలు తెలిపారు.

నేడు ప్రముఖ శాస్త్రవేత్త భార్గవ సంతాప సభ

నెల్లూరు (సాంస్కృతిక ప్రతినిధి) : ప్రముఖ శాస్త్రవేత్త పీఎం భార్గవ సంతాప సభ ప్రగతి శీల ప్రజా వేదిక ఆధ్వర్యంలో గురువారం నెల్లూరు పురమందిరంలో జరుగుతుందని నిర్వాహకుడు కిషోర్‌బాబు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అందరూ హాజరు కావాలని కోరారు.

ముగింపు దశకు వేట



తీగ లాగితే నెలంతా కదిలింది!

అదుపులో 50 మంది బుకీలు, వంద మంది బెట్టింగ్ రాయుళ్లు, పంటర్లు

నేడు అరెస్టు చూపనున్న పోలీసులు

నెల్లూరు, (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : గత నెల 2న పేకాట స్థావరంపై దాడి చేసిన నాటి నుంచి నేటి వరకు క్రికెట్ బుకీలు, బెట్టింగ్, పేకాట రాయుళ్ల అరెస్టుల పరంపర కొనసాగుతూ వచ్చింది. అంతర్జాతీయ క్రికెట్ బుకీ కృష్ణసింగ్ అరెస్టుతో ఈ కేసుల్లో ఎన్నో మలుపులు చోటు చేసుకున్నాయి. ఆయన అందించిన సమాచారం మేరకు రోజుకు కొందరిని అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో పోలీసులు విచారించి పూర్తి సాక్ష్యాలను సేకరించారు. స్వయంగా ఎస్పీ రామకృష్ణ పర్యవేక్షిస్తూ విచారణ సాగించడంతో బుకీలు, బెట్టింగ్ రాయుళ్ల వెనుక ఎవరన్నది వెల్లడైంది. అధికార టీడీపీ, ప్రతిపక్ష వైసీపీకి చెందిన ముఖ్య నేతలు, వారి అనుచరులే ఉండటం చర్చనీయాంశమైంది. వైసీపీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు, టీడీపీకి చెం దిన మంత్రులు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతల అనుచరులు ఉన్నారని వెల్లడైంది. మొదట ఒక్కొక్కరిని అదుపులోకి తీసుకుని విచారించిన ఎస్పీ ఆ తరువాత సమాచారం సేకరించి తదుపరి అడుగులు వేస్తూ వచ్చారు. ఇలా ఇప్పటి వరకు బుకీలు 50 మంది, బెట్టింగ్ రాయు ళ్లు, పంటర్లు మరో వంద మంది వరకు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం. తొలిగా సొంతింటిని చక్కపెట్టే ప్రయత్నంలో క్రికెట్ బెట్టింగ్‌లకు సహకరించిన నగర డీఎస్పీ వెంకటరాముడు, గూడూరు డీఎస్పీ శ్రీనివాస్‌లను వీఆర్‌కు సాగనంపారు. గూడూరు డీఎస్పీ ఎర్ర చందనం, ఇసుక, సిలికా అక్రమ రవాణాకు సహకరించారని ఆరోపణలు ఉన్నాయి. అదే విధంగా నగరంలోని ఇద్దరు సీఐలపై వేటుకు రంగం సిద్ధమైంది. సీఐలు, డీఎస్పీల వద్ద పని చేసే జీడీ కానిస్టేబుళ్ల ఆరుగురిపై ఎస్పీ వేటు వేసే విధంగా నిర్ణయం తీసుకున్నారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్లుగా పని చేసే ఎస్‌ఐలు సస్పెన్షన్ జాబితాలో లేదన్నది సమాచారం. ఇవన్నీ చక్కపెట్టిన తరువాతే క్రికెట్ బుకీలు, బెట్టింగ్ రాయుళ్లను అరెస్టు చూపాలని ఎస్పీ నిర్ణయించుకున్నారు. ఎట్టకేలకు గురువారం ఉదయం అరెస్టులు చూపేందుకు పోలీసులు రంగం సిద్ధం చేస్తున్నారు. ఈ నెల రోజులపాటు సాగిన పరిణామాలు ఓసారి పరిశీలిస్తే....

● **జూలై 2న :** నగరంలోని ఆర్‌ఎస్ఆర్ స్కూల్ ఎదురుగా ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నట్లు ఎస్పీకి సమాచారం అందింది. దీంతో ఆయన నగర డీఎస్పీని పంపి పేకాట స్థావరంపై దాడి చేయించారు. బీవీనగర్‌కు చెందిన కొండూరు అనిల్‌బాబు, స్టోన్‌హౌస్‌పేటకు చెందిన పరిటాల శ్రీనివాసరావు, సుజాతమ్మ కాలనీలోని అల్లూరు అనిల్‌రెడ్డి, రామ్మూర్తినగర్‌కు చెందిన శ్రీధర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ తుంగా ఇంధూదర్‌రెడ్డి, కొత్త ఆంజనేయులు, వెంకటేష్ అలియాస్ చంటిలను అదుపులోకి తీసుకున్నారు. అంతర్జాతీయ క్రికెట్ బుకీ కృష్ణసింగ్, మరో ఇద్దరు పరారయ్యారు.

● **జూలై 20 :** చెన్నైలోని అపోలో ఆసుపత్రిలో రహస్యంగా చికిత్స పొందుతున్న కృష్ణసింగ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని, నెల్లూరుకు తీసుకువచ్చి విచారించారు. కృష్ణసింగ్ ఇచ్చిన సమాచారం మేరకు జిల్లాలో ఎవరెవరు క్రికెట్ బుకీలు, పేకాట, బెట్టింగ్ రాయుళ్ల జాబితాను రూపొందించారు.

● **జూలై 23 :** కృష్ణసింగ్ ఇచ్చిన సమాచారంతో 15 మంది బుకీల పేర్లను వెల్లడించారు. బుచ్చిరెడ్డిపాళెంకు చెందిన అరుణ్ అనే ప్రధాన బుకీ కూడా ఉన్నాడని ఈ వ్యవహారంలో ఓ మంత్రి ముఖ్య అనుచరుడు సహకారం ఉందని తేలింది.

● **జూలై 24 :** బుచ్చిరెడ్డిపాళెంకు చెందిన అరుణ్, నెల్లూరుకు చెందిన షంషేర్, జయ, రాములను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. కృష్ణసింగ్ విదేశాలకు పరారవ్వాలని ప్రణాళిక రూపొందించుకున్నా రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో ఆసుపత్రిపాలయ్యాడు.

● **జూలై 25 :** పొదలకూరుకు చెందిన జాతీయ క్రికెట్ బుకీ శ్యాం ప్రసాద్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ సాగించారు. అప్పటికే 15 మంది బుకీలను, బెట్టింగ్ రాయుళ్ల పోలీసుల అదుపులో ఉన్నట్లు తేలింది. విచారణలో ఇద్దరు డీఎస్పీలు, పలువురు సీఐలు, కానిస్టేబుళ్లు ఉన్నట్లు ఎస్పీ గుర్తించారు.

● **జూలై 26 :** ఒక్కొక్కరిని అదుపులోకి తీసుకున్న విచారిస్తున్న నేపథ్యంలో వెల్లడవుతున్న సమాచారం మేరకు 20 మంది బుకీల ను పోలీసులు అదుపులోకి తీసుకుని కాల్‌లిస్ట్ ఆధారంగా మరింత దర్యాప్తు కొనసాగించారు.

● **జూలై 27 :** క్రికెట్ బెట్టింగ్‌లలో ఫైనాన్షియర్లపై దృష్టి పెట్టి ఆంజనేయులు, డీటీఎస్, ఎల్ శ్రీధర్‌రెడ్డి, నాగార్జునరెడ్డి తదితరులను అదుపులోకి తీసుకున్నారు.

● **జూలై 28 :** జిల్లాలో బుకీల అరెస్టులు ప్రభుత్వం దృష్టికి వెళ్లింది. సత్వరం ఈ కేసులకు ముగింపు పలకాలని ఆదేశాలు అం దాయి. అదే రోజు ఇన్‌చార్జి మంత్రి ఎన్. అమరనాథ్‌రెడ్డి, జిల్లా మంత్రి పొంగూరు నారాయణలు ఎస్పీతో చర్చించి ప్రశంసించారు.

● **జూలై 29 :** హైదరాబాద్‌లో తలదాచుకున్న కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ రూపకుమార్, ఎల్ శ్రీధర్ రెడ్డి, కిషోర్‌రెడ్డి, కొండూరు అనిల్‌బాబు, రవినాయుడు, సునీల్‌రెడ్డి, అల్లూరు అనిల్‌రెడ్డిలను అదుపులోకి తీసుకున్నారు. అయితే, కొండూరు అనిల్ బాబు పోలీసుల కళ్లు గప్పి పరారైనట్లు ప్రచారం సాగి ంది. ఈ కేసులో ఈ అరెస్టులు ఎంతో కీలకంగా మారింది.

● **జూలై 30 :** క్రికెట్ బుకీలు, బెట్టింగ్ రాయుళ్లపై ఎలాంటి సెక్షన్లు పెట్టాలన్న దానిపై పోలీసు వర్గాలు న్యాయపరమైన సలహాలు తీసుకున్నారు.

● **ఆగస్టు 1 :** క్రికెట్ బెట్టింగ్‌లలో కీలకంగా వ్యవహరించారన్న ఆరోపణలపై నగర డీఎస్పీ వెంకటరాముడు, గూడూరు డీఎస్పీ శ్రీనివాస్‌లను వీఆర్‌కు పంపుతూ డీజీపీ ఆదేశాలు జారీ చేశారు.

● **ఆగస్టు 2 :** ఇద్దరు సీఐలు, ఆరుగురు జీడీ కానిస్టేబుళ్లపై వేటు వేసేందుకు రంగం సిద్ధమవుతోంది. అదే విధంగా గురువారం ఉదయం పోలీసుల అదుపులో ఉన్న బుకీలు, బెట్టింగ్ రాయుళ్లు, పంటర్లను అధికారికంగా అరెస్టు చూపి ఆ తరువాత పోలీసు కస్టడీకి తీసుకునే విధంగా సన్నాహాలు జరుగుతున్నాయి. దీంతో నెల రోజులపాటు సాగిన పోలీసు వేటకు విరామం కలిగినట్లే.

ఆక్రమణదారులకు నోటీసులు జారీ

● **ఆర్డీవో శీనానాయక్**

నాయుడుపేట : కలెక్టర్ కార్యాలయంలోని డైగ్లాట్ ప్రభుత్వ భూములను పట్టా భూములుగా మార్పిడి చేసి అనుభవిస్తున్న పట్టాదారులకు నోటీసులు జారీ చేయనున్నట్లు ఆర్డీవో శీనానాయక్ బుధవారం తెలిపారు. ఆంధ్రజ్యోతిలో జూలై 19వ తేదీ ప్రచురితమైన భూమంతర్... డైగ్లాట్ కథనానికి ఉన్నతాధికారులు స్పందించారు. జిల్లా కలెక్టరేట్‌లోని డైగ్లాట్‌లో ప్రభుత్వ భూములను హైట్యాంపరింగ్ చేసి ఓజిలి మండలం మనవాలిలో పట్టా భూములుగా మార్చివేశారు. ఈ విషయమై రెవెన్యూ యంత్రాంగం క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. సంబంధిత సర్వే నెంబరులోని లబ్ధిదారులకు నోటీసులు జారీచేసి గ్రామసభలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సమగ్ర విచారణ అనంతరం చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు ఆర్డీవో శీనానాయక్ తెలిపారు.



ఆక్రమణదారులకు నోటీసులు సిద్ధం చేస్తున్న ఆర్డీవో శీనానాయక్

విద్యానగర్‌లో బెట్టింగ్ బంగార్రాజులు

కోట : మండలంలోని విద్యానగర్ కేంద్రంగా క్రికెట్ బెట్టింగులు జోరుగా సాగుతున్నాయి. నెల్లూరు, గూడూరు, హైదరాబాద్‌కు చెందిన బుకీలు నాలుగేళ్లుగా ఈ ప్రాంతంలో గుట్టు చప్పుడు కాకుండా బెట్టింగ్ నిర్వహిస్తున్నారు. విద్యార్థులు, వ్యాపారులు, రాజకీయ నాయకులు వేల రూపాయల నుంచి రూ.లక్షల వరకు పందేలు కాసి నష్టపోయారు. ఎనిమియేళ్లుగా విద్యానగర్ పట్టణ వాతావరణం తలపిస్తూ రైతులు, విద్యాసంస్థలు, వ్యాపార లావాదేవీలకు అనుకూలంగా ఉంది. ఇక్కడకు చెన్నై, తిరుపతి, హైదరాబాద్, బెంగళూరు, విజయవాడ ప్రాంతాల నుంచి వ్యాపార లావాదేవీల నిమిత్తం పలువురు వచ్చి స్థిరపడ్డారు. అంతేగాక ఆక్వారంగం జిల్లాలోనే మొదటి స్థానంలో ఉండటంతో రూ.కోట్లలోవ్యాపార లావాదేవీలు జరుగుతుంటాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని బయట ప్రాంతాల నుంచి క్రికెట్ బుకీలు మొదట ఇంజనీరింగ్, చిన్న చిన్న కోర్సులలో చదివే విద్యార్థులను వలలో వేశారు. ఇండోనేషియా, థాయ్‌లాండ్ వంటి దేశాలలో క్రికెట్ జరిగే సమయంలో ఈ బూకీలు తమ పంటర్ల ద్వారా ఈ ప్రాంతానికి చేరుకుంటారు. మ్యాచ్ గెలుపోటములపై రూ.5వేల నుంచి లక్ష రూపాయలను తమ బ్యాంకు ఖాతాలో ఆన్‌లైన్ లావాదేవీలు జరుపుతుంటారు. బుకీలు ఎప్పటికప్పుడు బెట్టింగురాయుళ్లతో ఫోన్లు, ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉండి ఈ లావాదేవీలు జరుపుతుంటారు

● **అజ్ఞాతంలోకి ప్రధాన సూత్రధారులు**

క్రికెట్ బెట్టింగులపై ఎస్పీ కొరడా ఝుళిపిస్తున్నారు. ఈ ప్రాంతంలో పోలీసులు నిఘా పెంచి పలువురిని అదుపులోకి తీసుకుంటుండటంతో ఎక్కడ తమ పేర్లు బయటకు వస్తాయన్న భయంతో పలువురు అజ్ఞాతంలోకి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. పోలీసుల జాబితాలో తమ పేర్లు ఉంటాయేమోనన్న భయంతో ముందుగానే అధికార పార్టీ నాయకుల వద్దకు బెట్టింగ్ రాయుళ్ల పరుగులు తీస్తున్నట్లు సమాచారం. కోట, విద్యానగర్ ప్రాంతాలలో ఈ క్రికెట్ బెట్టింగులపై ఆరా తీస్తే ఎంతోమంది సూత్రధారులు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

సూళ్లూరుపేటలోనూ తీగలాగుతున్న పోలీసులు

సూళ్లూరుపేట : పట్టణంలోనూ క్రికెట్ బెట్టింగ్ జాడలు బయటపడుతున్నాయి. ఇక్కడి జాతీయ రహదారిపై ఉన్న ఓ రైసుమిల్లులో చాలాకాలంగా క్రికెట్ బెట్టింగ్ జోరుగా సాగేదని తెలుస్తోంది. ఇటీవల పట్టణానికి చెందిన ఓ వ్యాపారి ఈ బెట్టింగ్‌లలో ఉన్నదంతా పోగొట్టుకొని ఇంటిలో ముఖం చూడలేక ఇల్లు విడిచివెళ్లిపోయినట్లు తెలిసింది. అయితే అతని బంధువులు వెతికి పట్టుకొని ఇంటికి తీసుకువచ్చి గప్‌చుప్ అయిపోయినట్లు సమాచారం. ఇలా ఎందరో ఈ రైసుమిల్లులో క్రికెట్ బెట్టింగ్‌లతో నష్టపోయి దివాలాతీసి ఉన్నారు. కాగా, జిల్లాలో క్రికెట్ బెట్టింగ్ డొంకను పోలీసులు కదిలిస్తుండటంతో సూళ్లూరుపేట పోలీసులు ఇక్కడ క్రికెట్ బెట్టింగ్‌లపై కూపీలాగారు. ఇందులో భాగంగా కొద్ది రోజుల క్రితం నలుగురు యువకులను సైతం పట్టుకొని విచారణ చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. పోలీసులు సమగ్రంగా దర్యాప్తు చేస్తే పేటలో క్రికెట్ బెట్టింగ్ జాడలు పసిగట్టే అవకాశం ఉంది.

పోలీసుల అదుపులో జీవీ, మరికొందరు

కావలి (క్రైం) : ఎస్పీ ఆదేశాల మేరకు కావలికి చెందిన గుర్రం వెంకటేశ్వర్లుతోపాటు మరికొంత మందిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. వీరిచ్చిన సమాచారం బట్టి పట్టణంలో ప్రముఖులుగా ఉండి క్రికెట్ బెట్టింగ్‌లో కీలక పాత్ర పోషించిన మరికొంత మందిని అదుపులోకి తీసుకునే అవకాశం ఉంది. క్రికెట్ బెట్టింగ్‌లో కీలక వ్యక్తి అయిన జీవిని పోలీసులు అదుపులోకి తీసుకుని 5 రోజులుగా విచారిస్తుండటంతో మిగిలిన వారు బయటి ప్రాంతాల్లో తలదాచుకున్నట్లు సమాచారం. నెల్లూరులో రహస్యంగా తలదాచుకున్న కొంత మందిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విచారణలో ఎవరెవరి పేర్లు వెలుగులోకి వస్తాయేమోనని బుకీలు వారి దగ్గర లబ్ధి పొందిన అధికారులు ఆందోళనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో కావలిలో ఎక్కువ జరిగే సింగల్ నెంబర్ ఆట నిర్వాహకులు కూడా ఆటను తాత్కాలికంగా నిలిపి పరారీలో ఉన్నట్లు సమాచారం.

క్రికెట్ బుకీలుగా ‘నవరత్నాలు’

నెల్లూరు, (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : క్రికెట్ బెట్టింగ్‌లలో ప్రధాన బుకీలుగా ‘నవరత్నాలు’ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. పోలీసుల అదుపులో ఉన్న క్రికెట్ బుకీలు, బెట్టింగ్ రాయళ్లు, పంటర్ల నుంచి సేకరించిన సమాచారం మేరకు కేటగిరీల వారీగా విభజించారు. అంతర్జాతీయ క్రికెట్ బుకీగా కిష్టసింగే ప్రథముడిగా నిలిచారు. జాతీయ స్థాయిలో మరో 8 మంది, క్రికెట్ బెట్టింగులు, పంటర్లుగా 21 మంది పేర్కొంటూ గురువారం అరెస్టులు చూపేందుకు పోలీసులు సన్నాహాలు చేస్తున్నారు. నవరత్నాల బుకీలపై మాత్రం ఎస్పీ తరహాలో కేసులు నమోదయ్యే అవకాశం ఉంది. దీనిపైనే ఎస్పీ రామకృష్ణ ప్రత్యేక దృష్టి పెట్టి నాన్‌బెయిలబుల్ సెక్షన్లతోపాటు ఇతర ఐపీసీ సెక్షన్లు పెట్టే విధంగా న్యాయ సలహా కోరినట్లు తెలిసింది. మిగిలిన 21 మందిపై వారి నేర తీవ్రతను బట్టి కేసులు నమోదు కానున్నాయి. అత్యంత విశ్వసనీయ వర్గాల కథనం మేరకు.. నెల్లూరుకు చెందిన కృష్ణసింగ్ ప్రధాన ముద్దాయిగా నెల్లూరుకు చెందిన షంషేర్, డీటీఎస్, చిన్నా, శాంతమ్‌ను, పొదలకూరుకు చెందిన శాంప్రసాద్. సూళ్లూరుపేటకు చెందిన అనీల్‌రెడ్డి, బుచ్చికి చెందిన అరుణ్, కావలికి చెందిన పొట్టి ప్రసాద్‌లను నవరత్నాలుగా, అంతర్జాతీయ, జాతీయ బుకీలుగా పోలీసులు గుర్తించారు. మరో 21 బెట్టింగ్ రాయళ్లు. సెటిల్‌మెంట్లు చేయడం, పంటర్లుగా గుర్తించారు. మరి కొన్ని గంటల్లో వీరి అరెస్టులు జరగనున్నాయి.



గ్రంథాలయాలపై బకాయి బండ

- రూ.2.51 కోట్లపైగా సెస్ బకాయిలు
- భారంగా లైబ్రరీల నిర్వహణ
- పట్టించుకోని పాలకులు

కావలి (టౌన్) : జ్ఞాన భాండాగారాలుగా పిలవబడుతున్న గ్రంథాలయాల నిర్వహణ గుదిబండగా మారుతోంది. నిర్వహణకు అవసరమైన పన్ను వసూళ్లలో అధికారులు నిర్లక్ష్యం వహించడంతో బకాయిలు రూ.లక్షల్లో పేరుకుపోయాయి. గ్రంథాలయ నిర్వహణ, అభివృద్ధి కోసం మున్సిపాలిటీలు, పంచాయతీల నుంచి వచ్చే ఆదాయంలో 8 శాంత సెస్ కింద గ్రంథాలయాలకు ముట్టజెప్పాలి. జిల్లావ్యాప్తంగా పంచాయతీ పాలకులు సెస్ కట్టడాన్ని ఏనాడో మరచిపోయారు. అధికారులు, పాలకులు అలసత్వం ప్రదర్శిస్తుండటంతో గ్రామాల్లో 70 శాతానికిపైగా గ్రంథాలయాలు కనుమరుగయ్యే దుస్థితి ఏర్పడింది.

● వసూలుకాని బకాయిలు

జిల్లావ్యాప్తంగా రూ.2.51 కోట్లపైగా గ్రంథాలయ సెస్ బకాయిలు ఉన్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. జ్ఞాన సముపార్జన ఆలయాలు మనుగడ సాగించాలంటే సెస్ బకాయిలు ఎప్పటికప్పుడు వసూలు చేసి గ్రంథాలయాల ఖాతాలో జమ చేయాలి. కావలి డివిజన్‌లోని పంచాయతీలు రూ.1.26 కోట్లు, నెల్లూరు డివిజన్ పరిధిలోని పంచాయతీలు రూ.70.28 లక్షలు, గూడూరు డివిజన్ పరిధిలో రూ. 55.18 లక్షలు గ్రంథాలయ బకాయిలున్నాయి.

● అధికారులు, పాలకుల నిర్లక్ష్యం

గ్రంథాలయ సెస్సు వసూలుపై పాలకులు, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫలితంగా జ్ఞాన భాండారాలు కనుమరుగవుతున్నాయి. గతంలో జిల్లావ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో అద్భుతమైన గ్రంథాలయాలు ఉండేవి. ప్రస్తుత గ్రంథాలయాల నిర్వహణ గుదిబండగా మారింది. అంతర్జాలం పుణ్యమా అని అంతరించిపోయినా ఆశ్చర్యం లేదు. ప్రభుత్వం గ్రంథాలయ శాఖను పటిష్ఠ పరిచి నిధులు కేటాయించి అవసరమైన సిబ్బందిని నియమిస్తే పునరుజ్జీవం వస్తుందనడంలో సందేహం లేదు. భావితరాలకు గ్రంథాలయాల ఆవశ్యకత, ప్రాముఖ్యాన్ని వివరించాల్సిన అవసరం ఉంది. గ్రంథాలయ అభివృద్ధిలో నూతన సాంకేతిక విధానాలు వినియోగిస్తే పూర్వవైభవం అందుకుంటా యనడం అంతశయోక్తి కాదు.

సిబ్బంది కొరత వేధిస్తోంది



సిబ్బంది కొరతతో గ్రంథాలయాల నిర్వహణకు ఆటంకంగా మారింది. కావలి గ్రంథాలయంలో సిబ్బంది ఇద్దరు ఉండగా రికార్డు అసిస్టెంట్ బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో ఇంకా ఎవ్వరు రాలేదు. మహిళ అటెండర్ ఆరు నెలలు మెటర్నటీ లీవ్‌లో వెళ్లారు. అవసరపడి నేను సెలవు పెడితే గ్రంథాలయం మూసివేయక తప్పదు.

- ప్రసాద్, గ్రేడ్‌వన్ లైబ్రేరియన్, కావలి



వ్యవస్థను పటిష్ఠ పరచాలి

అవసరమైన సిబ్బందిని నియమించి తగినన్ని పుస్తకాలు అందుబాటులో ఉంచి గ్రంథాలయ వ్యవస్థను పటిష్ఠపరచాల్సిన అవసరం ఉంది. పాలకులు గ్రంథాలయాలపై చిన్నచూపు చూస్తున్నారు. గ్రంథాలయాల జ్ఞాన సంపద భావితరాలకు అందేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం, అధికారులపై ఉంది.

- మాలకొండారెడ్డి, అబివృద్ధి సలహా కమిటీ సభ్యుడు

"హలో... నేను పంచాయతీరాజ్ ఇంజనీరును మాట్లాడుతున్నా. మీ సీసీ రోడ్లన్నీ పూర్తయ్యాయిగా. ఎం బుక్ రికార్డు పూర్తయ్యాక నా కమీషన్‌ను ఆఫీసుకు తీసుకురావద్దు. మా అటెండర్ చేతా బ్యాంకు ఖాతా నెంబరు పంపిస్తా అందులో వేసి ఫోన్ చెయ్యి. ఈలోపు మీ బిల్లులన్నీ రెడీ చేస్తా. ఈ విషయం ఎవరికీ చెప్పొద్దు. సీసీ రోడ్లలో నీకు ఆదాయం వచ్చే విధంగానే బిల్లులు చేస్తాలే."

- ఓ గుత్తేదారుడితో పంచాయతీరాజ్ ఇంజనీరు

"నీరు-చెట్టు పనులపై ఉన్నతాధికారుల దృష్టి ఎక్కువుగా ఉంది. అందరికీ పర్సంటేజీలు సర్దుబాటు చేయాల్సి వస్తోంది. పైగా ఏసీబీ వాళ్లు మా పైనే ఎక్కువగా కన్నేసి ఉన్నారు. అగ్రిమెంట్, కమీషన్ డబ్బు ఎవరికీ ఇవ్వొద్దు. నేను చెప్పిట్లు చెయ్. ఆ పల్లెటూరులో మా బంధువులున్నారు. అక్కడకెళ్లి వారితో మాట్లాడి వారిచ్చిన ఖాతాలో మనం అనుకున్న డబ్బంతా వేసేయ్. అక్కడైతే ఎవరికీ అనుమానం రాదు."

- కాంట్రాక్టర్‌తో ఇరిగేషన్‌లో ఓ అధికారి



పంచాయతీరాజ్ కార్యాలయం

ఏసీబీ చూస్తోంది లంచం ఖాతాల్లో వేయండి

- అవినీతి అధికారుల కొత్త పంథా
- బంధుమిత్రుల ఖాతాలకు సొమ్ము మళ్లింపు
- ఇరిగేషన్, పీఆర్‌లో ఇదీ సంగతి

ఇదీ సంగతి! అటు పంచాయతీరాజ్, ఇటు జలవనరుల శాఖల్లో తాజాగా జరుగుతున్న తంతు ఇది. అవినీతికి కేరాఫ్ అడ్రస్సుగా మారిన ఇరిగేషన్, పంచాయతీరాజ్‌ల పై ఏసీబీ అధికారులు కన్నేశారంటూ ఊహాగానాలు మొదలవడంతో అవినీతి పరులైన ఇంజనీర్లలో రైళ్లు పరుగెడుతున్నాయి. పంచాయతీరాజ్‌లో ఏఈ, జేఈలు సీసీ రోడ్ల నిర్మాణాల్లో 5 శాతం కమీషన్ వసూళ్లు చేస్తుండగా, అగ్రిమెంట్లకు 2 శాతం, డీఈలు మరో శాతం, ఆపై స్థాయిల్లో ఎక్కువ మొత్తాల్లో కమీషన్ చేతులు మారుతోంది. ఎస్‌డీఎఫ్, సబ్‌ప్లాన్, పంచాయతీల నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్లలో పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లు మితిమీరిన అవినీతికి పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే పలువురు ఏసీబీకి పట్టుబడగా, మిగిలిన వారిలో వణుకు మొదలైంది. వీరంతా తమకు రావాల్సిన అవినీతి కమీషన్లను నేరుగా కాకుండా దారి మళ్లిస్తున్నారని తెలుస్తోంది. ఇందుకు బంధువర్గాన్ని వినియోగిస్తున్నట్లు సమాచారం. ఇదే తరహాలో నీరు-చెట్టు పనులు జిల్లాలో రూ.కోట్లలో జరుగుతున్నాయి. విచ్చలవిడితనం, జవాబుదారీతనం లేక కొందరు అధికారులు వ్యవహరిస్తుండగా, మరి కొందరు క్షేత్రస్థాయి పరిశీలన లేకుండానే బిల్లులు మంజూరు చేసేస్తున్నారు. జేఈల నుంచి డీఈల వరకు ఏకంగా పనుల వ్యయంలో 13 శాతం కమీషన్ తీసుకుంటున్నారనే వాదనలు ఉన్నాయి. ఇటీవల క్వాలిటీ కంట్రోల్ విభాగంలో ఇద్దరు ఏఈలను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ తన సత్తా ఎంటో ప్రత్యక్షంగా చూపించడంతో ఇంజనీర్లలో వణుకు కనిపిస్తోంది. గుత్తేదారుల నుంచి రూపాయి కూడా స్వయంగా తీసుకునేందుకు నిరాకరిస్తున్న ఈ శాఖలోని ఇంజనీర్లు పల్లెటూర్లలోని బంధువుల బ్యాంకు ఖాతాల్లో కమీషన్ సొమ్మును జమ చేయిస్తున్నారు. గుత్తేదారుడితోపాటు ఇంజనీర్ల సహాయకులను ఇందులో పాత్రధారులుగా వాడుతున్నారనే ఆరోపణలున్నాయి.

● ఆ ఏఈకి 28 శాతం

జలవనరుల శాఖ నెల్లూరు సబ్‌డివిజన్‌లో ఏఈగా పని చేస్తున్న ఓ వ్యక్తి నీరు-చెట్టు పనుల్లో ఏకంగా 28 శాతం కమీషన్ తీసుకుంటున్నట్లు సమాచారం. రాజకీయ నేతల అండదండలతో సబ్‌డివిజన్నే శాసిస్తున్నట్లు సమాచారం. మంత్రులు, మాజీ మంత్రులు తన చేతుల్లో ఉన్నారంటూ ఉన్నతాధికారులను సైతం భయబ్రాంతులకు గురిచేస్తున్న సదరు ఏఈ తాను చెప్పినట్లు 28 శాతం కమీషన్ ఇవ్వకుంటే బిల్లులు ఆపేస్తానంటూ గుత్తేదారులకు వార్నింగ్ ఇవ్వడం గమనార్హం. గడిచిన 8 ఏళ్లుగా నెల్లూరు సబ్ డివిజన్‌లోనే ఏఈగా పనిచేస్తున్న అతను ఈ మధ్య జరిగిన బదిలీల్లోనూ రాజకీయ ఒత్తిళ్లు చేయించి సెక్షన్ మార్చుకుని తిరిగి ఈ సబ్‌డివిజన్‌లోనే ఏఈగా కొనసాగడం విశేషం.



ఇరిగేషన్ కార్యాలయం

● ఏసీబీ దాడులతో బెంబేలు

అవినీతిపరులే లక్ష్యంగా ఏసీబీ అధికారులు విసురుతున్న వలలకు పలువురు చిక్కడంతో పంచాయతీరాజ్, ఇరిగేషన్ శాఖల్లోని ఇంజనీర్లు బెంబేలెత్తిపోతున్నారు. అవినీతి సొమ్మును వదులుకోలేక, ఏసీబీ అధికారులు పట్టుకుంటారేమోనన్న భయం, గుత్తేదారులను నమ్మలేక ఇంజనీర్లు సతమతమవుతున్నారు. కొత్తగా ట్రెండ్‌కు తెర లేపిన కొందరు ఇంజనీర్లు బంధు వర్గాన్ని రంగంలోకి దింపారు. నీటి, నిజాయితీతో ఉంటే అవినీతి సొమ్మును కోల్పోతామని గ్రహిస్తున్న వీరంతా ఖాతాల్లోకి రహస్యంగా సొమ్మును మళ్లిస్తున్నారు. మరికొందరు కమీషన్ నగదుతో వస్తువులను తీయించుకుంటున్నారు.

- నెల్లూరు (వ్యవసాయం)

నాడు కళకళ.. నేడు వెలవెల!



గతంలో బత్తాయి తోటలతో కళకళలాడుతున్న పొలాలు

ఏఎస్‌పేట: ఒకప్పుడు బత్తాయి సాగులో రాష్ట్రస్థాయిలోనే పేరొందిన గ్రామం, కరువు కారణంగా నేడు విలవిలలాడుతోంది. బత్తాయి తోటలు ఎండిపోయి, భూములన్నీ బీళ్లుగా దర్శనమిస్తున్నాయి. నాణ్యమైన బత్తాయి పండించి దర్జాగా జీవించిన రైతులు నేడు కుటుంబ పోషణకు సైతం అష్టకష్టాలు పడుతున్నారు. ఏఎస్‌పేట మండలానికి మారుమూల ఉన్న దూబగుంట గ్రామం 1970 నుంచి బత్తాయిత తోటలకు పెట్టిందిపేరు. సారవంతమైన భూములు, పుష్కలంగా నీరు ఉండడంతో ఇక్కడ పండించే బత్తాయిపండు సైజులోను, రుచిలోను ప్రత్యేక గుర్తింపు పొందేది. దీంతో ఇక్కడి నుంచి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసి రైతులు లాభాలు పొందేవారు. గ్రామ పరిధిలో 1000 ఎకరాలకు పైగా బత్తాయితోటలు సాగులో ఉండేవి. దీంతో దూబగుంట అంటే బత్తాయిపండ్లు అనే విధంగా ప్రచారం పొందింది. కరువు కాటేయడంతో ప్రస్తుతం తోటలన్నీ ఎండిపోయి భూములన్నీ బీళ్లుగా దర్శనమిస్తున్నాయి.

కనుమరుగవుతున్న తోటలు

2004-06లో కరువు కారణంగా గ్రామంలో భూగర్భ జలాలు అడుగంటాయి. దీంతో బత్తాయి చెట్లు ఎండిపోవడంతో కొట్టేశారు. దాంతో సాగు విస్తీర్ణం 700 ఎకరాలకు చేరింది. రెండేళ్ల నుంచి కొనసాగుతున్న వర్షాభావంతో తోటలు 200 ఎకరాలకు కుదించుకుపోయాయి.

ఉత్తర కాలువతో ఉపయోగం లేదు

మండలంలో ఉత్తరకాలువ నిర్మాణం జరుగుతున్నా ఈ గ్రామానికి మాత్రం నీరందే అవకాశం లేదు. గ్రామానికి కేవలం రెండు కిలోమీటర్ల దూరంలోనే కాలువ ఉన్నా ఇక్కడి చెరువుకు మాత్రం నీరందే అవకాశ లేదు. ఎత్తిపోతల పథకం ద్వారా గ్రామచెరువులకు నీరందిస్తే భూగర్భజలాలు పెరిగి దూబగుంట గ్రామం మరలా బత్తాయితోటలతో కళకళలాడుతుందని గ్రామస్థులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



నిలువునా ఎండిన బత్తాయి తోటలు

ఉత్తరకాలువ నీరందించాలి



సాగునీరు లేక తోటలన్నీ ఎండిపోతున్నాయి. కేవలం రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉత్తర కాలువ నీటిని మా గ్రామ చెరువుకు అందించేలా చర్యలు తీసు కుంటే పూర్వ వైభవం సంత రించుకుంటుంది.

- జీ.ప్రసాద్, రైతు

'ఫోర్బ్స్' ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానం ఎవరిది?

1. 'మ్యాన్ బుకర్ ప్రైజ్-2017' ఎంపిక జాబితాలో నిలిచిన భారత రచయిత్రి అరుంధతిరాయ్ రచించిన పుస్తకం?
ఎ) ద షేప్ ఆఫ్ ద బీస్ట్
బి) ద చెక్‌బుక్ అండ్ ద క్రుయిజ్ మిస్సైల్
సి) ద మినిస్ట్రి ఆఫ్ అట్ మోస్ట్ హ్యాపీనెస్
డి) బ్రోకెన్ రిపబ్లిక్

2. ప్రధాని రేడియో ప్రసంగాలను పొందుపరుస్తూ ఇటీవల వెలువడిన 'మన్ కి బాత్ ఎ సోషల్ రెవల్యూషన్ ఆన్ రేడియో'ను రచించింది?
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) ఎ.సూర్యప్రకాశ్
సి) కె.సి.మాథుర్ డి) రాజేష్ జైన్

3. మానవ అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం?
ఎ) ఆగస్టు 2 బి) జూలై 30
సి) జూలై 25 డి) ఆగస్టు 8

4. డిఆర్‌డిఒ రూపొందించిన తొలి స్వదేశీ మానవరహిత యుద్ధ ట్యాంక్?

ఎ) వైజయంతి
బి) మిథుల
సి) మంత్ర
డి) ఫారత్

5. డిఆర్‌డిఒకు సంబంధించి సరైనది?
ఎ) డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్
బి) స్థాపన - 1958 సి) డైరెక్టర్ - క్రిస్టోఫర్
డి) పైవన్నీ

6. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో పురుషుల విభాగంలో అత్యుత్తమంగా 8వ ర్యాంక్ ఎవరిది?
ఎ) సాయిప్రణీత్ బి) పారుపల్లి కశ్యప్
సి) కిదాంబి శ్రీకాంత్ డి) అజయ్ జయరాం

7. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన మహిళల ర్యాంకింగ్స్‌లో అత్యుత్తమంగా 5వ ర్యాంక్ పొందినది?
ఎ) సైనా నెహ్వాల్ బి) సయాలి గోఖలే
సి) పి.వి.సింధు డి) గుత్తా జ్వాలా

8. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో వందేమాతరం తప్పనిసరిగా ఆలపించాలని ఇటీవల ఏ హైకోర్టు తీర్పునిచ్చింది?
ఎ) మద్రాస్ హైకోర్టు బి) అలహాబాద్ హైకోర్టు
సి) కేరళ హైకోర్టు డి) ముంబై హైకోర్టు

9. ఆసియా నోబెల్‌గా పరిగణించే రామన్ మెగసెసె అవార్డుకు సంబంధించిన సరైనది?
ఎ) 1958 నుంచి ప్రదానం బి) విభాగాలు - 6
సి) తొలి భారత గ్రహీత - ఆచార్య వినోబా భావే (1958) డి) పైవన్నీ

10. అండర్ 19 ఆసియా ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు 2018లో ఆతిథ్యం ఇస్తున్న దేశం?
ఎ) ఇండోనేషియా బి) ఇండియా
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

11. ఇటీవల మరణించిన ఎన్.ధరంసింగ్ ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు?
ఎ) పంజాబ్ బి) హర్యానా సి) కర్ణాటక డి) మహారాష్ట్ర

12. దేశంలోనే తొలిసారిగా 'ఆన్ గో' అనే మొబైల్ ఆధారిత టికెట్ వ్యవస్థను ప్రవేశపెట్టిన మెట్రో రైలు?
ఎ) కోల్‌కతా మెట్రో బి) ఢిల్లీ మెట్రో
సి) బెంగళూరు మెట్రో డి) ముంబై మెట్రో

13. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజి ఇటీవల 'India Quake' అనే మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టింది. సిస్మోలజి అంటే?
ఎ) భూకంపాల అధ్యయన శాస్త్రం
బి) మృత్తిక అధ్యయన శాస్త్రం
సి) వాతావరణ అధ్యయన శాస్త్రం
డి) జనాభా అధ్యయన శాస్త్రం

14. ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం?
ఎ) జూలై 29 బి) జూలై 30
సి) జూలై 28 డి) ఆగస్టు 7

15. ఆసియాభివృద్ధి బ్యాంక్ గవర్నర్స్ బోర్డుకు భారత తరపున ఇటీవల ఎవరు నామినేట్ అయ్యారు?
ఎ) శక్తికాంత్ దాస్
బి) సుభాష్ చంద్రగార్గ్
సి) అమితాబ్ కాంత్
డి) అరవింద్ సుబ్రమణియం


ఎస్.మహిపాల్ రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

16. ఆసియాభివృద్ధి బ్యాంక్‌కు సంబంధించి సరైనది?
ఎ) స్థాపన - 1966
బి) ప్రధాన కార్యాలయం - మనీలా (ఫిలిప్పీన్స్)
సి) సభ్య దేశాలు - 67
డి) పైవన్నీ

17. కార్గిల్ విజయానికి గుర్తుగా జూలై 26న విజయ్‌దివస్‌గా నిర్వహిస్తారు. అయితే కార్గిల్ విజయం కోసం సైన్యం చేపట్టిన కార్యక్రమం?
ఎ) ఆపరేషన్ పరాక్రమ్ బి) ఆపరేషన్ విజయ్
సి) ఆపరేషన్ రాహత్
డి) ఆపరేషన్ సంకటమోచన్

18. బెంగాల్ ప్రభుత్వం అందించే 'మహానాయక్ సమ్మాన్-2017' అవార్డు గ్రహీత?
ఎ) శరద్ పవార్ బి) విరాట్ కోహ్లి
సి) శకుంతల బారువ డి) లతా మంగేష్కర్

19. 'ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్-2021'కి ఆతిథ్యం ఇవ్వనున్న దేశం?
ఎ) క్యూబా బి) ఇండియా సి) మంగోలియా డి) టర్కీ

జికె అండ్ కరెంట్ అఫైర్స్

20. దేశంలోనే తొలిసారిగా ప్రైవేటు రంగ సంస్థ రిలయన్స్ నిర్మించిన గస్తీ నౌకలు?
ఎ) భారతి, కోకిల బి) శచి, శృతి
సి) భారతి, సింధు డి) సింధు, సాగరిక

21. 'CANDI' అనే పేరుతో బెంగళూరు కేంద్రంగా తొలి డిజిటల్ బ్యాంకింగ్ శాఖను ప్రారంభించింది?
ఎ) బ్యాంక్ ఆఫ్ ఇండియా బి) కర్ణాటక బ్యాంక్
సి) కెనరా బ్యాంక్ డి) ఇండియన్ బ్యాంక్

22. కాంబోడియాలోని ఆంగ్‌కోర్‌వాట్ వంటి సాంస్కృతిక కేంద్రాల పరిరక్షణకు చేసిన కృషికి 2017లో 'రామన్ మెగసెసె' అవార్డు పొందింది?
ఎ) గిత్సె షణ్ముగం(శ్రీలంక)
బి) టోనిటౌ(సింగపూర్)
సి) లిలియ లె డిమ(ఫిలిప్పీన్స్)
డి) యొషియాకి ఇషిజావ(జపాన్)

23. యాక్సిస్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్‌గా తిరిగి నియామకమైనవారు?

ఎ) పి.ఎస్.జయకుమార్
బి) దీనబంధు మహాపాత్ర
సి) జైకుమార్ నర్గ
డి) శిఖాశర్మ

24. తీర ప్రాంత ప్రజలు, వర్గాలకు అన్ని రకాల సమాచారం, సలహాలు అందించడానికి కేంద్రం ప్రారంభించిన సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టు?
ఎ) సేతు సముద్రం బి) సాగరవాసి
సి) సాగరిక డి) సాగర సహాయ్

25. సైకిల్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక ట్రాక్‌ల నిర్మాణానికి పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) కర్ణాటక బి) మహారాష్ట్ర
సి) ఆంధ్రప్రదేశ్ డి) త్రిపుర

26. ఇటీవల మండే స్వభావం గల ఐస్(మిథేన్ హైడ్రేట్) నుంచి విజయవంతంగా సహజ వాయువును వేరు చేసిన దేశం?
ఎ) జపాన్ బి) కెనడా సి) రష్యా డి) చైనా

27. పనామ పత్రాల లీకేజీ నేపథ్యంలో పదవి కోల్పోయిన పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఏ పార్టీకి చెందినవాడు?
ఎ) పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ
బి) తెహ్రిక్-ఎ-ఇన్సాఫ్
సి) పాకిస్థాన్ ముస్లిం లీగ్
డి) అవామి నేషనల్ పార్టీ

28. 2017 జూలై 27న ట్రాన్స్ జెండర్లు మిలటరీలో పనిచేయడానికి అనర్హులుగా ప్రకటించిన దేశం?
ఎ) ఫ్రాన్స్ బి) నైజీరియా
సి) అమెరికా డి) బొలీవియా

29. దేశ అత్యున్నత న్యాయమూర్తులను ఏ ఇతర సంస్థలతో సంప్రదించకుండానే నియమించే అధికారం అధ్యక్షుడికి అప్పగిస్తూ రాజ్యాంగాన్ని సవరించిన దేశం?
ఎ) బొలీవియా బి) జింబాబ్వే
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

30. ప్రపంచ బ్యాంక్, ప్రపంచ ద్రవ్యనిధి సంస్థల నుంచి పూర్తిగా విముక్తి పొందినట్లు ప్రకటించిన దేశం?
ఎ) కొలంబియా బి) సోమాలియా
సి) సిరియా డి) బొలీవియా

31. 2017 జూలై 27న 'సిమోర్గ్' అనే ఉపగ్రహ ఆధారిత రాకెట్‌ను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన దేశం?
ఎ) ఉత్తర కొరియా బి) ఇరాన్
సి) పాలస్తీన డి) ఇజ్రాయెల్

32. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2017 ఆగస్టు 1 నుంచి సెప్టెంబరు 8 వరకు ఏ వ్యాధుల కోసం ప్రత్యేక టీకా కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది?
ఎ) తట్టు, రూబెల్లా బి) తట్టు, హెపటైటిస్
సి) రుబెల్లా, పోలియో డి) తట్టు, టెటానస్

33. హంగేరియన్ ఫార్ములా వన్ గ్రాండ్‌ప్రి-2017 విజేత?
ఎ) లూయిస్ హామిల్టన్ బి) రైకోనిన్
సి) సెబాస్టియన్ వెటెల్ డి) బొట్టాస్

34. ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనను ఇటీవల ప్రారంభించిన దేశం?
ఎ) ఇండియా బి) చైనా సి) స్విట్జర్లాండ్ డి) జర్మనీ

35. ఇటీవల చైనాలోని ఫుజియల్ ప్రావిన్స్‌లో విధ్వంసం సృష్టించిన టైఫూన్?
ఎ) హైటాంగ్ బి) నొమురా
సి) తుయయు డి) ఇయాంగ్

36. 'ఫోర్బ్స్' ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానంలో ఎవరిది?

ఎ) బిల్‌గేట్స్(మైక్రోసాఫ్ట్)
బి) జెఫ్ బెజోస్ (అమెజాన్)
సి) వారన్ బఫెట్ (వాల్‌మార్ట్)
డి) అజీం ప్రేమ్‌జీ(విప్రో)

37. ఆహార పదార్థాలు, పానియాల్లో ద్రవ నైట్రోజన్ కలపడంపై నిషేధం విధించిన రాష్ట్రం?
ఎ) గుజరాత్ బి) హర్యానా
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

38. ప్రపంచంలోనే 100 శాతం 'గ్రీన్ రైల్వే'గా ఇటీవల గుర్తింపు పొందినది?
ఎ) చెన్నై మెట్రో రైల్వే
బి) బెంగళూరు మెట్రో రైల్వే
సి) కోల్‌కత మెట్రో రైల్వే డి) ఢిల్లీ మెట్రో రైల్వే

39. 2017 జూలై 27, 28 తేదీల్లో బ్రిక్స్ దేశాల జాతీయ భద్రత సలహాదారుల సమావేశాన్ని నిర్వహించిన నగరం?
ఎ) సోచి(రష్యా) బి) ఫోర్టలెజా(బ్రెజిల్)
సి) బీజింగ్(చైనా) డి) డర్బన్(దక్షిణాఫ్రికా)

40. 'హంబంటోటా' పోర్టులో 70 శాతం వాటాను ఏ దేశానికి విక్రయిస్తూ శ్రీలంక నిర్ణయించింది?
ఎ) ఫిలిప్పీన్ బి) ఇండియా సి) జపాన్ డి) చైనా

సమాధానాలు

1) సి	7) సి	13) ఎ	20) బి	27) సి	34) సి
2) డి	8) ఎ	14) డి	21) సి	28) సి	35) ఎ
3) బి	9) డి	15) బి	22) డి	29) బి	36) బి
4) సి	10) ఎ	16) డి	23) డి	30) డి	37) బి
5) డి	11) సి	17) బి	24) బి	31) బి	38) డి
6) సి	12) డి	18) సి	25) బి	32) ఎ	39) సి
		19) బి	26) డి	33) సి	40) డి

ఉద్యోగాలు

ఇండియన్ నేవీ



కేరళ ఎజిమలాలోని ఇండియన్ నేవీ- ఎగ్జిక్యూటివ్& టెక్నికల్ బ్రాంచ్‌ల్లో షార్ట్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్స్, నేవల్ ఆర్మమెంట్ ఇన్‌స్పెక్టరేట్ కేడర్‌లో పర్మనెంట్ కమిషన్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకోసం ఇంజనీర్స్ నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టులకు సంబంధించిన కోర్సు 2018 జూన్ నుంచి ప్రారంభమవుతుంది.
ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ హైడ్రోగ్రఫీ
టెక్నికల్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ నేవల్ ఆర్కిటెక్చర్
వయసు: అభ్యర్థులు 1993 జూలై 2 నుంచి 1999 జనవరి 1 మధ్య జన్మించి ఉండాలి.
అర్హత: 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఇంటిగ్రేటెడ్ కోర్సులు పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. చివరి ఏడాది చదువుతున్నవారు కూడా అర్హులే
ఎంపిక: అకడమిక్ మెరిట్, సర్వీస్ సెలెక్షన్ బోర్డ్(ఎస్ఎస్‌బి) ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ కేంద్రాలు: బెంగళూరు/ భోపాల్/ కోయంబత్తూరు, విశాఖపట్నం
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 5 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.joinindiannavy.gov.in

జిటిబిహెచ్

న్యూఢిల్లీలోని గురు తేజ్ బహదూర్ హాస్పిటల్ (జిటిబిహెచ్)- **జూనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 176(జనరల్ వర్గానికి 90, ఎస్సీలకు 26, ఎస్టీలకు 13, ఒబిసిలకు 47 పోస్టులను కేటాయించారు)
అర్హత: ఎంబిబిఎస్ డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు ఢిల్లీ మెడికల్ కౌన్సెల్ గుర్తింపు పొంది ఉండాలి. దరఖాస్తు తేదీకి రెండేళ్ల ముందు ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన అభ్యర్థులు ఈ పోస్టులకు అనర్హులు.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: ఆగస్టు 21 నుంచి 24 వరకు
ఎంపికైన అభ్యర్థుల లిస్టు విడుదల: ఆగస్టు 19న
దరఖాస్తు ఫీజు: రూ.500
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 8
చిరునామా: Medical Director, GTB Hospital, Delhi
వెబ్‌సైట్: http://www.delhi.gov.in


రాజ్యసభ సెక్రటేరియెట్


రాజ్యసభ సెక్రటేరియెట్ - కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 115
పోస్టులు - ఖాళీలు: పార్లమెంటరీ ఇంటర్‌ప్రిటర్ (ఇంగ్లీష్ / తెలుగు 1, ఒడియా 1), అసిస్టెంట్ లెజిస్లేటివ్ / కమిటీ / ప్రోటోకాల్/ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ 20, స్టెనోగ్రాఫర్ (ఇంగ్లీష్) 11, సెక్యూరిటీ అసిస్టెంట్(గ్రేడ్ 2) 21, సెక్రటేరియెట్ అసిస్టెంట్ (ఇంగ్లీష్ 30, హిందీ 7, ఉర్దు 2), ట్రాన్స్‌లేటర్ 19, ప్రూఫ్ రీడర్ 3)
అర్హత: డిగ్రీ/ సంబంధిత విభాగంలో పీజీ పూర్తిచేసి ఉండాలి. నిమిషానికి 40 ఇంగ్లీష్/ హిందీ పదాల టైపింగ్.
వయసు: పోస్టును అనుసరించి దరఖాస్తు నాటికి 18 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.
ప్రొబెషన్: రెండేళ్లు
ఎంపిక: ప్రిలిమినరీ & మెయిన్ ఎగ్జామ్స్, స్కిల్ టెస్ట్, రాత పరీక్ష ద్వారా
ప్రిలిమినరీ ఎగ్జామ్ సెంటర్లు: హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం
దరఖాస్తు ఫీజు: రూ.300
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 18
వెబ్‌సైట్: www.rajyasabha.nic.in

What is the ratio between the speed..

QUANTITATIVE APTITUDE

Direction (1-5) Study the following line graph carefully and answer the given question.
The first line graph shows the total distance travelled by 5 different trains on Monday, while the second graph shows the corresponding time taken to cover that distance.





1. If the average speed of Train L on Monday and Tuesday is 75 km/hr, while the time of travelling is same on both the days, then find the total distance travelled by Train L on Tuesday.
(1) 290 km (2) 240 km (3) 280 km (4) 250 km
(5) None of these

2. What is the ratio between the speed of Train M and Train O on Monday ?
(1) 4 : 5 (2) 3 : 4 (3) 2 : 3 (4) 3 : 5
(5) None of these

3. The speed of the slowest Train is approximately what percent of the speed of fastest Train on Monday?
(1) 48% (2) 54% (3) 60% (4) 64%
(5) None of these

4. If the speed of Train M is decreased by 25% on Tuesday and of Train L increases by 20% on Tuesday, then speed of Train M on Tuesday is approximately what percentage of speed of Train L on Tuesday ?
(1) 62% (2) 64% (3) 68% (4) 66%
(5) None of these

5. If the distance travelled by Train O is increased by $11\frac{1}{9}$% km on Tuesday, while the time of travelling of Train O on Tuesday is 4 hrs, then find the speed of Train O on Tuesday.
(1) 72 km/hr (2) 90 km/hr
(3) 112.5 km/hr (4) 100 km/hr
(5) None of these

6. Sohan bought a Mobile and a Laptop for ₹ 78,000. He sold the Mobile at a gain of 25% and the Laptop at a loss of 15% and thereby gaining 5% on the whole transaction, then find the cost price of Mobile.
(1) ₹ 39,000 (2) ₹ 34,000 (3) ₹ 30,000
(4) ₹ 38,000 (5) None of these

7. A and B started a business with the investments in the ratio of 5 : 3 respectively. After 6 months from the start of the business, C joined them and the respective ratio between the investments of B and C is 2 : 3. If the annual profit earned by them is ₹ 12,300, what is the difference between B's share and C's share in the profit ?
(1) ₹ 900 (2) ₹ 800 (3) ₹ 600 (4) ₹ 400 (5) ₹ 700

8. A group of 30 men, working 4 hours a day can do a piece of work in 10 days. Find the number of days in which another group of 45 men working 8 hrs a day can do twice the work. Assume that 2 men of the first group do as much work in 2 hours as 4 men of the second group do in 1 hr.
(1) $6\frac{1}{3}$ days (2) $6\frac{2}{3}$ days (3) $5\frac{5}{6}$ days
(4) $3\frac{1}{6}$ days (5) None of these

9. Javed borrowed some money at the rate of 7% per annum for the first three years, 9% per annum for the next six years and 10% per annum for the period beyond nine years. If the total interest paid by him at the end of fifteen years is ₹ 4050, how much money did he borrow?(if simple interest be reckoned)
(1) ₹ 2800 (2) ₹ 3600 (3) ₹ 3000 (4) ₹ 3500
(5) None of these

10. The average marks of 100 students were found to be 40. Later on it was discovered that a score of 53 was misread as 83. Find the correct average corresponding to the correct score.
(1) 38.7 (2) 39 (3) 39.7 (4) 41
(5) None of these



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's Special

Direction (11-15) : In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.
Give Answer If
(1) $a > b$ (2) $a \geq b$
(3) $a < b$ (4) $a \leq b$
(5) $a = b$ or the relationship can't be established

11. I. $a(a+7) = 30$ II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$
12. I. $6a^2 - 32a + 42 = 0$
II. $6b^2 + 25b + 21 = 0$
13. I. $5a^{15}(a^{-12}) = 640$ II. $\frac{1}{24}b^{12} = \frac{1}{192}b^{15}$
14. I. $20a^2 - 108a + 144 = 0$
II. $25b^2 - 90b + 72 = 0$
15. I. $9a^2 + 81a + 162 = 0$
II. $7b^2 - 7b - 84 = 0$

Hints & Solutions

(1-5) :

1. (3) speed of Train L on Monday
$= \frac{245}{3.5} = 70$ km /hr
∴ speed of Train L on Tuesday
$= 2 \times 75 - 70 = 80$ km/hr
∴ Required distance travelled by Train L on tuesday
$= 80 \times 3.5 = 280$ km


2. (1) Required ratio
$= \frac{180}{2.5} : \frac{405}{4.5} = 72 : 90 = 4 : 5$

3. (2) Speed of Train L $= \frac{245}{3.5}$
$= 70$ km/hr
Speed of Train M $= \frac{180}{2.5}$
$= 72$ km/hr
Speed of Train N $= \frac{285}{5}$
$= 57$ km/hr
Speed of Train O $= \frac{405}{4.5}$
$= 90$ km/hr
Speed of Train P $= \frac{315}{3}$
$= 105$ km/hr
Required % $= \left(\frac{57}{105} \times 100\right)$%
$= 54.28\% \approx 54\%$

4. (2) Speed of Train M on Monday
$= 72$ km/hr
Speed of Train M on Tuesday
$= 72 \times \frac{75}{100} = 54$ km/hr
Speed of Train L on Monday
$= 70$ km/hr
Speed of Train L on Tuesday
$= 70 \times \frac{120}{100} = 84$ km/hr
Required% $= \left(\frac{54}{89} \times 100\right)$%
$= 64.28\% \approx 64\%$

5. (3) Distance travelled by Train O on Tuesday
$= 405 \times \frac{1000}{9 \times 100} = 450$ km
Required Speed
$= \frac{450}{4} = 112.5$ km/hr

6. (1) By Alligation method



Required ratio = 1 : 1
C.P of mobile $= \frac{78000}{2} \times 1$
= ₹ 39,000

7. (1) A : B = 5 : 3 = 10 : 6
B : C = 2 : 3 = 6 : 9
A : B : C = 10 : 6 : 9
Ratio of profit
$= 10 \times 12 : 6 \times 12 : 9 \times 6$
$= 20 : 12 : 9$
Required difference $= \frac{12300}{41} \times 3$
= ₹ 900

8. (2) Let in first group a man can do x unit in 1 hr and in second group a man can do y unit in 1 hr.
ATQ,
$x \times x \times 2 = 4 \times y \times 1$
$\Rightarrow x = y$
$2 \times 30 \times 4 \times 10 = 45 \times 8 \times d$
(Here d = days)
$d = \frac{2 \times 30 \times 4 \times 10}{45 \times 8}$
$= 6\frac{2}{3}$ day

9. (3) Let the borrowed sum be ₹ x
ATQ, $\frac{x \times 7 \times 3}{100} + \frac{x \times 9 \times 6}{100} + \frac{x \times 10 \times 6}{100}$
$= 4050$
$\Rightarrow 0.21x + 0.54x + 0.60x = 4050$
$\Rightarrow x = \frac{4050}{1.35} =$ ₹ 3,000

10. (3) Average marks of 100 students = 40
Total marks = 40 × 100 = 4000
Required correct average
$= \frac{4000 - (83 - 53)}{100} = \frac{3970}{100} = 39.7$

(11-15):

11. (3) I. $a(a+7) = 30$
$\Rightarrow a^2 + 7a - 30 = 0$
$\Rightarrow a^2 + 10a - 3a - 30 = 0$
$\Rightarrow a(a+10) - 3(a+10) = 0$
$\Rightarrow (a-3)(a+10) = 0$
$\Rightarrow a = 3, -10$
II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$
$\Rightarrow b = \frac{20}{6} = \frac{10}{3}$
Clearly, $a < b$

12. (1) I. $6a^2 - 32a + 42 = 0$
$\Rightarrow 6a^2 - 18a - 14a + 42 = 0$
$\Rightarrow 6a(a-3) - 14(a-3) = 0$
$\Rightarrow (6a-14)(a-3) = 0$
$\Rightarrow a = \frac{14}{6}, 3$
II. $6b^2 + 25b + 21 = 0$
$\Rightarrow 6b^2 + 18b + 7b + 21 = 0$
$\Rightarrow 6b(b+3) + 7(b+3) = 0$
$\Rightarrow (6b+7)(b+3) = 0$
$\Rightarrow b = \frac{-7}{6}, -3$ clearly $a > b$

13. (4) I. $5a^{15}(a^{-12}) = 640$
$\Rightarrow a^{15} \times a^{-12} = \frac{640}{5}$
$\Rightarrow a^3 = 128 \Rightarrow a = 4\sqrt{2}$
II. $\frac{1}{24}b^{12} = \frac{1}{142}b^{15}$
$\Rightarrow \frac{b^{15}}{b^{12}} = \frac{192}{24} \Rightarrow b^3 = 8$
$\Rightarrow b = +2\sqrt{2}, -2\sqrt{2}$
Clearly, $a > b$

14. (2) I. $20a^2 - 108a + 144 = 0$
$\Rightarrow 5a^2 - 27a + 36 = 0$
$\Rightarrow 5a^2 - 15a - 12a + 36 = 0$
$\Rightarrow 5a(a-3) - 12(a-3) = 0$
$\Rightarrow (5a-12)(a-3) = 0$
$\Rightarrow a = \frac{12}{5}, 3$
II. $25b^2 - 90b + 72 = 0$
$\Rightarrow 25b^2 - 60b - 30b + 72 = 0$
$\Rightarrow 5b(5b-12) - 6(5b-12) = 0$
$\Rightarrow (5b-6)(5b-12) = 0$
$\Rightarrow b = \frac{6}{5}, \frac{12}{5}$
Clearly = $a \geq b$

15. (4) I. $9a^2 + 81a + 162 = 0$
$\Rightarrow 9a^2 + 54a + 27a + 162 = 0$
$\Rightarrow 9a(a+6) + 27(a+b) = 0$
$\Rightarrow (9a+27)(a+6) = 0$
$\Rightarrow a = -\frac{27}{9}, -6 = -3, -6$
II. $7b^2 - 7b - 84 = 0$
$\Rightarrow b^2 - b - 12 = 0$
$\Rightarrow b^2 - 4b + 3b - 12 = 0$
$\Rightarrow b(b-4) + 3(b-4) = 0$
$\Rightarrow (b+3)(b-4) = 0$
$\Rightarrow b = -3, 4$
Clearly, $a \leq b$

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: పీజీ డిప్లొమా(క్లౌడ్ కంప్యూటింగ్/ ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ)
కాల వ్యవధి: 24 వారాలు
కోర్సుల ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
కోర్సు: జాబ్ ఓరియంటెడ్ అడ్వాన్స్‌డ్ డిప్లొమా
విభాగం: బిగ్ డేటా అనలిటిక్స్
కాల వ్యవధి: 16 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
విభాగాలు: ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ లెవెల్ 1/ ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్/ జావా ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్
కాల వ్యవధి: 12 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 11 నుంచి
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

కాకతీయ విశ్వవిద్యాలయం

వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయ దూరవిద్యా కేంద్రం- **డిగ్రీ కోర్సుల్లో** ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: బిఏ/ బికాం(జనరల్/ కంప్యూటర్స్)
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు డైరెక్ట్ అడ్మిషన్ ఉంటుంది. ఎటువంటి విద్యార్హత లేని అభ్యర్థులు యూనివర్సిటీ నిర్వహించే ప్రవేశ పరీక్షకు హాజరుకావాల్సి ఉంటుంది.
వయసు: 18 ఏళ్లు నిండి ఉండాలి
యూనివర్సిటీ ప్రవేశ పరీక్ష: సెప్టెంబరు 10
దరఖాస్తు ఫీజు: రూ.200
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి దగ్గరలోని స్టడీ సెంటర్‌లో సమర్పించాలి.
దరఖాస్తు చేరడానికి ఆఖరు తేదీ: సెప్టెంబరు 1
వెబ్‌సైట్: www.sdlceku.co.in

ఐఐఎఫ్‌టి

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (ఐఐఎఫ్‌టి)- ఎంబిఏ (ఇంటర్నేషనల్ బిజినెస్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: రెండేళ్లు
క్యాంపస్‌లు: న్యూఢిల్లీ, కోల్‌కతా, కాకినాడ (ఆంధ్రప్రదేశ్)
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో మూడేళ్ల డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. ఆఖరు ఏడాది చదువుతున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
ఎంపిక: రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, రైటింగ్ స్కిల్ అసెస్‌మెంట్, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. విదేశీ అభ్యర్థులకు జిమ్యాట్ స్కోరు, ఇంటర్వ్యూ ద్వారా ప్రవేశం కల్పిస్తారు.
రాత పరీక్ష: నవంబరు 26న
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
విదేశీ విద్యార్థులు జిమ్యాట్ స్కోరు సబ్మిట్ చేసేందుకు ఆఖరు తేదీ: ఫిబ్రవరి 15
వెబ్‌సైట్: www.iift.edu

ఉద్యోగాలు

ఎన్ఐఇపిఐడి

నెల్లూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ద ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటెలెక్చ్యువల్ డిజెబిలిటీస్(ఎన్ఐఇపిఐడి)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ ప్రొఫెసర్స్(మెడికల్ పిఎంఆర్/ స్పెషల్ ఎడ్యుకేషన్), ప్రోస్థటిస్ట్& ఆర్థోటిస్ట్, ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్, అకౌంటెంట్, ఓరియంటేషన్& మొబైల్ ఇన్‌స్ట్రక్టర్
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.niepid.nic.in

పంచాయతీకి 363 ఇళ్లు అవసరం : ఎంపీడీవో

కొడవలూరు: స్థానిక పంచాయతీ కార్యాలయంలో బుధవారం గ్రామసభ జరిగింది.ఈ గ్రామ సభలో ఎంపీడీవో వసుంధర పాల్గొని మాట్లాడుతూ పేదలకు పక్కా గృహాల అవసరం నిమిత్తం సర్వే చేయగా పంచాయతీలో 363 ఇళ్లు పేదలకు అవసరమని గ్రామసభలో తీర్మానించినట్లు తెలిపారు. మండలంలోని గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నరసయ్య, సర్పంచు వెంకటాద్రి, తదితరులు పాల్గొన్నారు.

ఆది నుంచి వివాదాస్పదమే..!

- పంచాయతీ కార్యదర్శి అవతారమెత్తిన శానిటరీ ఇన్‌స్పెక్టర్
- అడ్డంకుల్ని అధిగమిస్తూనే వక్రమార్గాన పయనం
- ఏసీబీకి చిక్కడంతో అక్రమాలకు చెక్

కోవూరు: అక్రమాలకు మారుపేరుగా నిలిచిన కోవూరు పంచాయతీ కార్యాలయంలో ఏసీబీ అధికారులు మంగళవారం ఇన్‌చార్జి కార్యదర్శి మురళీమోహన్‌ను అదుపులోకి తీసుకోవడంతో పౌర సేవలు పొందేవారు ఊపిరి తీసుకొన్నారు. అవినీతి నిరోధకశాఖాధికారులకు పట్టుబడేంత వరకు చక్రం తిప్పిన మురళీమోహన్ అంచలంచెలుగా అక్రమంగానే ఎదిగారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా కోవూరు పంచాయతీ కార్యాలయంలో అడుగుపెట్టిన ఆయన అధికార, అనధికార వర్గాల మన్నల్ని పొందుతూ పంచాయతీ కార్యదర్శి స్థాయికి ఎదిగారు. ఏ1 పంచాయతీ కార్యదర్శి బాధ్యత వహించాల్సిన కార్యాలయంలో ఆయన చట్టవిరుద్ధంగా బాధ్యతల్ని నిర్వహించారని ఆరోపణలున్నాయి. అధికార వర్గ అండదండలతో ఏ1 పంచాయతీ కార్యదర్శి కాకపోయినప్పటికీ ఐదేళ్లగా కొనసాగారు. ఓ ప్రజాప్రతినిధికి అనుంగు శిష్యుడిగా మారి కార్యాలయాన్నే సొంత కేంద్రంగా తీర్చిదిద్దుకొన్నారు. పంచాయతీరాజ్ శాఖాధికారులు సైతం ఆయనపై చర్య తీసుకునేందుకు ససేమిరా అనేవారు. అనేక పర్యాయాలు జిల్లా పంచాయతీ రాజ్ అధికారి డీఎల్‌పీవోను విచారణాధికారిగా నియమించి వివరాలు రాబట్టారు. అన్ని విచారణల్ని ఆయన తనదైన శైలిలో తనకు అనుకూలంగా మార్చుకొనేవాడు. పంచాయతీ కార్యదర్శిగా వివాదాల్ని మూటకట్టుకొంటూనే పడుగుపాడుకు బదిలీ అయ్యారు. పడుగుపాడు పంచాయతీలో బాధ్యతలు చేపట్టినప్పటికీ ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శిగా కోవూరులో తన వ్యవహారాల్ని చక్కదిద్దుకొంటూ ఏసీబీకి అడ్డంగా దొరికిపోయాడు.

నిబంధనల్ని తోసిరాజని...

పంచాయతీ పరిధిలో నిబంధనల్ని తోసిరాజని లే అవుట్ల ఏర్పాటుకు పంచాయతీ కార్యదర్శి మురళీమోహన్ అనుమతినిచ్చారు. అక్రమ లే అవుట్ల నుంచి భారీ స్థాయిలో లంచం వసూలు చేసి వాటిపై చర్య తీసుకోకపోవడం గమనార్హం. కోవూరు, పడుగుపాడు గ్రామాల సరిహద్దులోని వ్యవసాయభూముల్ని వ్యవసాయేతర పనులకు వినియోగించేందుకు పంచాయతీ అనుమతి తప్పనిసరి. అలాంటి వ్యాపారుల నుంచి భారీ మొత్తాలు వసూలుచేసి అనుమతి లేకుండానే భవనాల నిర్మాణానికి అవకాశం కల్పించారు. బ్యాంకు ఆర్థిక సహాయం కోసం ఎదురుచూసే వ్యక్తులు పంచాయతీ అనుమతి కోసం భారీ మొత్తంలోనే నగదును ఆయనకు సమర్పించుకొన్నారు. ఈ క్రమంలోనే ఏసీబీ అధికారులకు చిక్కడం గమనార్హం. ఓ అక్రమ లే అవుట్ వ్యాపారస్థునికి అనుకూలంగా రోడ్డు మార్జిన్‌లోని దళితుల కుటుంబాల్ని సైతం ఆయన తొలగించారని పంచాయతీరాజ్ అధికారులకు ఫిర్యాదు అందింది. దీంతో ఆయన సాగించిన వ్యవహారాలపై ఆంధ్రజ్యోతిలో కథనాలు వెలువడ్డాయి. ఓ ప్రజాప్రతినిధి దత్త పుత్రునిగా కోవూరులో నిరంకుశంగా ప్రవర్తిస్తున్నాడనీ ఆరోపణలు వెల్లువెత్తాయి.


మురళీమోహన్

పంచాయతీ సభ్యుల్లో వర్గాల్ని ఆయనే పెంచి పోషించారని పలువురు చెబుతున్నారు. పంచాయతీ సర్పంచు కూట్ల ఉమ తన సంతకాల్ని ఫోర్జరీ చేసి నగదు డ్రా చేశారని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం గమనార్హం. కోవూరు పంచాయతీ వ్యవహారాల్లో మురళీమోహన్ అన్నీ తానై వ్యవహరించేవాడు. పలు పనులు ఆయనే కాంట్రాక్టర్‌గా నిర్వహించేవాడు. వార్డు సభ్యులకు కొన్ని పనుల్ని పంచిపెట్టేవాడు. అదేమనీ ఎవరైనా ప్రశ్నిస్తే అధికార పక్షం తనదంటూ దీటుగా సమాధానం చెప్పేవాడు. జనన ధ్రువీకరణ పత్రాల నుంచి కోర్టు జామీను పత్రాల వరకు ఇచ్చేందుకు ఓ రేటును నిర్ణయించేశారు. ఇక్కడ పనిచేసే ఉద్యోగులకు సర్టిఫికెట్ చెల్లించాల్సిన లంచం మొత్తాన్ని చెల్లిస్తే పని వెంటనే పూర్తయ్యేది. ఏసీబీ అధికారుల ద్వారా పొందిన నగదు కూడా బాధితుడు ఇక్కడ పనిచేసే ఓ మహిళా ఉద్యోగికే మొదట ఇచ్చారనీ తెలిసింది.

అవినీతికి అడ్డాగా కార్యాలయం

మురళీమోహన్ బాధ్యతల్ని చేపట్టినప్పటి నుంచి కోవూరు పంచాయతీ కార్యాలయం అవినీతికి అడ్డాగా మారిపోయింది. తనకు నచ్చిన వారిని ఆయన పారితోషక ఉద్యోగులుగా నియమించుకొన్నారు. వారికి ఇవ్వాల్సిన ప్రాధాన్యతను మించి పనుల్ని అప్పగించేవారు. అక్రమ లావాదేవీలన్నీ వారే చేపట్టేవారు. ఇంటి పన్ను వసూళ్ల నుంచి బిల్డింగ్ అప్రూవల్ ప్లాన్‌ల కోసం దరఖాస్తు చేసే వ్యక్తుల నుంచి వేలాది రూపాయలు గుంజేవారు. ఇక్కడ పనిచేసే ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శి వ్యవహారాలపై పత్రికల్లో రాసేందుకు వీలుకాని భాషలో కరపత్రాలు సైతం వెలువడ్డాయి.

ఏసీబీ దాడితో అక్రమాల వెలుగు

ఆంధ్రజ్యోతి దినపత్రికలో పంచాయతీ కార్యదర్శి మురళీమోహన్ అక్రమాలపై పలుసార్లు కథనాలు వెలువడ్డాయి. మొదటి నుంచి ఆయన అక్రమాల పర్వాన్ని పాఠకులకు వివరించింది. తాజాగా ఏసీబీ అధికారుల దాడితో మరోసారి అక్రమం వెలుగు చూసింది. పంచాయతీ కార్యాలయానికి పలు పనుల కోసం వెళ్ళే వ్యక్తులు లంచాలపర్వం ముగిసిందంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

కాకుల్ని కొట్టి గద్దలకు..

పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ అక్రమార్జన ద్వారా పొందిన నగదును కాకుల్ని కొట్టి గద్దలకు పంచిన చందంగా ఉన్నతాధికారులకు పంచిపెట్టారని విమర్శ ఉంది. ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించాలంటే అధికారులు మొదటగా ఆయననే సంప్రదిస్తారు. కార్యక్రమాన్ని ఆర్భాటంగా ఏర్పాటుచేయమని కోరుతారు. దీంతో ఆయన తనకు అవకాశం కల్పించారని చెబుతూ భారీ స్థాయిలో ఖర్చు పెట్టేవాడు. నియోజకవర్గ స్థాయి సభలు, సమావేశాలకు తానే ఖర్చు మొత్తాన్ని భరించేవాడు.

కోదండరామస్వామి ఆలయానికి శంకుస్థాపన


శంకుస్థాపన కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు

ఇందుకూరుపేట : మైపాడు సంగం గిరిజన కాలనీలో కోదండరామస్వామి ఆలయానికి బుధవారం శంకుస్థాపన జరిగింది. టీటీడీ నిధులతో సమరత సేవా సంఘం ఈ ఆలయాన్ని నిర్మిస్తున్నారు. ఆలయ నిర్వాహకుడు కోడూరు సత్యం, బూదూరు కేశవరాం ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చకులు, వేద మంత్రాల నడుమ విశేష పూజలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. భాను కిరణ్, శశి రెడ్డి, గ్రామ పెద్దలు, టీటీడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈ-పాస్ విధానం పరిశీలన


ఈ-పాస్ పరికరాన్ని పరిశీలిస్తున్న మారుతీదేవి

ఇందుకూరుపేట : ఇందుకూరుపేట కో ఆపరేటివ్ రూరల్ బ్యాంకులో బయోమెట్రిక్ విధానంతో జరుగుతున్న ఎరువుల పంపిణీ కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ఉప సంచాలకురాలు మారుతిదేవి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బయోమెట్రిక్ విధానం వలన రైతులు ఎలాంటి అవకతవకలు లేకుండా ఎరువులు పొందవచ్చునని ఇప్పటికే డీలర్లకు అవగాహనతో పాటు యంత్రాలను కూడా సరఫరా చేశామన్నారు. ప్రతి ఒక్క రైతు ఈ పాస్ విధానంలో తమ ఆధార్‌ను నమోదు చేసుకోవాలని అప్పుడు మాత్రమే ఎరువులు పొందవచ్చునని తెలియజేశారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

బుచ్చిరెడ్డిపాళెంరూరల్ : జొన్నవాడ రీచ్‌నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఓ ట్రాక్టర్‌ను బుధవారం బుచ్చి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జొన్నవాడ రీచ్‌నుంచి కలిగిరికి చెందిన ఓ ట్రాక్టర్ ద్వారా ఇసుక తరలిస్తుండగా స్థానికులు వీఆర్వోకు సమాచారం అందించారు. ఈమేరకు ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీసులకు అప్పగించినట్లు తెలిసింది.

ముర్రిపాలు ఎంతో శ్రేష్ఠం : సీడీపీవో

కోవూరు: పుట్టిన వెంటనే బిడ్డలకు ముర్రిపాలు తాగించడం ఎంతో శ్రేష్ఠమని సీడీపీవో నాగమల్లేశ్వరి అన్నారు. నేతాజీనగర్‌లో బుధవారం తల్లిపాల వారోత్సవంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ జైనకుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

ఇందుకూరుపేట : తల్లిపాలు చిన్నారులకు అమృతంతో సమానమైందని ఐసీడీఎస్ శారదాదేవి పేర్కొన్నారు. లేబూరులో బుధవారం తల్లిపాల దినోత్సవాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా గర్భిణీలకు సీమంత కార్యక్రమం నిర్వహించారు. బాలింతలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. అనంతరం జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ చిన్నారులకు తల్లిపాల కన్నా శ్రేష్ఠమైనది మరేదీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సునీలత, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


కోవూరులో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

కాలుష్య తనిఖీ కేంద్రం ప్రారంభం



పొల్యూషన్ చెకింగ్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న శివరామప్రసాద్

కోవూరు: జాతీయ రహదారి పక్కన ఆర్‌కె పెట్రోలు బంకు ఆధ్వర్యంలో పొల్యూషన్ చెకింగ్ కేంద్రాన్ని బుధవారం డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ శివరామప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో హెచ్‌పీ డీజీఎం శ్రీనివాస్ , సీనియర్ రీజనల్ మేనేజర్ ఎం.ఎన్.శ్రీనివాస్, పెట్రోలు బంకు అధినేతలు రవికుమార్‌చౌదరి, సురేష్‌చౌదరి, పడుగుపాడు, కోవూరు మాజీ సర్పంచులురామిరెడ్డి మల్లికార్జునరెడ్డి, శివుని నరసింహులురెడ్డి పాల్గొన్నారు.

పొలాలు పరిశీలించిన వ్యవసాయాధికారి

ఇందుకూరుపేట : మండలంలో వరి సాగు ముమ్మరంగా సాగుతుండని చీడ, పీడలు అంటకుండా రైతాంగం జాగ్రత్త వహించాలని వ్యవసాయాధికారి దేవ ప్రసాద్ సూచించారు. జంగం దొరువు, సోమరాజుపల్లి గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారుమళ్ల తొలి దశలో ఎరువులు ఎంత తక్కువ వాడితే రైతులకు అంత మేలని ఆయన వివరించారు. రైతాంగం ప్రకృతి సేద్యంపైనే ఎక్కువ దృష్టి పెట్టాలని అప్పుడే నాణ్యతగల పంటతోపాటు దిగుబడి స్థాయి కూడా పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారులు మాధవి, తిరుమలరావు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పేదల పక్షాన నిలిచిన తిరకాల : జక్కా



రమణయ్య సంతాపసభలో మాట్లాడుతున్న జక్కా

కొడవలూరు: సీపీఎం సీనియర్ నాయకుడు తిరకాల రమణయ్య(80) తుదిశ్వాస వరకు పేదల పక్షాన రాజీలేని పోరాటం చేశాడని ఆ పార్టీ జిల్లా నాయకులు జక్కా వెంకయ్య అన్నారు.మండలంలోని యల్లాయపాళెం గ్రామ పంచాయతీ పరిధిలోని రామాపురంలో తిరకాల రమణయ్యకు బుధవారం సంతాప సభ జరిగింది. ఈ సంతాప సభలో జక్కా వెంకయ్య పాల్గొని మాట్లాడుతూ సీపీఎంకి రమణయ్య లేని లోటు తీర్చలేనిదని అన్నారు. రామాపురంలో మిగులు బంజర భూములు సాధించడంలో కీలకపాత్ర పోషించి పార్టీకి వన్నె తెచ్చారన్నారు. ఈ సంతాప సభకు సీపీఎం జిల్లా నాయకులు చంద్రా రాజగోపాల్, రామ్మోహన్, జొన్నలగడ్డ వెంకమరాజు, మస్తానయ్య, గోనె దయాకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి నుంచి గ్రామసభలు

ఉదయగిరి: మండలంలో గురువారం నుంచి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వీరాస్వామి బుధవారం తెలిపారు. గురువారం జీ.చెర్లోపల్లి, అర్లప డియ, 4న కృష్ణంపల్లి, జీ.చెరువుపల్లి, వెంగళరావునగర్, 5న అప్పసముద్రం, బండగానిపల్లి, కొండాయపాళెం, 8న నేలటూరు, జీ.అయ్యవారిపల్లి, దాసరిపల్లి, 9న తిరుమలా పురం, శకునాలపల్లి, ఉదయగిరి, 10న పుల్లాయపల్లి, గండిపాళెం, గన్నేపల్లి, ఉదయగిరి పంచాయతీల్లో గ్రామ సభలుంటాయన్నారు. తహసీల్దారు టి.వెంకటసునీల్, ఏవో షేక్ జహీర్ పాల్గొంటారని వివరించారు

రేషన్ కష్టాలు తీర్చాలని వినతి

ఉదయగిరి రూరల్: గ్రామంలో రేషన్ షాపు ఏర్పాటు చేసి తమ సమస్యలు పరిష్కరించాలని గుడినరవ గ్రామస్థులు అధికారులను కోరుతున్నారు. తమ గ్రామంలో రేషన్ షాపు లేకపోవడంతో ప్రతి నెల సున్నంవారి చింతలకు వెళ్లి సరుకులు తెచ్చుకోవాల్సి వస్తోందని చెబుతున్నారు. పనులు వదులుకుని అక్కడికి వెళ్లినా సిగ్నల్ లేక ఈ పాస్ యంత్రం పనిచేయకపోవడం, వేలిముద్ర పడకపోవడం వంటి సమస్యలతో వట్టిచేతులతో గ్రామానికి రావాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరుకులపై ప్రభుత్వ ఇస్తున్న సబ్సిడీ కన్నా, రేషన్ షాపునకు వెళ్లేందుకు అయ్యే చార్జీలే ఎక్కువగా వుంటున్నాయని, గ్రామంలో రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ఉదయగిరిలో వర్షం

ఉదయగిరి రూరల్: ఉదయగిరి ప్రాంతంలో బుధవారం తెల్లవారుజామున ఓ మోస్తరు వర్షం కురిసింది. సాగులో ప్రొద్దుతిరుగుడు, సజ్జ, పత్తి, వేరుశనగ, మొక్కజొన్న తదితర పంటలకు ఊరట చేకూరింది. కంది, మినుము, పెసర పంటలు సాగు చేసుకొనేందుకు రైతులు సిద్ధమవుతున్నారు.

రెవెన్యూ కార్యాలయం ఖాళీ!

- వీఆర్వోల సస్పెన్షన్‌తో స్తంభించిన కార్యకలాపాలు

ఉదయగిరి రూరల్: పసుపు కుంభకోణంతో సంబంధం వుందన్న ఆరోపణలతో ఒకేసారి పది మంది వీఆర్వోలపై సస్పెన్షన్ వేటు పడడంతో తహసీల్దారు కార్యాలయాలు బోసిపోయాయి. వీఆర్వోలు లేకపోవడంతో సమస్యలు పరిష్కరించాలంటూ ప్రజలెవరూ కార్యాలయాలకు రావడం లేదు.

పసుపు పంట సాగు చేయని రైతులు సాగు చేసినట్టు నకిలీ ధ్రువీకరణ పత్రాలు ఇచ్చారని తేలడంతో ఉదయగిరి, సీతారామపురం మండల తహసీల్దారు కార్యాలయాల పరిధిలోని పది మంది వీఆర్వోలు సస్పెన్షన్‌కు గురయ్యారు.

ఉదయగిరి మండలంలో ఏ.రవిచంద్రబాబు, బి.కేశవరావు, జీ.దయానందం, కె.నాగరాజు, షేక్ ఖాజావలిలు సస్పెండ్ కాగా ఉదయగిరి వీఆర్వో లక్ష్మీనారాయణ ఒక్కరే మిగిలారు. సీతారామపురం మండలంలో బి.వెంకటేశ్వర్లు, బి.బాబురావు, షేక్ ఖాజామొహిద్దీన్, డి.రాజశేఖర్‌రెడ్డి, ఏ.వెంకటరత్నంలు సస్పెండ్ కాగా సింగారెడ్డిపల్లి క్లస్టర్ వీఆర్వో పాజిహా ఒక్కరే మిగిలారు. దీంతో ఆయా తహసీల్దారు కార్యాలయాల్లోని వీఆర్వో కార్యాలయాలకు సైతం తాళాలు వేసి ఉన్నాయి.

స్తంభించిన కార్యకలాపాలు

విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలన్నా, రైతులకు అడంగల్, 1బీ ఇవ్వాలన్నా వీఆర్వోల సంతకాలు లేనిదే ఉన్నతాధికారులు మంజూరు చేయలేని పరిస్థితి. ఇటీవల జిల్లాలో రెవెన్యూ రికార్డులను క్రమబద్ధీకరణ పనులు చేస్తున్నారు ఈ రికార్డుల పనిని త్వరితగతిన పూర్తి చేయాలంటూ జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ మండలాల్లో పర్యటించి వీఆర్వోలకు సూచనలిచ్చారు. ఇలాంటి తరుణంలో వారు సస్పెండ్ కావడంతో తహసీల్దారు కార్యాలయాల్లో ఏ పని ముందుకు సాగక అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. మరో వైపు విద్యార్థులు, రైతులు ధ్రువీకరణ పత్రాలు ఎలా పొందాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఎవరికైనా ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగిద్దామంటే ఒకేసారి ఇంతమంది సస్పెండ్ కావడంతో ఎవరికి బాధ్యతలు అప్పగించాలో అధికారులకు సైతం అర్థం కావడంలేదు. మంగళవారం కొంతమంది వీఆర్వోలు జిల్లా కలెక్టర్‌ను కలిసి తమ గోడు వెళ్లబోసుకునేందుకు వెళ్లినట్లు సమాచారం. ఏదిఏమైనా ఒకేసారి ఇంతమంది వీఆర్వోలు సస్పెండ్ కావడం రాష్ట్రంలో ఎక్కడా లేదని పలువురు చర్చించుకుంటున్నారు.



వెలవెలబోతున్న ఉదయగిరి తహసీల్దారు కార్యాలయం (ఇన్‌సెట్) తెరుచుకోని వీఆర్వోల గది

• ఇంటర్వ్యూ



గ్రామసభల్లో అనర్హుల తొలగింపు

వీరాస్వామి, ఎంపీడీవో

?. మండలంలో గ్రామసభలు ప్రారంభించారా

!. మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నాం.

?. గ్రామసభల్లో ఏఏ అంశాలు చర్చిస్తారు

!. పల్స్ సర్వే ఆధారంగా తయారు చేసిన జాబితాను గ్రామసభల్లో చదివి, అభ్యంతరాలు వ్యక్తమైతే, పునర్విచారణ చేయిస్తాం. అవసరమైన చర్యలు తీసుకుంటాం

?. ఎవరెవరిని జాబితా నుంచి తొలగిస్తారు.

!. 2, 3, 4 చక్రాల వాహనాలు, రూ.50 వేల కిసాన్ క్రెడిట్ కార్డులున్నవారు, ప్రభుత్వ ఉద్యోగులు, నెలకు రూ.10 వేలకు పైగా ఆదాయం వచ్చేవారు, ఇన్‌కంట్యాక్స్ కట్టేవారు, ల్యాండ్‌లైన్ ఫోన్ కలిగి ఉన్న వారు తదితర 13 అంశాల పరిధిలో ఉన్నవారిని అర్హుల జాబితా నుంచి తొలగిస్తాం.

- ఉదయగిరి

ఉపాధి సిబ్బంది సమ్మె బాట

ఉదయగిరి రూరల్: పనిభారంతోపాటు ఉపాధి లక్ష్యాలు అధిగమించాలని ఉన్నతాధికారులు వత్తిడి తీసుకొస్తుండడం, ఇతరత్రా సమస్యల కారణంగా బుధవారం జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ పథకం సిబ్బంది సమ్మె చేస్తున్నారు. ఉదయగిరి కార్యాలయ సిబ్బంది కూడా సమ్మెలో పాల్గొనడంతో బుధవారం కార్యాలయం తలుపులు తెరుచుకోలేదు. దీంతో కార్యాలయానికి పలు సమస్యలపై వారు ఇబ్బందులు పడ్డారు.

ప్రధానోపాధ్యాయుల బదిలీ

ఉదయగిరి రూరల్: మండల పరిధిలోని గండిపాళెం, కృష్ణంపల్లి ఉన్నత పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు జయభారతమ్మ, శ్రీనివాసులు మంగళవారం జరిగిన కౌన్సిలింగ్ బదిలీ అయ్యారు. జయభారతమ్మ దుత్తలూరు, శ్రీనివాసులు చుంచులూరు ఉన్నత పాఠశాలలకు బదిలీ అయినట్లు తెలిసింది.

శంకవరంలో పొలం పిలుస్తోంది



రైతులకు సూచనలిస్తున్న ఏవో సుబ్రహ్మణ్యం

వింజమూరు: మండల పరిధిలోని శంకవరం, చవటపల్లి గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో ఐ.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రస్తుతం రైతులకు అవసరమైన విత్తనాలు బయోమెట్రిక్ ద్వారా, ఎరువులు డీబీటీ ద్వారా అందచేస్తామన్నారు. మంగళవారం రాత్రి సుమారు 48.8 ఎంఎం వర్షపాతం నమోదైందని, కంది వేసుకొనే రైతులకు అనుకూలమన్నారు. అవసరమైన కంది విత్తనాలను తీసుకెళ్లాలన్నారు. అలాగే రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో టి.మునెమ్మ, ఎంపీఈవోలు, రైతులు తదితరులున్నారు.

కార్యాలయానికి చేరిన యూనిఫాం

వింజమూరు: అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలకు పంపిణీ చేయాల్సిన యూనిఫాం దుస్తులు స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయానికి చేరాయని సీడీపీవో విజయలక్ష్మి బుధవారం తెలిపారు. ప్రాజెక్టు పరిధిలో 200 మెయిన్, 36 మినీ అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. ఒక్కొక్కరికి రెండేసి జతల చొప్పున అందచేస్తామన్నారు. పంపిణీ తేదీని త్వరలో ప్రకటిస్తామని ఆమె తెలిపారు.

అమ్మపాలు బిడ్డకు అమృతం

ఉదయగిరి రూరల్: తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్ఠమని హెల్త్ విజిటర్ శ్రీదేవి పేర్కొన్నారు. ఆమె బుధవారం మండల పరిధిలోని కుర్రపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లులు, గర్భిణులకు అవగాహన కల్పించారు. పుట్టిన అరగంటలోపు బిడ్డకు ముర్రుపాలు తాగిస్తే వ్యాధినిరోధక టీకాతో సమానమన్నారు. కేంద్రాల్లో అందించే పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనివ్వాలన్నారు. అనంతరం సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గొల్లపల్లి ఏలిషా, అంగన్‌వాడీ కార్యకర్తలు దివానపు అనసూయ, ఉపాధ్యాయినీ సుభాషిణి, తదితరులున్నారు.

వింజమూరు: చాకలకొండ మెయిన్ కేంద్రంలో సూపర్‌వైజర్ కేశవనారాయణమ్మ, కార్యకర్తలు జీ.ధనమ్మ, టి.ధనమ్మ తల్లిపాల విశిష్టతను వివరించారు. గర్భిణులకు సీమంతం నిర్వహించారు.



ఉదయగిరిలో తల్లులకు అవగాహన కల్పిస్తున్న శ్రీదేవి

సీతారామపురం: సీతారామపురంలోని ఎస్సీ కాలనీ, తురకపాలెం అంగన్‌వాడీ కేంద్రాల్లో అంగన్‌వాడీ కార్యకర్తలు నిఖిత, కరీమున్నీసా మహిళలకు అవగాహన కల్పించారు.

ఎస్సీ వర్గీకరణ సాధనకు విద్యార్థుల దీక్ష

ఉదయగిరి: స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట బుధవారం మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఎస్‌ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు సిసింద్రీ మాట్లాడుతూ పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. నిరంతర పోరాటాలతోనే ఎస్సీ వర్గీకరణ సాధిస్తామన్నారు. తమ సమస్యను పరిష్కరించకపోతే దీక్షలు కొనసాగుతాయన్నారు. ఎంఎస్‌ఎఫ్ నాయకులు బకీరు కిరణ్‌కుమార్, హజరత్తయ్య, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఉదయగిరిలో నిరసన దీక్ష చేస్తున్న ఎంఎస్‌ఎఫ్ నేతలు

ఎమ్మార్పీఎస్ దీక్షకు ఎంపీపీ మద్దతు

వింజమూరు: ఎమ్మార్పీఎస్ దీక్షలకు ఎంపీపీ గణపం కృష్ణకిరణ్‌రెడ్డి మద్దతు ప్రకటించారు. బుధవారం శిబిరం వద్దకు చేరుకున్న ఆయన మాట్లాడుతూచంద్రబాబు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చిన తరువాత మర్చిపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.విజయకుమార్‌రెడ్డి, ఎం.లక్ష్మీప్రసాద్‌రెడ్డి, జీ.రమణారెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్, మురళి, కొండస్వామి, నరసింహులు, చినమాలకొండయ్య, బాబు, ఎం.మాల్యాద్రి తదితరులున్నారు.

సోషల్ ఆడిట్‌కు సహకరించండి

సీతారామపురం: మండలంలో గురువారం నుంచి జరిగే సోషల్ ఆడిట్‌కు ప్రజలు సహకరించాలని జడ్పీటీసీ సభ్యురాలు కలివెల జ్యోతి కోరారు. ఆమె బుధవారం స్థానిక ఎమ్మార్సీ భవనంలో కోఆర్డినేటర్లతో నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. గ్రామాల్లో లిఖితపూర్వక ఫిర్యాదులు స్వీకరించి వాటి మీద దర్యాప్తు చేపట్టాలన్నారు. పనుల వద్ద తనిఖీలు పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అనంతరం ఎంపీడీవో కిరణ్‌కుమార్ మాట్లాడుతూ సోషల్ ఆడిట్ సజావుగా సాగేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో నాగరాజు, ఈసీ సురేష్, ఎస్‌ఆర్పీలు, డీఆర్పీలు, వీపీవోలు, ఉపాధి సిబ్బంది తదితరులున్నారు.

పక్కా గృహాల మంజూరుకు

అర్హులను గుర్తించాలి

సీతారామపురం: పక్కాగృహాల మంజూరులో అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని ఎంపీడీవో కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. ఆయన బుధవారం స్థానిక కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఎన్టీఆర్ హౌసింగ్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద మండలంలో 994 పేర్లు జాబితా రూపొందించారని, వీరిలో అర్హులైన వారిని ఈనెల 10వ తేదీ వరకు జరిగే గ్రామసభల్లో విధిగా గుర్తించాలన్నారు. ఇందుకోసం తహసీల్దారు, ఎంపీడీవో, వ్యవసాయాధికారులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ రంగారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు సుధాకర్, శ్రీనివాసులు, సికిందర్, శీనయ్య తదితరులు పాల్గొన్నారు

ఏఎస్‌వో నియామకం

సీతారామపురం: మండల ఏఎస్‌వోగా పసుపులేటి సతీష్‌కుమార్ నియమితులయ్యారు. ఈయన కలిగిరి మండలం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. గతంలో ఇక్కడ పని చేస్తున్న ఏఎస్‌వో వెంకటేశ్వర్లు మనుబోలుకు బదిలీ అయిన సంగతి తెలిసిందే. ఈ మేరకు నూతన సతీష్‌కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 9


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రియతములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. సన్నిహితుల నుంచి మెయిల్స్, సందేశాలు అందుకుంటారు. పొదుపు పథకాలు, పెట్టుబడులకు ప్రణాళికలు రూపొందిస్తారు. విద్యార్థులకు శుభప్రదం.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఆర్థిక విషయాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. గతించిన వ్యక్తులను స్మరించుకుంటారు. కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతారు. రియల్ ఎస్టేట్ రంగాల వారికి అనుకూలం.


మిథునరాశి:(మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. వేడుకల్లో పాల్గొంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు ఫలిస్తాయి. కొత్త స్నేహాలు, పరిచయాలు ఆనందం కలిగిస్తాయి.


కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పరిశ్రమలు, వ్యవసాయరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆస్పత్రులు, హోటల్, ఔషధ రంగా వారు లాభాలు ఆర్జిస్తారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం లభిస్తుంది.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): ప్రేమానుబంధాలు బలపడతాయి. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. చిన్నారుల విద్యా విషయాలపై దృష్టి సారిస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. సాంకేతిక కోర్సుల్లో చేరే వారికి అనుకూల సమయం.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): నిత్యావసరాలు, నిర్మాణం, రియల్ ఎస్టేట్ రంగాల వారికి ప్రోత్సహకరం. కుటుంబ వ్యవహారాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. సంస్మరణల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఇల్లు సందడిగా ఉంటుంది.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రియతములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. పెట్టుబడులకు సంబంధించి కీలక సమాచారం సేకరిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, ఉద్యోగాల్లో ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. అదనపు సౌకర్యాలు అందుకుంటారు. ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లకు అవకాశం ఉంది. శ్రమకు తగిన ప్రతిఫలం అందుకుంటారు.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): లక్ష్య సాధన కోసం కొత్త పథకాలు రూపొందిస్తారు. సమావేశాలు, బృందకార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ఉన్నత విద్యా విషయాల్లో ఒక నిర్ణయానికి వస్తారు. వేడుకల్లో పాల్గొంటారు.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల కోసం అవరసరమైన నిధులు సర్దుబాటవుతాయి. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్నేహానుబంధాలు బలపడతాయి. బంధుమిత్రులతో వేడుకల్లో ఉల్లాసంగా గడుపుతారు. పెట్టుబడులు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు.


మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వైద్యం, హోటల్, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారికి ప్రోత్సాహకరం. ఆరోగ్యం మెరుగుపడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

జీఎస్‌టీ బిల్లింగ్ మిషన్ విడుదల

నెల్లూరు (సాంస్కృతికం) : జీఎస్‌టీ చట్టం ప్రకారం వస్తువులు, సేవలకు సంబంధించిన అమ్మకాలు, కొనుగోళ్లకు వ్యాపారుల సౌకర్యార్థం రూపొందించిన ఈజీ బిల్ డీఆర్ -1 ను వాణిజ్య పన్నుల శాఖ సంయుక్త కమిషనర్ ఎస్.ఈ.కృష్ణమోహన్‌రెడ్డి విడుదల చేశారు. హోటల్ యష్‌పార్క్‌లో బుధవారం సాయంత్రం అమ్మునూరు టెక్నాలజీస్, వెప్ డిజిటల్ సర్వీసెస్ లిమిటెడ్ ఫ్రాంచైన్ అధినేత చరణ్ ఆధ్వర్యంలో వివిధ వ్యాపార వర్గాలకు చెందిన డీలర్లకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 34 డిజిటల్ కంపెనీలు జీఎస్‌టీ చట్టం ప్రకారం బిల్లులు, వే బిల్లులు, రిటర్న్స్ వంటివి సమర్పించడంలో వ్యాపారులకు సాంకేతిక సహాయం అందిస్తాయని తెలిపారు. అందులో భాగంగా వెప్ డిజిటల్ సర్వీసెస్ లిమిటెడ్ కంపెనీ, సాంకేతిక సహాయంతోపాటు జీఎస్‌టీ బిల్లింగ్ మిషన్‌ను కూడా రూపొందించిందన్నారు. ఈ మిషన్ల వల్ల వ్యాపారులకు కొనుగోళ్లు, అమ్మకాలల్లో సమస్యలు తొలగి రిటర్న్స్ దాఖలు చేసేందుకు సులభంగా ఉంటుందని వివరించారు. చార్టెడ్ అకౌంటెంట్ కోట సునీల్‌కుమార్, ఆంధ్రప్రదేశ్ సేల్స్ టాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కె.వి.ఎస్.కృష్ణమోహన్ మాట్లాడుతూ జీఎస్‌టీ సమస్యల పరిష్కారం కోసం వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయంలో 24/7 సేవా కేంద్రాలను ఏర్పాటు చేశారని తెలియజేశారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సింహపురి హార్డ్‌వేర్ అండ్ పెయింట్స్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షుడు కోట గురుబ్రహ్మం, ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొట్టే రామ్మూర్తి మాట్లాడుతూ జీఎస్‌టీ బిల్లింగ్ మిషన్ విక్రయించడంతోపాటు వాటికి సంబంధించిన సాంకేతిక సహకారాన్ని, సేవల్ని అందించినపుడే వ్యాపారుల ఆదరణ ఉంటుందని తెలిపారు. వెప్ డిజిటల్ సర్వీసెస్ లిమిటెడ్ సేల్స్ మేనేజర్, హెడ్ మేనేజర్ కళ్యాణ చక్రవర్తి జీఎస్‌టీ చట్ట పరిధిలోని వ్యాపారులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, బిల్లింగ్ మిషన్ల పనితీరు గురించి వివరించారు. అమ్మునూరు టెక్నాలజీస్ అధినేత శ్రీచరణ్ మాట్లాడుతూ తాము బిల్లింగ్ మిషన్లు, ఇతర సాంకేతిక పరిజ్ఞానం విక్రయించడంతోపాటు సేవలను కూడా అందజేస్తామని తెలియజేశారు.

7న వెంకయ్యకు ఆత్మీయ సత్కారం

నెల్లూరు (జడ్పీ) : ఉప రాష్ట్రపతి అభ్యర్థి ముప్పవరపు వెంకయ్యనాయుడుకు ఈ నెల 7వ తేదీ సాయంత్రం 4గంటలకు నెల్లూరులోని వీఆర్ కళాశాల ప్రాంగణంలో ఆత్మీయ సత్కారం జరుగుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీ సురేంద్రరెడ్డి తెలిపారు. బుధవారం నగరంలోని బీజేపీ కార్యాలయంలో కార్యవర్గ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ నెల్లూరు నుంచి రాజకీయ జీవితం ప్రారంభించి అంచలంచెలుగా ఎదిగి జాతీయ రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించిన వెంకయ్యనాయుడు ఉప రాష్ట్రపతి కాబోతుండడం తెలుగువారందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. అందరం కలిసి ఆయనకు స్వాగతం పలకాలని కోరారు. రాజకీయలకు అతీతంగా ఈ కార్య క్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్ర ధాన కార్యదర్శి సన్నపరెడ్డి సురేష్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి ఆంజ నేయరెడ్డి, నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి, కృష్ణయ్య, మండ్ల ఈశ్వరయ్య, భరత్‌కుమార్, నుడా డైరెక్టర్ దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో సగటు వర్షపాతం 22.8 మి.మీ.

నెల్లూరు (కలెక్టరేట్): జిల్లాలో బుధవారం 22.8 మి.మీ సగటు వర్షపాతం నమోదైంది. కావలిలో అత్యధికంగా 70.8 మి.మీ వర్షం పడగా, అత్యల్పంగా కొడవలూరులో 9.4 మి.మీ. వర్షం కురిసింది. మండలాల వారీగా పరిశీలిస్తే జలదంకి 65.6 , మర్రిపాడు 51.2, వింజమూరు 48.8 , నెల్లూరు 45.2, బుచ్చి 45, అనంతసాగరం 42.2, కలువాయి 38.6, ఆత్మకూరు 38, సంగం 37.6, బోగోలు 36.4, కోట 34.4, దుత్తలూరు 31.6, వాకాడు 28.6, పొదలకూరు 28.4, చేజర్ల 28, ఉదయగిరి 27.6, సైదాపురం 26.8, వెంకటాచలం 26.4, కలిగిరి 24.8, వీకేపాడు 22.8, టీపీ గూడూరు 21.4, వెంకటగిరి 20.4, ఏఎస్‌పేట 20, దగదర్తి 17.6, డీవీ సత్రం 17.4, కోవూరు 16.4, మనుబోలు 15.2, ఇందుకూరుపేట 13.4, చిల్లకూరు 11.6, అల్లూరు 11.4, నాయుడుపేట 10.4, కొండాపురంలో 10.2 మి.మీ. వర్షపాతం నమోదయింది.

జెరూసలెం యాత్రకు దరఖాస్తుల ఆహ్వానం

నెల్లూరు (వేదాయపాళెం): క్రైస్తవుల పవిత్ర స్థలమైన జెరూసలెం ఇతర పవిత్ర ప్రదేశాలు సందర్శించడానికి 'జెరూసలెం యాత్ర'కు జిల్లాలో ఉన్న అర్హులైన క్రైస్తవులు ఆన్‌లైన్ ద్వారా ఈ నెల 10వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఈడీ సయ్యద్ సబీహ పర్విన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ఈ పథకం కింద రూ.40వేల ఆర్థిక చేయూత అందిస్తుందని వెల్లడించారు. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ . సీహెచ్‌ఆర్‌ఐఎస్‌టీఐఏఎన్‌ఎంఐఎన్‌ఓఆర్‌ఐటీఐఈఎస్ . ఏపీ. ఎన్ఐసీ . ఇన్ అనే వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో, కులధ్రువీకరణ పత్రం/బాప్తిజం ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, పాస్‌పోర్టు, మెడికల్ ధ్రువీకరణ పత్రం తదితరాలతో దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. మరిన్ని వివరాలకు 8978521854 నెంబరును సంప్రదించాలని కోరారు.

డ్రైవింగ్, మెకానిక్ కోర్సుల ఉచిత శిక్షణ

నెల్లూరు (వేదాయపాళెం): డ్రైవింగ్, డీజల్ మెకానిక్ కోర్సులలో ఉచిత శిక్షణకు జిల్లాలో ఉన్న మైనారిటీ యువత ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఈడీ సయ్యద్ సబీహ పర్విన్ తెలియజేశారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇందుకు 18-33 సంవత్సరాల వయస్సుగల యువత అర్హులని పేర్కొన్నారు. వీరికి 25 రోజుల నుంచి నాలుగు నెలల వరకు ఉచిత శిక్షణ ఇస్తామని వివరించారు. శిక్షణతో ఉపాధి పొందే అవకాశం ఉందని తెలియజేశారు. ఈ అవకాశాన్ని జిల్లాలో ఉన్న మైనారిటీ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 90007 74858, 99123 22979 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

నేటి నుంచి రాష్ట్రస్థాయి మినీ వాలీబాల్ పోటీలు



మాట్లాడుతున్న అసోసియేషన్ కార్యదర్శి రమణారావు

నెల్లూరు (క్యాంపస్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల బాల బాలికల మినీ వాలీబాల్ క్రీడా పోటీలు గురువారం నుంచి ఓజిలిలోని శివంతి ఆదిత్యన్ స్పోర్ట్స్ ఫౌండేషన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ సబ్ సెంటర్‌లో ప్రారంభమవుతాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి ఏ.రమణారావు తె లిపారు. ఈ పోటీలను ఉదయం 10గంటలకు జేసీ, జేసీ-2, సీఆర్‌డీఏ డైరెక్టర్ బీద మస్తాన్‌రావులు ప్రారంభిస్తారని వివరించారు. నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో బుధవారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర విభజన త ర్వాత రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ తొలిసారిగా రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల బాలబాలికల పోటీలను నెల్లూరులో నిర్వహించడం ఆనందంగా ఉందని తెలియజేశారు. ఆరో తేదీ వరకు లీక్ కమ్ నాకౌట్ పద్ధతిలో ఈ పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈ పోటీలకు 13 జిల్లాల నుంచి 450 మంది క్రీడాకారులు, క్రీడాధికారులు విచ్చేస్తారని వివరించారు. వివిధ జిల్లాల నుంచి విచ్చేస్తున్న క్రీడాకారులకు, క్రీడాధికారులకు గూడూరు రైల్వే స్టేషన్, బస్టాండ్ నుంచి రవాణా సదుపాయం కల్పించామని వెల్లడించారు. ఈ పోటీలలో అత్యంత ప్రతిభ కనపరిచిన క్రీడాకారులను సెలక్షన్ కమిటీ ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఎంపిక చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌డీవో పి.వి.రమణయ్య, భారత క్రీడా ప్రాధికార సంస్థ వాలీబాల్ శిక్షకులు రమణరావు, రాష్ట్ర బీచ్‌వాలీబాల్ కమిటీ కమిషనర్ శ్రీనివాసులు రెడ్డి, నాగేశ్వరరావు, శంకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బంగారం, వెండి ధరలు

22 క్యారెట్స్ బంగారం

గ్రాము ధర	-	2,726
సవర (8 గ్రాములు)	-	21,808
వెండి కిలో ధర	-	41,100
వెండి గ్రాము ధర	-	41.10

చికెన్ ధరలు



వెన్‌కాబ్..

బాయిలర్ రైతు ధర	79
లేయర్	75
స్కిన్ చికెన్	130
స్కిన్‌లెస్ చికెన్	153
లేయర్ మాంసం	125

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్..

బాయిలర్ లైవ్	87
లేయర్ లైవ్	72
స్కిన్ చికెన్	146
స్కిన్‌లెస్	170
లేయర్	128

నిమ్మ ధరలు (బస్తా) గూడూరు

గూడూరు నిమ్మ మార్కెట్‌కు బుధవారం సెలవు

జలాశయాల్లో నీటిమట్టాలు

సోమశిల

పూర్తి సామర్థ్యం:	78 టీఎంసీలు
ప్రస్తుత నీటినిల్వ:	7.174 టీఎంసీలు
ఇన్‌ఫ్లో :	------------
అవుట్‌ఫ్లో :	200 క్యూసెక్కులు
ఆవిరి :	54 క్యూసెక్కులు

సంగం ఆనకట్ట

నీటిమట్టం :	-------------
కనిగిరికాలువ :	-------------
ఎడమ కాలువ :	-------------
కనుపూరు కాలువ:	-------------
బీపీఆర్ కాలువ :	-------------
నెల్లూరుచెరువుకాలువ :	-----------

దారి కనుక్కోండి



ఔనా!

బంగారం నిల్వలు ఎక్కువగా ఉన్న దేశాల్లో భారతదేశ స్థానం 11.



చెప్పగలరా?

సూదిలో ఉన్నా కానీ దూదిలో లేను
చరణంలో ఉన్నా కానీ మరణంలో లేను
నరంలో ఉన్నా కానీ వరంలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?






ప్రతి వంద మందిలో..

ప్రపంచంలో ప్రతి విషయమూ వింతే. మనుషుల రంగు నుంచి తినే తిండి దాకా అన్నింటి గురించి అందరికీ ఆసక్తే. ప్రపంచంలో ఎన్ని ప్రాంతాల్లో విద్యుత్ వెలుగులు ఉన్నాయి? ఎంతమంది కాలేజీ విద్యను అభ్యసిస్తున్నారు? కంప్యూటర్లు ఎంతమంది కలిగి ఉన్నారు?

ప్రపంచాన్ని ఓ గ్రామంగా ఊహించుకుంటే..
అందులో ఉన్నది ఓ వంద మంది అయితే..

మేని ఛాయ (స్కిన్ కలర్)



తెలుపు - 30
తెలుపు రంగు కాకుండా - 70

జాతీయత



ఆసియన్లు - 61
యూరోపియన్లు - 12
ఆఫ్రికన్లు - 13
ఉత్తర/ దక్షిణ అమెరికన్లు - 13
ఆస్ట్రేలియా, పసిఫిక్ ఐలాండ్స్ వాసులు - 1

హెచ్ఐవీ

(హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ వైరస్)

సోకిన వాళ్లు - 1
హెచ్ఐవీ లేనివాళ్లు - 99



అక్షరాస్యత

అక్షరాస్యులు - 86
నిరక్షరాస్యులు - 14




స్వేచ్ఛ

స్వాతంత్ర్యంగా ఉన్నోళ్లు - 52
స్వేచ్ఛగా మాట్లాడలేని వాళ్లు - 48
(చిత్రవధ, జైలు శిక్ష, మరణ శిక్ష వంటి కారణాలతో వీళ్లు సరిగా మాట్లాడలేరు)



విద్యుత్

విద్యుత్ ఉన్న ప్రాంతాలు - 76
కరెంటు లేని ప్రాంతాలు - 24



ఆహారం

స్థూలకాయం(ఓవర్ వెయిట్) - 15
ఎప్పుడూ సంపూర్ణంగా తినేంత ఆహారం ఉన్నోళ్లు - 30
తినడానికి కొరత ఉండవాళ్ళు, కొన్ని సమయాల్లో అసలు ఆహారం దొరకనివాళ్లు - 50
పోషకాహారం లోపంతో ఉన్న వాళ్లు - 20
ఆకలితో అలమటించి మరణించే వారు - 1




విద్య

కాలేజీ విద్య అభ్యసిస్తున్న వారు - 1
హైస్కూలింగ్‌తో ఫుల్‌స్టాప్ పెట్టినవాళ్లు - 99




కంప్యూటర్

సిస్టమ్ కలిగి ఉన్నవాళ్లు - 7
లేని వాళ్లు - 93




లైంగికత



మహిళలు - 52
పురుషులు - 48

నవ్వుల్ నవ్వుల్

వీరేందర్ : నేను ఏడాదికోసారి కచ్చితంగా రక్తదానం చేస్తాను రా!
మిస్టర్ మేధావి : దానికి అంత గొప్పగా చెప్పుకుంటున్నావా? నేనైతే ప్రతిరోజూ చేస్తాను ఏమనుకున్నావో!
వీరేందర్ : అలా ఎలా చేస్తావు రా?
మిస్టర్ మేధావి : నేను చేసేది దోమలకు రా!
వీరేందర్ : !!!!!!!!!!



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. గంభాభూ ▸ ....
2. లఆస్యం ▸ ....
3. మాదంప్ర ▸ ....

మీకుతెలుసా?

రోజూ మనదేశంలో తిరిగే రైళ్ల సంఖ్య దాదాపుగా 12,000



జవాబులు


చెప్పగలరా? : సూచన జంతర్ మంతర్ : 1. భూభాగం 2. ఆలస్యం 3. ప్రమాదం

పదాలు కనుక్కోండి

M	B	C	R	I	B	V	S	K	U	F	R	D
V	O	U	P	E	G	E	Z	K	L	U	A	K
E	N	T	Z	M	L	A	L	W	R	T	N	O
J	E	E	R	V	W	T	A	I	T	F	J	N
A	S	L	C	E	G	R	T	N	M	O	G	M
M	I	G	R	V	C	Y	A	A	W	S	Q	I
K	E	Y	P	I	K	N	P	X	R	N	R	Z
E	L	G	G	I	G	L	U	E	Z	U	Q	A
R	A	A	J	E	K	J	P	O	I	G	Q	U
U	B	J	R	U	N	A	Y	O	B	G	E	Q
C	O	P	A	C	I	F	I	E	R	R	L	A
H	R	L	I	D	G	M	Y	F	W	E	M	W
Y	B	A	B	O	T	T	L	E	J	E	D	G

BABY	CUTE	PREGNANT
BOTTLE	DIAPERS	PACIFIER
BOUNCER	GIGGLE	RATTLE
BOY	GIRL	SMILE
CRAWL	LABOR	SNUGGLE
CRIB	ONESIE	SOFT

బొమ్మ గీయండి





నాణేలు, స్టాంపుల కలెక్షన్ల ప్రదర్శన రేపు



పురాతన నాణేలు







చారిత్రక వస్తువులు

● దేశం నలుమూలల నుంచి సేకరణ కర్తలు రాక

● 6 వరకు నెల్లూరు కళ్యాణ సదన్‌లో నిర్వహణ

నెల్లూరు (సాంస్కృతికం) : వారసత్వ సంపదకు నెలవైన నాణేలు, కరెన్సీ నోట్లు, పోస్టల్ స్టాంపుల జాతీయ ప్రదర్శన శుక్రవారం నెల్లూరులోని టీవీఎస్ కళ్యాణ సదన్‌లో నిర్వహించనున్నారు. సింహపురి న్యూమిస్మ్యాటిక్ అండ్ ఫిలాటిలిక్ అసోసియేషన్ దీన్ని ఏర్పాటు చేసింది. ఈ ప్రదర్శన ఈనెల 6వ తేదీ వరకు ఉంటుంది. ఈ ప్రదర్శనకు బీహార్, ముంబాయి, రాజస్థాన్, మధురై, హైదరాబాద్, చెన్నై, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రాంతాల నుంచి దాదాపు 20 మందికిపైగా కలక్టర్స్ (సేకరణ కర్తలు) తరలిరానున్నారు.

● ఏమేమీ ఉంటాయంటే..

రాజుల కాలం నుంచి నేటి వరకు వివిధ దేశాలలో చెలామణిలో ఉన్న నాణేలు, కరెన్సీ నోట్లు, పోస్టల్ స్టాంపులు ప్రదర్శనలో ఏర్పాటు చేయనున్నారు. కరెన్సీ ముద్రణాలయాల వారీగా ప్రపంచంలో చెలామణిలో ఉన్నవన్నీ ఉంచుతారు. ఇవి 17వ శతాబ్దం నుంచి నేటి వరకు సంవత్సరాల వారీగా, సంతకాలు వారీగా, ఫ్యాన్సీ నెంబర్లు వారీగా, నాణేలు, కరెన్సీలలో ముద్రణాతప్పులు వారీగా సేకరించారు. వీటిని తిలకిస్తే ఎన్నో ఆసక్తికరమైన అంశాలు తెలుస్తాయి.



కొత్త, పాత రూపాయి నోట్లు

అలాగే పోస్టల్ స్టాంపుల్లో సాధారణ స్టాంపులు, మినీనేచర్ షీట్లు, మహనీయుల జయంతి, వర్ధంతి సందర్భంగా ప్రత్యేకంగా విడుదల చేసిన స్టాంపులు, తొలిరోజుల్లో విడుదల చేసిన స్టాంపులు ప్రత్యేకంగా ఉంటాయి. అలాగే వారసత్వ సంపదలైన గ్రామ ఫోను రికార్డు, 1800లో విదేశాలలో తయారైన ఓడలు, అతి పురాతనమైన దేవతా విగ్రహాల బొమ్మలు, పాతకాలంలో ప్రముఖులు వాడిన పెన్నులు, రిస్టు వాచీలు, వివిధ ఆట వస్తువులు, పూల కుండీలు, వీటిని భద్రపరచే స్టేషనరీలు, ఇండియన్ పేపరు గైడులు ప్రదర్శనలో ఉంచుతారు.

● చరిత్రను తెలుసుకునే వీలు

ఈ ప్రదర్శనలో ఒక్కొక్క వస్తువు ఒక్కో ఆసక్తికర చరిత్రను వివరిస్తాయి. ఈ ప్రదర్శనలో కలెక్టర్స్(సేకరణకర్తలు) అందరూ ముంబాయిలోని ఇండియన్ కరెన్సీ కలెక్షన్ గ్రూప్స్ సభ్యులు. వివిద కలెక్షన్‌లో నిపుణులు. 40 ఏళ్లుగా నాణేలు, నోట్లు, స్టాంపుల్ని వీరు సేకరిస్తున్నారు.

● తపాలాశాఖ ప్రత్యేక స్టాల్

ఈ ప్రదర్శనలో తపాలా శాఖ ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేయనున్నది. ఈ స్టాల్స్‌లో పురాతన స్టాంపులను ఉంచుతారు. అలాగే పోస్టల్ స్టాంపులు తమ ఫొటోను ముద్రించుకోదలచిన వారికి మైస్టాంపింగ్ ద్వారా అప్పటికప్పుడు స్టాంప్‌లను తయారు చేసి ఇస్తామని తపాలా శాఖాధికారులు తెలిపారు.






నగరంలోని మాగుంట లేఅవుట్ అండర్‌బ్రిడ్జి, కస్తూరిదేవి హైస్కూల్, ఏసీ కూరగాయల మార్కెట్ గోడలపై గీసిన చిత్రాలు

పోస్టర్ రహిత నగరానికి శ్రీకారం


నగరంలోని ఏ గోడ చూసినా సినిమా పోస్టర్లు, వివిధ రాజకీయ పార్టీల రాతలతో నిండిఉండేవి. కొన్ని గోడలపై నగరవాసు లు సిగ్గువిడిచి మూత్ర విసర్జన కూడా చేసేవారు. పోస్టర్‌లు అతికించ వద్దని ప్రభుత్వం, ఇళ్ల యజమానులు తలబాదు కున్నా ఎవరూ వినిపించుకునేవారు కాదు. ఇలాంటి గోడలపై నేస్తం ఫౌండేషన్ ముందుగా యుద్ధం ప్రకటించింది. మొదటగా నగరంలో కస్తూరిదేవి స్కూల్ గోడపై దేశనాయకులు, ప్రప్రమథంగా వివిధ రంగాలలో రాణించిన వారిచి త్రాలను గీయించింది. ఇందుకు జిల్లా అధికారులు, దాతలు తోడ్పాటునందిం చారు. ఈ క్రమంలో ఇటీవల నెల్లూరుకు వచ్చిన కేంద్ర మంత్రి వెంకయ్యనాయుడు గోడలను,రోడ్డు డివైడర్లను పోస్టర్ రహితం గా మార్చాలని ఆదేశించారు.



ఆయన ఆదేశాల మేరకు పలుచోట్ల కార్పొరేషన్ అధికారులు గోడలపై పెయింటింగ్‌లు వేయించారు. ఈ నేపథ్యంలో క్రమక్రమంగా నగరం పోస్టర్ రహితం దిశగా అడుగులు వేస్తున్నది.

- ఫొటోలు : గురుప్రసాద్





నేడు 'ఫిదా' సంబరాలు

నెల్లూరు (క్యాంపస్) : ఫిదా సినిమా విజయం సాధించిన సందర్భంగా గురువారం సాయంత్రం నగరంలో సంబరాలు నిర్వహిస్తున్నామని ఎన్ సినిమాస్ అధినేత బుజ్జలపూడి హరికుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సంబరాల్లో ఫిదా సినిమా హీరో వరుణ్, హీరోయిన్ సాయిపల్లవి, నిర్మాత దిల్‌రాజుతోపాటు చిత్ర బృందం పాల్గొంటుందన్నారు. సాయంత్రం ఆరు గంటలకు వీఆర్సీ కూడలి నుంచి ర్యాలీ ప్రారంభం అవుతుందని బైక్‌లు, గుర్రాలతో భారీ ఎత్తున ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. గాంధీబొమ్మ మీదుగా మయూరి హోటల్ నుంచి ఎస్ 2 థియేటర్ వరకు ర్యాలీ సాగుతుందన్నారు. ఫిదా సంబరాలు ఎస్-2 థియేటర్‌లో నిర్వహిస్తామన్నారు.



రాస్తారోకో చేస్తున్న విద్యార్థి నాయకులు

ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం రాస్తారోకో

నెల్లూరు (క్యాంపస్) : రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్ఆర్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో బుధవారం కరెంట్ ఆఫీసు సెంటర్‌లో రాస్తారోకో చేశారు. విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్ మాట్లాడుతూ దివంగత సీఎం రాజశేఖర్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నీరుగారుస్తున్నారన్నారు. వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోతే రాష్ట్రంలోని అన్ని కలెక్టరేట్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మదన్‌మోహన్‌రెడ్డి, నగర అధ్యక్షుడు శేషసాయి, మధు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర సాహిత్య అకాడమీ సదస్సుకు 'ఈతకోట'కు ఆహ్వానం

నెల్లూరు (సాంస్కృతిక ప్రతినిధి) : కేంద్ర సాహిత్య అకాడమీ నిర్వహించే కథా సదస్సుకు నెల్లూరుకు చెందిన కవి ఈతకోట సుబ్బారావుకు ఆహ్వానం లభించింది. ఈ నెల 8వతేదీ విశాఖ ఆంధ్ర విశ్వ విద్యాలయం ఆడిటోరియంలో జరిగే ఈ కార్యక్రమంలో సుబ్బారావు కవి సంధ్య కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి సాహిత్య అకాడమీ కార్యదర్శి మహా లింగేశ్వర్, ప్రముఖ కవి డాక్టర్ ఎన్ గోపి, ప్రముఖ రచయిత, సినీ నటుడు గొల్లపూడి మారుతీరావు, చింతకింది శ్రీనివాసరావు, మలయవాసిని, ఎల్ఆర్ స్వామి హాజరుకానున్నారు.



వాలిన పైరు.. రైతు కన్నీరు

ఈ చిత్రంలో కనిపిస్తున్న పైరు అల్లీపురం వద్ద ఉంది. మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి ఇలా నేల వాలింది. ఈ రైతు బోరు నీటి సాయంతో సుమారు మూడు ఎకరాల వరి సాగుచేశాడు. మరో 20 రోజుల్లో కోతకు రానుంది. ఈ దశలో వర్షానికి, గాలికి పైరు పూర్తిగా నేలవాడంతో దిగుబడి తగ్గిపోతుందని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

- నెల్లూరురూరల్

విద్యుత్ మోటార్లకు దరఖాస్తుల ఆహ్వానం

ఏఎస్‌పేట: తక్కువ కరెంట్‌తో పని చేసే మోటార్ల కోసం గురువారం రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు విద్యుత్ ఏఈ శ్రీనివాసవర్మ తెలిపారు. గురువారం మధ్యాహ్నం 3 గంటల నుంచి 4.30 గంటల వరకు ఏఎస్‌పేట సబ్‌స్టేషన్‌లో, సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు హసనాపురం సబ్‌స్టేషన్‌లో రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. అవసరమైన వారు విద్యుత్ సర్వీస్‌నెంబర్, ఆధార్‌కార్డుతో విచ్చేస్తే అక్కడే అధికారులు పూర్తి వివరాలు తెలియజేయడంతో పాటు నూతన మోటారుపై అవగాహన కల్పిస్తారన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

● ఇంటర్వ్యూ



హుండీతో పుస్తక సేకరణ

నారాయణరావు, లైబ్రేరియన్

?. గ్రంథాలయ అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు

!. పుస్తకాల సేకరణ కోసం ప్రత్యేకంగా హుండీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నాం. వివాహాలు, పుట్టినరోజు, తదితర వేడుకలకు ఆలయాల్లో కానుకలు వేసినట్లుగా గ్రంథాలయ హుండీల్లో పుస్తకాలు వేయాలని ప్రచారం చేస్తున్నాం.

?. గ్రంథాలయంలో వసతులు ఎలా ఉన్నాయి

!. గ్రంథాలయానికి విద్యుత్ సౌకర్యం కోసం స్థానిక ఏఈ వద్ద ఎస్టిమేషన్ వేయించి జిల్లా అధికారులకు పంపించాం. వారు అనుమతి ఇవ్వగానే విద్యుత్ సౌకర్యం కల్పిస్తాం. మిగతా వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నాం.

?. అద్దెనంగా ఉన్న భవనంలో వర్షాకాలంలో ఇబ్బంది లేదా

!. వర్షం కురిస్తే పుస్తకాలు తడవకుండా పట్టలు కప్పి భద్రపరుస్తున్నాం. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. వారు పంచాయతీరాజ్ వారితో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

- ఏఎస్‌పేట

ఏఎస్‌పేట దర్గా హుండీ ఆదాయం

రూ.7.72 లక్షలు



దర్గా హుండీలోని నగదును లెక్కిస్తున్న సిబ్బంది

ఏఎస్‌పేట: ఏఎస్‌పేటలోని హజరత్ సయ్యద్ ఖాజానాయబ్ రసూల్ దర్గా హుండీ ఆదాయం రూ.7,72,050లు వచ్చినట్లు దర్గా సజ్జాదా, ముతవలి షాగులాం నక్షబంద్ హాఫీజ్ పాషా తెలిపారు. బుధవారం దర్గాలోని ఒక హుండీలో వచ్చిన నోట్ల లెక్కింపు కార్యక్రమాన్ని ఆయన ఆధ్వర్యంలో దర్గాసిబ్బంది చేపట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నగదు లెక్కించి రూ.7,72,050లు నగదు, 231 గ్రాముల వెండి వున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్గా సిబ్బంది పాల్గొన్నారు

నిద్రాణ స్థితిలో సలహా సంఘాలు



ఆత్మకూరు ఎంపీడీవో కార్యాలయం

ఆత్మకూరు: పరిపాలన విధానాల్లో మార్పులు తీసుకు రావడానికి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన పలు సలహా సంఘాలు ఆత్మకూరు నియోజకవర్గంలోని అనంతసాగరం, ఏఎస్‌పేట, చేజర్ల, మర్రిపాడు, సంగం, ఆత్మకూరు మండలాల్లో అచేతనంగా మారాయి. ప్రజాసమస్యలు పేరుకుపోతున్నా సలహా సంఘ సభ్యులు స్పందించడం లేదు. దీంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది.

మొక్కుబడిగా ఆహార సలహా కమిటీలు

మండలాల్లో తహసీల్దారు కన్వీనర్‌గా, ఎంపీడీవో, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు ఆహారసలహా సంఘంలో సభ్యులుగా ఉంటారు. చౌకదుకాణాల్లో సరుకుల పంపిణీని ఈ కమిటీ పర్యవేక్షిం, లోటు పాట్లను సరిదిద్దడానికి ప్రభుత్వానికి సూచనలు ఇవ్వాల్సి వుంది. ఈ కమిటీలు సక్రమంగా సమావేశాలే నిర్వహించకపోవడంతో, ఫలితం లేకుండా పోయింది.

పని చేయని పారిశుధ్య కమిటీలు

మండలస్థాయి పారిశుధ్య కమిటీకి కన్వీనర్‌గా తహసీల్దారు, సభ్యులుగా ఎంపీడీవో, ఈవోపీఆర్‌డీ, ప్రభుత్వ వైద్యశాల డాక్టర్, ప్రజాప్రతినిధులుఉంటారు. ప్రజారోగ్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ఈ కమిటీలపై ఉన్నా, ఆ దిశగా దృష్టిసారిస్తున్న దాఖలాలు లేవు. ఈ కమిటీలు వారానికొకసారి గ్రామాల్లో పర్యటించాలి. పారిశుధ్యం మెరుగు కోసం బ్లీచింగ్ చల్లించాలి. నీటి పథకాలకు క్లోరినేషన్ చేయించాలి. అయితే ఇవేమీ కమిటీలు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి.

తాగునీటి మండల కమిటీ

ఈ కమిటీలో ఎంపీడీవో, తహసీల్దారు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, ఈవోపీఆర్‌డీలు సభ్యులుగా ఉంటారు. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుని ప్రజలకు సురక్షిత నీరు అందించే బాధ్యత ఈ కమిటీపై ఉంది. ఇలాంటి కమిటీ ఒకటుందన్న విషయం కూడా గ్రామాల్లో చాలా మంది ప్రజలకు తెలియదు.

బెల్టు దుకాణాల నియంత్రణ కమిటీలు

మండలస్థాయి కమిటీలో ఎంపీడీవో, తహసీల్దారు, ఎక్సైజ్ ఎస్ఐ గ్రామాల్లో బెల్టు దుకాణాల నియంత్రణపై సభ్యులుగా ఉంటారు. మండల, గ్రామ స్థాయిల్లో ఈ కమిటీలు రెండేళ్లుగా సమావేశమైన దాఖలాలు లేవు. కమిటీ సభ్యులు గ్రామాల్లో పర్యటించి బెల్టుదుకాణాలు, నాటుసారా విక్రయాలను నియంత్రించాలి. గ్రామసభలు ఏర్పాటు చేసి మద్యం తాగడం వలన కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. అయితే ఈ పరిస్థితి ఎక్కడా కనిపించడం లేదు.

సోమశిల బస్టాండ్ బురదమయం



సోమశిల బస్టాండ్ రోడ్డులో బురద

అనంతసాగరం: వర్షం కురిసిన ప్రతిసారీ సోమశిల బస్టాండ్‌సెంటర్ బురదమయం అవుతుండడంతో స్థానికులు, వ్యాపారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా 800 మీటర్ల పొడవున బస్టాండ్ సెంటర్‌లో సిమెంట్ రోడ్డు పనులు చేయాల్సి ఉంది. అయితే పనులు నిలిచి పోవడంతో రోడ్డు గుంతలమయమైంది. వర్షం పడిన సమయంలో గుంతల్లో నీరు చేరి నడిచే పరిస్థితి లేదు సిమెంట్‌రోడ్డు పనులు పూర్తి చేయాలని కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నా ఆర్అండ్‌బి అధికారుల్లో చలనం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇకనైనా రోడ్డుపనులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

వర్షంతో రైతులకు ఊరట

అనంతసాగరం: మండలంలో మంగళవారం తెల్లవారుజామున కురిసిన ఓ వర్షంతో రైతులకు ఊరట కలిగింది. మండలంలో ఇప్పటికే పత్తి, వేరుశెనగ, వరిపంటలు సాగు చేశారు. బోర్లకు నీటిమట్టం తగ్గి అవస్థలు పడుతున్న సమయంలో మంగళవారం రాత్రి కురిసిన వర్షం రైతులకు ఊరటనిచ్చింది. మినగల్లు, రేవూరు, కొత్తపల్లి, పాతదేవరాయపల్లి, తదితర ప్రాంతాల్లో వర్షపునీరు పొలాల్లో నిలిచింది. మినగల్లు వద్ద ఇటీవల నీరు-చెట్టు పనుల్లో భాగంగా తీసిన కాలువ నుంచి వర్షపు నీరు కొమ్మలేరువాగుకు చేరింది.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



మొక్కలు నాటుతున్న ఎంఈవో వెంకటేశ్వరరావు

వెంకటగిరి: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఎంఈవో వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని శ్రీచైతన్య విద్యాలయం ప్రాంగణంలో నిర్వహించిన పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పాఠశాల ప్రాంగణంలో చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. ప్రతి విద్యార్థి ఒక్క మొక్క నాటడం వలన పర్యావరణాన్ని పరిరక్షించిన వారవుతారని సూచించారు. అదేవిధంగా పర్యావరణానికి భంగం కలిగించే ప్లాస్టిక్ నిర్మూలనకు విద్యార్థులు నడుంబిగించాలన్నారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. పురవీధుల్లో విద్యార్థులు నిర్వహించిన ర్యాలీని పాఠశాల ప్రిన్సిపాల్ పరంధామయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో రమణ, అకడమిక్ డీన్ పీ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రాక్షాంబిక ఆలయ ఉత్సవాలు ప్రారంభం



పూజలు చేస్తున్న అర్చకులు

మర్రిపాడు: చుంచులూరు గ్రామంలో ఇంద్రాక్షాంబిక ఆలయ ఉత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు రిటైర్డ్ ఎస్సై దుగ్గినబోయిన దేవరాజులు రూ.15 లక్షలతో నిర్మించిన ఆలయ సింహద్వారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గణపతిపూజ, కలశస్థాపన, వాస్తుహోమాలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. మరో రెండు రోజుల పాటు ఉత్సవాలు కొనసాగనున్నాయి.

దాహం తీర్చండి!

రాపూరు: తెగచెర్ల దళితవాడలో నీటిఎద్దడి తీవ్రంగా ఉందని తక్షణమే అధికారులు స్పందించి మంచినీటి ఎద్దడి లేకుండా చూడాలంటూ గ్రామ దళితులు పలువురు బుధవారం ఎంపీడీవో వెంకటేశ్వర్లును కలుసుకుని వినతిపత్రం సమర్పించారు.

ప్రధానోపాధ్యాయురాలికి సన్మానం



వసంతకుమారిని సన్మానిస్తున్న ట్రస్ట్ సభ్యులు

మర్రిపాడు: కదిరినాయుడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేసి బదిలీపై వెళ్ళిన ప్రధానోపాధ్యాయురాలు వసంతకుమారిని బుధవారం పాఠశాల ఉపాధ్యాయులు, సుజాతమ్మ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువాలు, పూలమాలతో వేసి ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఎంతో బాధ్యతగా విధులు నిర్వహించి పాఠశాల అభివృద్ధికి కృషి చేసినందుకు విద్యార్థుల తల్లిదండ్రులు ఆమెను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, మాజీ సర్పంచ్ రాధాకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కలువాయి: బదిలీ అయిన స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని కే.వసుంధరాదేవికి బుధవారం పాఠశాలలో ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు సన్మానం చేశారు. పాఠశాల అభివృద్ధికి వసుంధరాదేవి అంకితభావంతో పని చేశారని జడ్పీటీసీ బీ.అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. కాగా మర్రిపాడు మండలం నందవరం జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి కలువాయికి బదిలీ అయిన హెచ్ఎం ఎస్. జనార్దన్‌రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించనున్నారు.

పౌష్టికాహారంపై అవగాహన అవసరం



పౌష్టికాహారం అందజేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

బాలాయపల్లి: గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన ఉండాలని అంగన్‌వాడీ వర్కర్లు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని నిండలి, బాలాయపల్లి, కడగుంట, సుబ్రహ్మణ్యం, రామాపురం, మన్నూరు. వాక్యం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. తల్లిపాల ప్రాముఖ్యత, పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో వర్కర్లు సుమతి, సుప్ప, రాధ, సులోచన, రాజేశ్వరి, మాదవి, స్వప్న, నవమణి పాల్గొన్నారు.

రెండు మూడేళ్లుగా తీవ్ర వర్షాభావంతో పంట నష్టపోయి అప్పుల పాలవుతున్న రైతులు, పెట్టుబడి తక్కువ అవుతుందని, కనీసం తిండి గింజలైనా వస్తాయని మండలంలో అధికశాతం సాగు చేసిన సజ్జ పంట వరుణుడి కరుణ లేక నిలువునా ఎండుతోంది. ఆశలు అడుగంటడంతో వారు ప్రభుత్వ సాయం కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు.

- మర్రిపాడు



సజ్జ పంట ఎండుముఖం

● తీవ్ర వర్షాభావంతో అడుగంటిన భూగర్భ జలాలు ● ఆందోళనలో రైతులు

మర్రిపాడు మండలం సింగనపల్లి, కంపసముద్రం, పడమటి నాయుడుపల్లి, కదిరినాయుడుపల్లి, బూదవాడ, బ్రాహ్మణ పల్లి, నందవరం, చిన్నమాచునూరు, రామానాయుడుపల్లెల్లో సుమారు 50 హెక్టార్లలో వర్షాధారంగా సజ్జపంట సాగు చేశారు. ఈ ఏడాది తీవ్ర వర్షాభావం ఏర్పడింది. భూగర్భ జలాలు అడుగంటాయి. పంటకు సరిపడా నీరు లేకపోవడంతో ఎండుముఖం పట్టింది. కొందరు రైతులు బోర్ల ద్వారా పంటను తడుపుతున్నారు. ఆ సదుపాయం లేని వారికి మాత్రం దిక్కుతోచడం లేదు. పంటకు బెట్ట తగులుతోందనీ, పెట్టుబడులు కూడా వచ్చేలా లేవని ఆందోళన చెందుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నారు



సాగునీరు లేక మండలంలో సాగు చేసిన సజ్జ పంట ఎండి పోతోంది. రైతులు ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది.

-వెంకటసుబ్బయ్య, ఏవో

పంట నిలువునా ఎండుతోంది



సరిగ్గా వానలు కురవలేదు. వరుణ దేవుణ్ని నమ్ముకుని సజ్జ సాగు చేశాం. భూగర్భ జలాలు అడుగంటడంతో బోర్లకు నీరు రావడం లేదు. దిక్కుతోచడం లేదు. ప్రభుత్వం ఆదుకోవాలి.

- మస్తాన్‌రెడ్డి, కంపసముద్రం

పంటను వదులుకోవాల్సిందే



వర్షాలు ముఖం చాటేయడంతో ఈ ఏడాది పంట వదిలేయక తప్పదు. శ్రావణమాసం లోనే ఇలా అవుతుందని ఎప్పుడూ ఊహించలేదు. సజ్జను నమ్ముకున్న మాకు దిక్కుతోచడం లేదు.

- నాగయ్య, రైతు, కంపసముద్రం

బస్సు ప్రమాద బాధితులకు
సీఎం సహాయనిధి మంజూరుకు కృషి

● మాజీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

సంగం: బస్సు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన తలుపూరుపాడువాసులను బుధవారం ఆత్మకూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పరామర్శించారు. సంఘటనపై ఆరా తీశారు. చికిత్స నిమిత్త నెల్లూరు డీఎస్‌ఆర్ వైద్యశాలకు వెళ్లగా అక్కడ సరిగా వైద్యం అందకపోవడంతో కొందరు ఇంటికి తిరిగి రాగా మరికొందరు ప్రైవేటు ఆస్పత్రుల్లో చేరారని బాధితులు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన ఆత్మకూరు వంద పడకల వైద్యశాల సూపరింటెండెంట్ చెన్నయ్యకు ఫోన్ చేసి, తలుపూరుపాడులో వైద్య శిబిరం ఏర్పాటు చేసి క్షతగాత్రులను మరోసారి పరీక్షించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స చేయించుకున్నవారికి సీఎం సహాయనిధి మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

అంగన్‌వాడీ భవన నిర్మాణాల పూర్తికి చర్యలు

అనంతరం గ్రామంలో అసంపూర్తిగా ఉన్న అంగన్‌వాడీ భవనాన్ని పరిశీలించారు. మండలంలో అసంపూర్తిగా ఉన్న 20 అంగన్‌వాడీ భవనాల పరిస్థితిని కలెక్టర్ దృష్టికి తీసుకుపోయి నిధుల మంజూరుకు కృషి చేస్తానన్నారు. పంచాయతీ భవన నిర్మాణపనులు, నూతనంగా నిర్మించిన పోలేరమ్మ ఆలయాన్ని సందర్శించారు. అంతకు ముందు పాఠశాల విద్యార్థులకు తయారు చేసిన భోజనాన్ని పరిశీలించి, భోజనం బాగుందా అని విద్యార్థులను ప్రశ్నించి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ సభ్యుడు చంద్రశేఖరయ్య, మండలపార్టీ అధ్యక్షుడు శ్రీనివాసులుయాదవ్, నీటి సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి, పీర్‌సాహెబ్, సర్పంచ్ నాజున్ని, సంగం పీఏసీఎస్ అధ్యక్షుడు శివకుమార్‌రెడ్డి, టీడీపీ నాయకులు కరుణాకర్‌రెడ్డి, కర్నాటి రవీంద్రరెడ్డి, మాజీ సర్పంచు శేషయ్య, షేక్ బాబు, కాకు మధుసూధన్‌యాదవ్, వెంకటేశ్వర్లుయాదవ్, ఖాదర్‌భాషా,పలువురు నాయకులు పాల్గొన్నారు.



బాధితులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ముగిసిన టీడీపీ శిక్షణ తరగతులు



సర్టిఫికెట్లు అందుకుంటున్న ఏఎస్‌పేట టీడీపీ నేతలు

ఏఎస్‌పేట: మూడు రోజులుగా కందుకూరులో నిర్వహిస్తున్న టీడీపీ శిక్షణ తరగతులు బుధవారంతో ముగిశాయి. ఏఎస్‌పేట మండంలోని 19 పంచాయతీలకు చెందిన గ్రామ టీడీపీ కమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు శిక్షణ తరగతుల్లో పాల్గొన్నారు. శిక్షణ అనంతరం వీరికి సర్టిఫికెట్లు అందచేశారు. ఈ శిక్షణతో నూతనోత్సాహం కలిగిందని, టీడీపీ బలోపేతానికి తమవంతు కృషి చేస్తామని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మాల్యాద్రినాయుడు, సర్పంచ్ వెంకటేశ్వర్లు, పలువురు టీడీపీనేతలు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్ చేయాలి



ధర్నా చేస్తున్న విద్యార్థులు

సంగం: ప్రస్తుత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంటులో జాప్యం చేస్తోందని వైసీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో సంగం బస్టాండులో బుధవారం రాస్తారోకో నిర్వహించారు. 2016 -17కు సంబంధించి ఇంత వరకు ఫీజు రీయింబర్స్ చేయకపోవడంతో పేద విద్యార్థులు ఫీజులు కట్టలేక చదువులు మానేశారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఫీజు రీయింబర్స్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో వైసీపీ విద్యార్థి విభాగం మండల కన్వీనర్ ప్రసాద్ పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై అవగాహన

ఆత్మకూరు: ఆహార భద్రత, పౌష్టికాహారం, విద్య, అందరికీ ఆరోగ్యం, నీరు-పారిశుధ్యం తదితర లక్ష్యాల సాధనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెడుతున్నా.. ప్రజల భాగస్వామ్యం లేక విజయం సాధించలేకపోతున్నాయని ఎంపీడీవో నిర్మలాదేవి అన్నారు. ప్రజాపర్యవేక్షణ కమిటీ, సెంటర్ ఫర్ రూరల్ స్టడీస్ అండ్ డెవలప్‌మెంట్ వారి సహకారంతో రూరల్ ప్యూర్ డెవలప్‌మెంట్ సొసైటీ(ఆర్‌పీడీఎస్) ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమ కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములను చేయడంలో కృషి చేసి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించాలని కోరారు. అనంతరం ఆర్‌పీడీఎస్ సంస్థ నిర్వాహకులు సిద్ధం పెంచల నరసయ్య మాట్లాడుతూ పీఎంసీ సహకారంతో జిల్లాలో ఇప్పటికి 8 మండలాల్లో అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు. అనంతరం ఐసీడీఎస్ సీడీపీవో ఉషారాణి మాట్లాడుతూ మహిళా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. మాతా, శిశుమరణాల నియంత్రణలో ఐసీడీఎస్ కీలకపాత్ర పోషిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖాధికారి ప్రసాద్‌రావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి, సాక్షరభారత్ మండల కో-ఆర్డినేటర్ బ్రహ్మయ్య, అంగన్‌వాడీ వర్కర్లు, సాక్షరభారత్ కో-ఆర్డినేటర్లు, డీబీఐఆర్‌డి కో-ఆర్డినేటర్ కె.భాస్కర్‌రావు, సంస్థ సిబ్బంది రావులకొల్లు, చెర్లోయడవల్లి, నారంపేట గ్రామ ప్రతినిధులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఆర్‌పీడీఎస్ అధినేత పెంచలనరసయ్య

తల్లిపాలు బిడ్డకు అమృతం

ఏఎస్‌పేట: తల్లిపాలే బిడ్డకు అమృతంలా పని చేస్తాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హైమావతి పేర్కొన్నారు. బుధవారం ఆమె మండల కేంద్రమైన ఏఎస్‌పేటలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలతో కలిసి గ్రామవీధుల్లో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. తల్లిపాలకు ప్రత్యామ్నాయం లేదన్నారు. పిల్లలకు తప్పనిసరిగా తల్లిపాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

సంగం: మండలంలోని జెండాదిబ్బ గ్రామంలో బుధవారం తల్లిపాలవారోత్సవాల ర్యాలీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. అనంతరం తల్లిపాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

చేజర్ల: కొల్లపనాయుడుపల్లి గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ అధికారుల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుశీలమ్మ గర్భిణులు, బాలింతలకు సూచనలు, సలహాలు అందచేశారు. ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త సుబ్బరత్నమ్మ, లక్ష్మి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



ఏఎస్‌పేటలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీకార్యకర్తలు

నిమ్మ రైతులకు అవగాహన

చేజర్ల: చిత్తలూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉద్యానవనశాఖాధికారిణి సంధ్య బుధవారం నిమ్మరైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిమ్మశాస్త్రవేత్త సత్యనారాయణ రెడ్డి రైతులకు సాగుమెళకువలను తెలియజేశారు. ఆరేడు సంవత్సరాలు దాటిన నిమ్మచెట్లకు కింద కొమ్మలు కత్తిరించడం వలన అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎం.పెంచలనాయుడు, ఎంపీఈవో మోహన్, రైతులు పాల్గొన్నారు.

నేటి నుంచి సబ్సిడీ విత్తనాల పంపిణీ

ఏఎస్‌పేట: స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో గురువారం నుంచి సబ్సిడీపై విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయశాఖాధికారి శ్రీహరిగౌడ్ తెలిపారు. కార్యాలయానికి నాలుగు టన్నుల పిల్లిపెసర, రెండు టన్నుల జీలుగలు అందాయని, వీటిని సబ్సిడీపై రైతులకు అందచేస్తామన్నారు. పిల్లిపెసర కేజి రూ.28.50లకు, జీలుగలు కేజి రూ.10లకే అందచేస్తామన్నారు. విత్తనాలు కావాల్సిన వారు ఆధార్, పాసుపుస్తకం, మొబైల్‌ఫోన్లతో కార్యాలయానికి రావాలన్నారు. ఈ అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మర్రిపాడులో వర్షం

మర్రిపాడు: మండలంలో మంగళవారం రాత్రి ఓ మోస్తరు వర్షం కురిసింది. దీంతో సన్నువారిపల్లి ఉన్న బొగ్గేరువాగు స్వల్పంగా ప్రవహించింది. వర్షం రైతులకు అనుకూలమైనందున వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని రోజులుగా ఉష్ణోగ్రత పెరిగిపోయి అవస్థలు పడుతుండగా ఓ మోస్తరు వర్షం నమోదవడంతో మండల ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు.

నేడు మున్సిపల్ ఉపాధ్యాయుల ధర్నా

గూడూరు(రూరల్): గూడూరు మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ పాఠశాలల్లో నెలకొన్న ఉపాధ్యాయుల సమస్యలు, పాఠశాలల్లో సమస్యలు తక్షణం పరిష్కారించాలని కోరుతూ ఈనెల 3వ తేదీ స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు ఫ్యాప్టో నాయకులు మన్నెం నాగేశ్వరరావు, మున్వర్‌బాషా, రహమన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏళ్ల తరబడి నెలకొన్న సమస్యలు ఎప్పటికీ పరిష్కరం కావడం లేదన్నారు. ఈ సమస్యలను అనేక దఫాలు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేక ధర్నా చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

పచ్చని చెట్లపై గొడ్డలి వేటు!

- నిబంధనలకు తిలోదకాలు
- విందూరు వాటర్ వర్క్స్‌లో చెట్లు నరికివేత
- పర్యావరణానికి విఘాతం

గూడూరు: గూడూరులో నిబంధనలకు విరుద్ధంగా పచ్చని చెట్లపై గొడ్డలి వేటు పడుతోంది. పర్యావరణానికి ముప్పు కలిగేలా విందూరు వాటర్ వర్క్సులో భారీ వృక్షాలను నరికేసి పర్యావరణానికి విఘాతం కలిస్తున్నారు. ఓ మొక్కను నాటి వృక్షంగా మలచాలంటే ఎన్నో ఏళ్లు పడుతోంది. ఏళ్ల తరబడి పెరిగిన చెట్లను క్షణాల్లో నిర్ధాక్షిణ్యంగా నరికివేసి అక్రమంగా వాటిని తరలిస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. దీంతో భారీ వృక్షాలు నేలకొరుగుతున్నాయి. వేలం పాటల ద్వారా ఓ రకం చెట్లను పాడుకుని వాటిని అడ్డం పెట్టుకుని పెద్ద వృక్షాలను అక్రమంగా తరలిస్తున్నారు. గూడూరు మున్సిపాలిటీకి సంబంధించి విందూరు వాటర్‌వర్క్స్, వేములపాళెం పంపింగ్ హౌస్ వద్ద జంగిల్ క్లియరెన్స్‌కు సంబంధించి గతేడాది అక్టోబర్ 6వ తేదీన మున్సిపల్ అధికారులు వేలం పాటలు నిర్వహించారు. ఈ వేలం పాటలలో హెచ్చు పాడిన వారికి జంగిల్ క్లియరెన్స్ చేపట్టేలా కౌన్సిల్ అమోదం తెలిపింది. బహిరంగ వేలం నోటీసులో ఆ స్థలాల్లో కర్రతుమ్మ చెట్లను మాత్రమే తొలగించాలని పొందుపరచి ఉంది. బహిరంగ వేలం నోటీసులలో నిబంధనలను తుంగలో తొక్కి వేప, నిద్రగన్నేరు, నల్లతుమ్మ చెట్లను అక్రమంగా నరికి వాటిని టింబర్ డిపోలకు విక్రయిస్తున్నారు. దీనికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి విచారణ చేపట్టి పచ్చని చెట్లను అక్రమంగా నరికేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


విందూరు వాటర్ వర్క్సులో నరికేసిన చెట్లు


పెద్ద వృక్షాలు నరికివేయగా మిగిలిన మొదళ్లు

'వసతి'లో విద్యార్థినుల ఇక్కట్లు


వసతి గృహం వద్ద వాటర్ ట్యాంకరు

గూడూరు: పట్టణంలోని శంకర్‌రెడ్డి వీధిలో ఉన్న బీసీ బాలికల వసతి గృహంలో ఉంటున్న విద్యార్థినులు వివిధ సమస్యలతో తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇటీవల గ్యాస్ లేక భోజనం తయారు చేయకపోవడంతో విద్యార్థినులు పట్టణంలోని హోటళ్ల నుంచి పార్శిళ్లు తెచ్చుకుని తిన్నారు. ప్రస్తుతం రెండు రోజులుగా విద్యుత్ మోటారు మరమ్మతులకు గురవడంతో నీరు లేక అవస్థ అవస్థ పడుతున్నారు. ఈ పరిస్థితిని తెలుసుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పొనకా దేవసేన బుధవారం వాటర్ ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేయడంతో విద్యార్థినులు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. వసతిగృహంలో నిర్వహణ సక్రమంగా లేదని విద్యార్థినులు ఆరోపిస్తున్నారు. మోటారు చెడిపోయినా మరమ్మతులు చేయడంలో అధికారులు విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు వసతిగృహంలో వసతులు కల్పించడంపై అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు.

పాత పింఛను విధానాన్ని అమలు చేయాలి


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న వీఆర్‌వోలు

గూడూరు(టౌన్): పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని వీఆర్‌వోల సంఘం డివిజన్ కార్యదర్శి శ్రీనివాసులు అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో డివిజన్ పరిధిలోని వీఆర్వోలతో సమావేశం నిర్వహించి కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమోటీ వీఆర్వోలు సర్వీసు పరిగణనలోకి తీసుకుని కొత్త పింఛను విధానం నుంచి పాత పింఛను విధానంలోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో హజరత్తయ్య, భక్తవత్సలరెడ్డి, ఆదిశేషయ్య, మురళీ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

దేశం గర్వించదగిన తెలుగుతేజం 'పింగళి'

గూడూరు: భారతదేశ జాతీయ జెండాను రూపొందించిన తెలుగుతేజం పింగళి వెంకయ్య ఆదర్శప్రాయుడని వైసీపీ నాయకుడు బత్తిని విజయకుమార్ అన్నారు. బుధవారం స్థానిక బీసీ బాలుర వసతిగృహంలో ఏపీ స్టూడెంట్స్ ఫెడరేషన్, జై ఆంధ్ర స్టూడెంట్ యూనియన్‌ల ఆధ్వర్యంలో పింగళి వెంకయ్య జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1922 నుంచి 1944 వరకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో పర్యటించి జాతీయ జెండాను రూపొందించారన్నారు. ఈ క్రమంలో నెల్లూరు, గూడూరు ప్రాంతాల్లో పర్యటిస్తున్న సమయంలో మైకాపై పరిశోధనలు చేశారన్నారు. పింగళి వెంకయ్యకు ఈ ప్రాంతంతో అనుబంధం ఏర్పడిందన్నారు. అనంతరం కేకు కట్ చేసి పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో రాజా, వెంకట్, అన్వర్‌బాషా, ముఖర్జీ, మస్తాన్, రమణయ్య, దొరబాబు, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బత్తిని విజయకుమార్

వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం


ఆర్థిక సహాయం చేస్తున్న టోనీ

గూడూరు(టౌన్): స్థానిక శాంతినగర్‌కు చెందిన సుగుణమ్మ కుమారుడి వైద్యఖర్చులకు జనసేన సేవాదళ్ ఇన్‌చార్జి టోని బుధవారం రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుగుణమ్మ కుమారుడు జన్యులోపం వ్యాధితో బాధపడుతున్నారన్నారు. తనవంతు సాయంగా వైద్యఖర్చులకు సాయం అందించామన్నారు. ఈ కార్యక్రమంలో దినేష్, నవాజ్, శ్రావణ్, వినోద్, నరేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

భూసారం ఆధారంగా ఎరువుల వినియోగం

గూడూరు(రూరల్): రైతులు భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగించాలని వ్యవసాయశాఖ ఏవో నాగమోహన్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని కొండాగుంట, వెంకటేశుపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలన్నారు. కౌలు రైతులు, రెవెన్యూ శాఖ, వ్యవసాయ శాఖ అందజేసే పంట సాగు ధ్రువీకరణ పత్రాలు పొంది వ్యవసాయ శాఖ ద్వారా వచ్చే రాయితీలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో హైమావతి, సుధాకర్, శివయ్య, శివప్రసాద్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

చిల్లకూరు: భూసారానికి అనుగుణంగా ఎరువులు వాడుకుంటే మంచి దిగుబడులు పొందుతారని వ్యవసాయశాఖ అధికారి రమణ అన్నారు. మండలంలోని బల్లవోలు, వేళ్లపాళెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమిలో సల్ఫర్ లోపం ఉన్నట్లయితే వేరుశనగ సాగు చేసిన రైతులకు జిప్సం ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. ప్రస్తుతం జీలుగ, పిల్లిపెసర, జనుము పంటలు సాగు చేసుకుని భూమి సారవంతం చేసుకోవాలన్నారు. ఈ పచ్చిరొట్ట విత్తనాలు 75 శాతం రాయితీలో అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటకృష్ణయ్య, చెంచుకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.


గూడూరు(రూరల్): అవగాహన కల్పిస్తున్న ఏవో


చిల్లకూరు: అవగాహన కల్పిస్తున్న రమణ

డిస్కం ఏడీఈగా కృష్ణారెడ్డి బాధ్యతల స్వీకరణ

కోట: చెందోడు డిస్కం ఏడీఈగా కృష్ణారెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. గూడూరు ట్రాన్స్ కో కార్యాలయంలో ఏఈగా పనిచేస్తున్న ఆయన పదోన్నతిపై ఏడీఈగా నియమితులయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న ఏడీఈ బాబురెడ్డిని చిత్తూరు ఏడీఈగా బదిలీ చేశారు. కొత్తగా వచ్చిన ఏఈడీని ట్రాన్స్‌కో ఏఈలు వరప్రసాద్‌రెడ్డి, మాధవరెడ్డి మెమొంటోలతో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట, వాకాడు, చిట్టమూరు మండలాల్లో విద్యుత్ వినియోగదారుల సమస్యలు సకాలంలో పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.


కృష్ణారెడ్డి

సినిమాగైడ్

గూడూరు

శ్రీనివాస్ తేజ:	డీజే
సుందరమహల్:	వాసుకి
సీవీ :	ఫిదా
సంగం:	గౌతమనంద

కోట

ఆర్‌ఆర్‌టి :	ఫిదా
రామ్‌రాజ్:	దండుపాళ్యం -2
అరుణ:	గౌతమనంద

వాహనాల తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న రవాణా శాఖాధికారులు

గూడూరు(రూరల్): మండలంలోని తిప్పవరప్పాడు క్రాస్ రోడ్డు వద్ద బుధవారం రవాణా శాఖ, ఆర్టీసీ అధికారుల ఆధ్వర్యంలో పలు వాహనాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడులలో సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వారికి అధికలోడుతో వెళుతున్న వాహన దారులకు అపరాధ రుసుం విధించారు. ఈ సందర్భంగా నెల్లూరు ఎంవీఐ రవికుమార్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రామకృష్ణ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాపూరు ఆర్టీసీ డిపో మేనేజర్ ఫయాజ్ అహ్మద్, శివకుమార్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు స్వచ్ఛమైనవి



మాట్లాడుతున్న ఉమామహేశ్వరి

గూడూరు: అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి పాలు ఎంతో శ్రేష్టమైనవని సీడీపీవో ఉమా మహేశ్వరి అన్నారు. బుధవారం బాలసదన్‌లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 1 నుంచి ఏడో తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రుపాలు అందించడం వలన బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. దీనివల్ల రొమ్ము కేన్సర్ బారిన పడకుండా ఉంటుందన్నారు. తల్లిపాలు బిడ్డకు ఇవ్వడం వలన కాన్పుకు కాన్పుకు మధ్య ఎడం ఉంటుందన్నారు. గర్భిణులు పౌష్టికాహారాన్ని తీసుకోవడం వలన పాల ఉత్పత్తి పెరుగుతుందన్నారు. బిడ్డలకు పాలివ్వడం వలన తల్లి ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఈ మేరకు గర్భిణులకు అవగాహన కల్పించి పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జ్యోత్స్న, రాజేశ్వరి, రత్న, రమణమణి, సునీత, హెప్సీబా పాల్గొన్నారు.

అంబేద్కర్ భవన నిర్మాణాలు చేపట్టాలి

గూడూరు(టౌన్): గూడూరు, సూళ్లూరుపేట, నెల్లూరులో అంబేద్కర్ భవనాలకు మంజూరైన నిధులను వెచ్చించి వెంటనే భవన నిర్మాణాలు చేపట్టాలని ఏపీ అంబేద్కర్ యూత్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు నాగిశెట్టి ధర్మయ్య అన్నారు. ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌ల్యాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

అంతా అవినీతి మయం!

- ఆరోపణలతోనే బదిలీలు
- గూడూరుకు క్రికెట్ బెట్టింగ్‌ల సెగ
- పోలీస్ వర్గాల్లో కలవరం

గూడూరు(టౌన్): ఉన్నత స్థాయిలో విధులు నిర్వహించే సమయంలో కింది స్థాయి సిబ్బందికి ఆదర్శంగా ఉండాల్సిన అధికారుల చరిత్ర అవినీతి మయంగా మారింది. డివిజన్ స్థాయి అధికారి క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడటంతో గూడూరుకు క్రికెట్ బెట్టింగల సెగ తగిలింది. దీంతో పోలీసు వర్గాల్లో కలవరం మొదలైంది. గతంలో రాజకీయంగా, ఆర్థిక లావాదేవీలతో ఎన్నో అవినీతి ఆరోపణలు ఎదుర్కొని ఓ డీఎస్పీ బదిలీ కాగా, ప్రస్తుతం మరో డీఎస్పీ ఏకంగా క్రికెట్ బెట్టింగ్‌లతో సంబంధాలు ఉన్నాయన్న ఆరోపణలతో వీఆర్‌కు బదిలీ అయ్యారు. రాష్ట్రంలోనే అతి పెద్ద డివిజన్‌గా పేరుపొందిన గూడూరు పోలీస్ సబ్ డివిజన్‌లో అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో డీఎస్పీలుగా పనిచేసిన వారిలో కొందరిపై అనేక ఆరోపణలు వచ్చినా అవి నిగ్గు తేలలేదు. ఈలోగా వారు బదిలీ కావడంతో అవినీతి సమస్య మాసిపోయింది. అయితే ఆరేళ్లగా ఇక్కడ పని చేసిన ఇద్దరు డీఎస్పీలు అవినీతి ఆరోపణలపై బదిలీ అయ్యారు. ప్రస్తుతం జిల్లాను కుదిపేస్తున్న క్రికెట్ బెట్టింగుల వ్యవహారంలో గూడూరు డివిజన్‌స్థాయి పోలీసు అధికారి అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దీంతో డీఎస్పీల బదిలీల విషయం చర్చానీయాంశంగా మారింది. ప్రస్తుతం వీఆర్‌కు వెళ్లిన బాదేపల్లి శ్రీనివాస్ 2014 అక్టోబర్ నుంచి గూడూరులో డీఎస్పీగా విధులు నిర్వహించారు. ఈయనకు ముందు డీఎస్పీగా రెండేళ్లపాటు విధులు నిర్వహించిన చౌడేశ్వరి ఆ సమయంలో సిలికా అక్రమ రవాణాను ప్రోత్సహించడం, బినా మీలతో సిలికా వ్యాపారం, కాటా నడిపారన్న ఆరోపణలు ఎదుర్కొన్నారు. అదేవిధంగా డివిజన్ పరిధిలో ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టడంలో ఉదాసీనత ప్రదర్శించి తద్వారా లబ్ధిపొందారన్న విమర్శలు వచ్చాయి. అలాగే ఆమె సామాజిక వర్గానికి చెందిన రాజకీయ నేతలతో సఖ్యతగా ఉంటూ వారు చేసిన అక్రమ దందాలకు బాసటగా నిలిచారని, 2014 సార్వత్రిక, మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీకి అనుకూలంగా వ్యవహరించారన్న ఆరోపణలు వచ్చాయి. గూడూరు మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నిక సమయంలో వేరే పార్టీకి చెందిన కౌన్సిలర్లు మద్దతు తెలపాలని కోరుతూ బేరసారా లు నడిపినట్లు ఆరోపణలు వచ్చా యి. సిబ్బందితో నెలవారీ మాముళ్లను వసూలు చేసినట్లు నిందలు మూటకట్టుకున్నారు. ఈ క్రమంలో ఆమెపై బదిలీ వేటు పడింది. అతి తక్కువ కాలంలో ప్రతిభ ఆధారంగా పదోన్నతలతో డీఎస్పీ స్థాయికి ఎదిగిన బీ శ్రీనివాస్ గూడూరు డీఎస్పీగా 2014 అక్టోబర్ 12న బాధ్యతలు స్వీకరించారు. వచ్చిన తొలినాళ్లలో విధి నిర్వహాలో మంచి గుర్తింపు సాధించారు. అనేక రాష్ట్రీయ, అంతర్ రాష్ట్రీయ ము ఠాలను పట్టుకుని దేశవ్యాప్తంగా గుర్తింపు పొందారు. ఈ క్రమంలో అనేక పురస్కారాలు అందుకున్నారు. టీడీపీ ప్రభుత్వంలో ముఖ్య నేతలతో సఖ్యతగా ఉండేవారు. మంత్రి పరిటాల సునీత కుటుంబంతో డీఎస్పీకి బంధుత్వం ఉంది. దీంతో టీడీపీ నాయకులతో పరిచయాలు బాగా పెరిగాయి. ఈయన హయాంలో డివిజన్ పరిధిలోని స్టేషన్‌లను ఆధునీకరించే పనులు చేపట్టడంతో పాటు క్రీడలను ప్రోత్సహిస్తూ ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ మంచి పేరు సాధించారు. క్రమేపీ శ్రీనివాస్‌పై అవినీతి ఆరోపణలు పెరిగాయి. సూళ్లూరుపేట ఎస్ఐ జగన్మోహన్‌రావు డీఎస్పీపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం చర్చనీయాంశం అయింది. ఈ ఫిర్యాదుపై పోలీసు ఉన్నతాధికారులు విచారణ చేపట్టగా పలు అవినీతి కార్యక్రమాలకు పాల్పడ్డట్లు ప్రాథమిక ఆధారాలు లభించాయి. దీంతో పాటు ఇసుక అక్రమ రవాణాను ప్రోత్సహించడం, క్రికెట్ బెట్టింగ్‌లు, సిలికా అక్రమ రవాణా, ఎర్రచందనం అక్రమ రవాణా అరికట్టడంలో విఫలం కావడం వంటి ఆరోపణలతో పాటు ఆర్థిక లావాదేవీలు ఉన్నట్లు వెల్లడికావడంతో ఆయనపై బదిలీ వేటు పడింది. అది కూడా మరోదగ్గర పోస్టింగ్ ఇవ్వకుండా వీఆర్‌కు పంపడం విశేషం. ప్రస్తుతం జరుగుతున్న విచారణలో ఇంకెన్ని విషయలు వెలుగు చూస్తాయో వేసి చేడాల్సిందే. దీంతో గూడూరు డీఎస్పీగా రావాలంటే పో లీసు అధికారుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.



శ్రీనివాస్



చౌడేశ్వరి

ఎన్‌సీసీతో ఉజ్వల భవిష్యత్తు

కోట: ఇంజనీరింగ్ విద్యార్థులు ఎన్‌సీసీలో చేరితే వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చని ఎన్‌బీకేఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ విజయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎన్‌బీకేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఎన్‌సీసీ యూనిట్‌ను కల్నల్ మయాంక్ పాస్‌గోలా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సదస్సులో విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్‌సీసీ ద్వారానే విద్యార్థులు భవిష్యత్తులో ఊహించని విజయాలకు బాటలు వేసుకున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రతి విద్యార్థి ఎన్‌సీసీలో చేరాలన్నారు. కళాశాలకు చెందిన 150 మంది విద్యార్థులు దేహదారుఢ్య పరీక్షలకు హాజరు కాగా వారిలో 60 మందిని ఎన్‌సీసీ యూనిట్‌లోకి తీసుకున్నారని, వీరికి మూడు సంవత్సరాల పాటు శిక్షణ ఇచ్చి ప్రశంస పత్రాలు అందజేస్తారని తెలిపారు. ఎన్‌సీసీ కార్యక్రమాలను కళాశాల కరస్పాండెంట్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ప్రోత్సహిస్తున్నారన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రతి విద్యార్థి అటువైపుగా అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ ప్రోగ్రామ్ అధికారి జీ మాధవయ్య, హెచ్‌వోడీ డాక్టర్ హరనాథ్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ మల్లికార్జున్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డైరెక్టర్ విజయ్‌కుమార్‌రెడ్డి

• ఇంటర్వ్యూ



భూముల విలువ పెరగడంతో లబ్ధిదారుల అనాసక్తి

● రోజ్‌మాండ్, తహసీల్దార్

? భూమి కొనుగోలు పథకంపై ఎస్సీ లబ్ధిదారులు ఆసక్తి చూపుతున్నారా.

! భూమి కొనుగోలు పథకంపై ఎస్సీ లబ్ధిదారులకు కొంతమేర అవగాహన తగ్గిందనే చెప్పాలి. దీనికి తోడు భూముల విలువలు విపరీతంగా పెరగడం వల్ల ఈ పథకంపై అనాసక్తి చూపుతున్నారు.

? మండలంలో భూముల విలువలు పెరిగాయా.

! మండలంలోని భూములు దాదాపుగా డెల్టా కిందకు వస్తాయి. ఎకరం భూమి విలువ రూ. 20 నుంచి రూ.25 లక్షల వరకు ఉంది.

? భూమి కొనుగోలు పథకంలో నిబంధనలు ఏమిటి.

! భూమి కొనుగోలు పథకంలో కేవలం ఎస్సీలకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తాం. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రూ.15 లక్షల విలువ చేసే మాగాణి భూమి, రూ.9 లక్షల విలువ చేసే మెట్టభూమి మంజూరు చేసారు. ఇందులో కార్పొరేషన్ 75 శాతం సబ్సిడీ ఇస్తుంది. లబ్ధిదారుడి వార్షికాదాయం, వయోపరిమితులను కూడా పరిగణలోకి తీసుకుంటాం.

- కోట

వేతన సవరణ కోసం ఎల్‌ఐసీ ఉద్యోగుల నిరసన

గూడూరు(టౌన్): ఎల్‌ఐసీలో పనిచేస్తున్న ఉద్యోగుల వేతన సవరణ చేపట్టాలని ఐసీఈయూ ఆధ్వర్యంలో స్థానిక ఎల్‌ఐసీ కార్యాలయంలో బుధవారం భోజన విరామ సమయంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి గోపీ మాట్లాడుతూ ఎల్‌ఐసీ ఉద్యోగులు చాంబర్ ఆఫ్ డిమాండ్స్‌కు సంబంధించి నిరసన వ్యక్తం చేశామన్నారు. అనంతరం ఉన్నతాధికారులకు వినతిపత్రం అందజేశామన్నారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి వేతన సవరణ అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దశరథరామయ్య, మహబూబ్‌బాషా, రామ్మోహన్‌రావు, పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న ఎల్‌ఐసీ ఉద్యోగులు

12వ రోజుకు ఎమ్మార్పీఎస్ రిలే దీక్ష

గూడూరు: స్థానిక గ్రామసేవకుల భవనం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష బుధవారానికి 12వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద కృష్ణయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేర రాష్ట్ర వ్యాప్తంగా రిలే నిరాహార దీక్ష చేస్తున్నామన్నారు. తమ దీక్షలకు పలు ప్రజాసంఘాలు మద్దతు తెలుపుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ఎస్సీ వర్గీకరణ బిల్లుకు పార్లమెంటులో చట్టబద్ధత అయ్యేలా చూడటమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధించేంత వరకు అలుపెరగని పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెంచలయ్య, శ్రీనివాసులు, నాగరాజు, హరికృష్ణ, ప్రసాద్, అంకయ్య, నాగేంద్ర, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.




రిలే దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

యల్లశిరిలో తల్లిపాల వారోత్సవాలు

చిట్టమూరు : యల్లశిరి ఎగువ గిరిజనకాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు జరిగాయి. అంగన్‌వాడీ కార్యకర్తలు నాగూరమ్మ, పద్మమ్మ ఆధ్వర్యంలో చిన్నారులతో కలసి గిరిజన కాలనీలో ప్లకార్డులు చేతపట్టి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిషోర బాలికలు, చిన్నారులు, తల్లులు, పాల్గొన్నారు. అనంతరం పౌష్టికాహారం గురించి వివరించారు. పుట్టిన వెంటనే బిడ్డలకు ముర్రిపాలు తాగించడం ఎంతో శ్రేష్ఠమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు రాజ్‌మణి, రమణమ్మ, తదితరులు ఉన్నారు.

ఎన్నికలప్పుడే 'బీడీ'

- పాలకుల వివక్షకు గురవుతున్న బీడీ కాలనీ
- కనీస సదుపాయాలు లేవంటున్న స్థానికులు



అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ



ఇళ్లమధ్య మురుగు నిల్వ



బురదమయంగా బీడీ కాలనీ ప్రధాన రహదారి

నాయుడుపేటరూరల్ : నిరుపేదలను అభివృద్ధి పథంలో నడిపిస్తామనే నేతలు బీడీ కాలనీ మాత్రం కనిపించడం లేదు. ఇక్కడ అడుగడుగునా సమస్యలే దర్శనమిస్తున్నాయి. కేవలం ఎన్నికల సమయాల్లో మాత్రమే నాయకులకు బీడీ కాలనీ గుర్తుకు వస్తుందని స్థానికులు విమర్శలు చేస్తున్నారు. మిగతా సమయాలలో కాలనీని పట్టించుకునే నాధుడే లేడని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నాయుడుపేటలోని బీడీకాలనీలో కనీస సదుపాయాలు కూడా కానరావడం లేదు. ఈ కాలనీలో దాదాపు 500 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. వీరంతా బీడీ కార్మికులు, కూలీలు, ఆటో, రిక్షా, భవన నిర్మాణ కార్మికులు తదితరులు ఉన్నారు. కాలనీలో దాదాపు 2వేల మంది జనాభా నివసిస్తున్నారు. కాలనీలో రోడ్లంతా బురదమయంతో అస్తవ్యస్తంగా ఉన్నాయి. సిమెంట్ రోడ్లు లేకపోవడంతో రోడ్లు ఎగుడుదిగుడుగా ఉన్నాయి. కొన్నిచోట్ల విద్యుత్‌దీపాలు వెలగకపోవడంతో చిమ్మచీకట్లు అలుముకొని ఉన్నాయి. ఈ పరిసర ప్రాంతాలలో అధికంగా చెట్లు, చేమలు అలుముకొని ఉన్నాయి. దాంతో పాముల బెడద ఎక్కువగా ఉందని స్థానికులు వాపోతున్నారు. చెట్లు చేమలను తొలగించాలని వారు కోరుతున్నారు. డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో ఎక్కడ మురుగు అక్కడే నిల్వచేరుతుంది. కొంత మంది ఇంటి ముందు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకొని ఉన్నారు. కలుషితాల నడుమే తాగునీరు కొళాయి ఉంది. అవి కూడా మరమ్మతులకు గురై ఉన్నాయి. కాలనీలో తాగునీటి కోసం నాలుగు చేతిబోర్లు ఉన్నా ఒకటి మాత్రమే పనిచేస్తూ ఉంది. కొళాయిల్లో తాగునీరు అర్ధ రాత్రి వేళల్లో ఒక గంటమాత్రమే వస్తాయని తాగునీటికి అవస్థలు పడుతున్నామని స్థానిక మహిళలు వాపోతున్నారు. ట్యాంకర్ల ద్వారా వస్తున్న నీరు చాలకపోవడంతో నానాఇబ్బందులకు గురవుతున్నామన్నారు. ఇకనైనా పాలకులు, అధికారులు తమకు మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.

బోర్లకు మరమ్మతులు చేయండి



తాగునీటి కోసం కాలనీలో ఉన్న నాలుగు చేతిబోర్లల్లో ఒకటి మాత్రమే పనిచేయడంతో తాగునీటికి నానాఅవస్థలు పడుతున్నామన్నారు. అధికారులు చొరవ తీసుకొని మిగతా ఉన్న మూడు బోర్లను మరమ్మతులు చేయాలని కోరుతున్నాం.

- ఎ. బాబు

రోడ్లు బురదమయం



కాలనీలో సిమెంట్‌రోడ్లు లేకపోవడంతో చినుకుపడితే రోడ్లు బురదమయంగా మారి నడిచేందుకు చాలా ఇబ్బందులకు గురవుతున్నాం. వెంటనే కాలనీలో సిమెంట్ రోడ్లను ఏర్పాటు చేయాలి.

- కోటమ్మ

తాగునీటి కోసం కటకట



కాలనీలో తాగునీటి కోసం కటకట లాడుతున్నాం. నగరపంచాయతీ అధికారులు అర..కొరగా ట్యాంకర్ల ద్వారా నీటిని ఏర్పాటు చేస్తున్నారు. ఆ నీరు అవసరాలకు సరిపడా చాలడం లేదు. అర్ధరాత్రి వేళల్లో కొళాయిల్లో వచ్చే నీటిని సమయం పెంచాలని కోరుతున్నాం.

- షాకిరా

వైస్ ఎంపీపీ ఆత్మహత్య కేసులో ఒకరి అరెస్టు

ఓజిలి: ఓజిలి మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు జగన్నాటి లక్ష్మి ఆత్మహత్య కేసులో రాజుపాళెంకు చెందిన ఓబులు మణిని బుధవారం అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ విజయకుమార్ తెలిపారు. మృతురాలు లక్ష్మి ఇచ్చిన వాంగ్మూలం మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసినట్లు ఆయన తెలిపారు. పండ్లూరు క్రాస్‌రోడ్ వద్ద ఉండగా మణిని అరెస్టుచేసి విచారణ కోసం నాయుడుపేట కోర్టుకు తరలించామన్నారు. కేసును విచారించిన మీదట న్యాయమూర్తి నిందితుని రిమాండ్‌కు పంపారని ఆయన తెలిపారు.

తాగునీటి పథకాలు ప్రారంభం



తాగునీటి పథకానికి పూజ చేస్తున్న భవానీ రెడ్డి

నాయుడుపేట : నాయుడుపేట మండలం మేనకూరులో బుధవారం భవానీరెడ్డి సర్పంచ్ విమల సహకారంతో ఏర్పాటు చేసిన రెండు తాగునీటి పథకాలు ప్రారంభమయ్యాయి. ఈ పథకాలను విజయ పాల డెయిరీ డైరెక్టర్ భవానీరెడ్డి ప్రారంభించారు. 30 అడుగుల నుంచి భూగర్భజలాలు 50, 60 అడుగులకు పడిపోవడంతో తీవ్ర నీటి ఎద్దడి నెలకొందని, అందుకోసం మేనకూరులో తాగునీటి పథకాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షులు నల్లు కస్తూరయ్య, మునిహర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

బుచ్చిరెడ్డిపాళెంరూరల్ : జొన్నవాడ రీచ్‌నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఓ ట్రాక్టర్‌ను బుధవారం బుచ్చి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జొన్నవాడ రీచ్‌నుంచి కలిగిరికి చెందిన ఓ ట్రాక్టర్ ద్వారా ఇసుక తరలిస్తుండగా స్థానికులు వీఆర్వోకు సమాచారం అందించారు. ఈమేరకు ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీసులకు అప్పగించినట్లు తెలిసింది.

వైద్యరత్న అవార్డు గ్రహీతకు సన్మానం

నాయుడుపేట : వైద్యరత్న అవార్డు గ్రహీత, యుగంధర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అధినేత డాక్టర్ యుగంధర్‌ను పలువురు బుధవారం సన్మానించారు. అమ్మచారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు చదలవాడ మోహన్‌కృష్ణశర్మ ఆధ్వర్యంలో పలువురు యుగంధర్ ఆసుపత్రిలో ఆయనను కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా చదలవాడ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉత్తమ వైద్య సేవలు అందించినవారిలో డాక్టర్ యుగంధర్ ఎంపికకావడం ఈ ప్రాంత ప్రజలకు గర్వకారణమన్నారు. ఆంధ్రప్రదేశ్ మాజీముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ రోశయ్య చేతులుమీదుగా వైద్యరత్న అవార్డు డాక్టర్ యుగంధర్ అందుకోవడం ఆయన వైద్యసేవలకు మరింత బాధ్యత పెరిగిందన్నారు. అనంతరం డాక్టర్ యుగంధర్ మాట్లాడుతూ తనకు అందిన అవార్డుతో తనపై బాధ్యత పెరిగిందని, ఈ మేర శక్తి వంచనలేకుండా వైద్యసేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఐ జగదీష్, ముత్యాల్‌రెడ్డి, భాస్కర్, ప్రసాద్, బాబ్జి, హేమంత్, చరణ్ తదితరులు ఉన్నారు.



డాక్టర్ యుగంధర్‌ను సన్మానిస్తున్న చదలవాడ, తదితరులు

బస్టాండ్ దుకాణాలపై అధికారుల దాడులు



మత్తు పదార్థాలను తగులబెడుతున్న ఆర్టీసీ అధికారులు

నాయుడుపేటరూరల్ : ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో గుట్కాలు, పాన్‌పరాగ్‌లు, సిగరెట్‌లు అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో గూడూరు ఆర్టీసీ డిపో మేనేజర్ అనిల్ బుధవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ప్రాంగణంలో ఉన్న ఓ దుకాణంలో పరిశీలించగా పాన్‌పరాగ్‌లు, గుట్కాలు ఉండటంతో వాటిని దుకాణం ఎదురుగా వేసి కాల్చివేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపో మేనేజర్ అనిల్ మాట్లాడుతూ ఆర్టీసీ ప్రాంగణంలో ఎలాంటి మత్తు పదార్థాలకు సంబంధించిన వస్తువులను అమ్మకూడదని దుకాణ యజమానులకు నోటీసుల ద్వారా తెలిపామని, అయినా కూడా అమ్మకాలు జరపడంతో ఈ దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కేసు నమోదు చేసినా కూడా అమ్మకాలు జరిపితే షాపుల లైసెన్స్‌లను తొలగిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఖాసీం, సిబ్బంది శ్రీధర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

వేగవంతంగా రెవెన్యూ రికార్డుల సర్దుబాట్లు

నాయుడుపేటరూరల్ : కలెక్టర్ ముత్యాలరాజు జిల్లాలో వినూత్నంగా చేపట్టిన ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్స్ ప్రకారం నాయుడుపేట ఆర్డీవో కార్యాలయం పరిధిలోని భూరికార్డుల జాబితా సిద్ధమవుతోంది. నాయుడుపేట, తడ, సూళ్లూరుపేట, దొరవారిసత్రం, పెళ్లకూరు, ఓజిలి మండలాల్లోని రెవెన్యూ రికార్డులను వేగవంతంగా ప్రభుత్వ భూములు, పట్టాభూములు, అసైన్డ్‌మెంట్, అటవీపొరంబోకులు, వాగుపొరంబోకులు, మేతపొరంబోకులు తదితర భూస్వభావాలపై వేగవంతంగా రికార్డులను తనిఖీ చేసి ఆమేర నూతన జాబితాను అధికారులు తయారు చేస్తున్నారు. ఆర్డీవో శీనానాయక్ పర్యవేక్షణలో రెవెన్యూ రికార్డులను పరిశీలిస్తున్నారు. భూముల హక్కుదారులు, అనుభవదారులను పరిశీలించి ఆమేర సర్దుబాటులు చేస్తున్నారు. రెవెన్యూ సమస్యలపై ఆయా ప్రాంత ప్రజల అర్జీలను స్వీకరించి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి ఆమేర నూతన రికార్డులను ఏర్పాటు చేస్తున్నారు.



రికార్డులను సరిచేస్తున్న రెవెన్యూ సిబ్బంది

భూములు పరిశీలించిన ఆర్డీవో

పెళ్లకూరు : మండల పరిధిలోని బంగారంపేట, చెన్నప్పనాయుడుపేట గ్రామాల రెవెన్యూ పరిధిలోని పలు భూములను ఏపీఐఐసీకి అప్పగించేందుకు ఆర్డీవో శీనానాయక్ పరిశీలించారు. మండలంలో అర్లమాల, ఆర్లపాడు, శిరసనంబేడు, తదితర గ్రామాల్లో సుమారు 2,500 ఎకరాల అసైన్‌మెంట్ భూములను ఏపీఐఐసీకి అవసరం అయినందున ఆయా గ్రామాల పరిధిలో ఉన్న భూములను పరిశీలించారు. అలాగే రెవెన్యూ రికార్డులను భూములపై ఉన్న యజమానుల వివరాలను రెవెన్యూ సిబ్బంది సేకరిస్తున్నారు. ఆర్డీవో వెంట తహసీల్దార్ నాగరాజలక్ష్మి, వీఆర్వోలు, తదితరులు ఉన్నారు.

సహజసిద్ధ సాగు వైపు మొగ్గు చూపండి

● రైతుశిక్షణలో వ్యవసాయశాఖ ఏడీఏ రాజగోపాల్



వేపగింజల కషాయం తయారీని వివరిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

దొరవారిసత్రం: రైతులు రసాయనిక ఎరువుల వినియోగానికి స్వస్తి పలికి సహజసిద్ధ వ్యవసాయ సాగు వైపు మొగ్గు చూపాలని జిల్లా వ్యవసాయ శాఖ రైతుశిక్షణ కేంద్రం ఏడీఏ రాజగోపాల్ కోరారు. దొరవారిసత్రం మండలం సూరపుఅగ్రహారం గ్రామంలో బుధవారం రైతులకు అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సూళ్లూరుపేట వ్యవసాయశాఖ ఏడీఏ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిక్షణలో ఆ గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్‌పీఎం దుకాణంలో కషాయాల తయారీపై అవగాహన కల్పించారు. రసాయనిక ఎరువులను లీటర్ల కొద్ది తీసుకువచ్చి పొలాల్లో పిచికారి చేసి ఆహార ధాన్యాలను కలుషితం చేయడమే కాక, భూమిలోని పోషకాలను పాడుచేస్తున్నామని ఈ సందర్భంగా రైతులకు తెలియజేశారు. ప్రకృతిలో లభ్యమయ్యే ఆకులు, పశువుల మూత్రం, పేడ, పుట్టమట్టి వంటి వాటితో ఎరువులు, పిచికారి మందులను తయారు చేసుకుని క్రిమిసంహారక మందులుగా వినియోగించుకోవచ్చని తెలిపారు. వేపగింజలతో కషాయం తయారీని ప్రత్యక్షంగా చేసి చూపించారు. రైతులు సహజసిద్ధ వ్యవసాయ సాగుపై శిక్షణ పొందాలని, అందుకు ప్రభుత్వం ప్రత్యేక శిక్షణలు ఇస్తుందని తెలిపారు. గ్రామంలో రైతులకు పిచికారి మందుల కోసం కషాయాలు అందుబాటులో ఉండేలా ఎన్‌పీఎం దుకాణం ఏర్పాటు చేయగా, ఆ దుకాణంలో లభ్యమయ్యే కషాయాలను వినియోగించుకుని పంటలు పండించాలని ఈ సందర్భంగా రైతులను కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆత్మ ప్రాజెక్టు బీటీఎం భారతి, దొరవారిసత్రం వ్యవసాయశాఖ ఎంపీఈవో గ్రేస్, ఎన్‌పీఎం దుకాణం రైతు సుబ్రమణ్యం పాల్గొన్నారు.

తల్లిపాలతో రోగ నిరోధకశక్తి



గర్భిణులకు పౌష్టికాహారం అందిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

సూళ్లూరుపేట : బిడ్డలకు తల్లిపాలు పట్టిస్తే రోగనిరోధకశక్తి కలిగి బిడ్డలు ఆరోగ్యంగా పెరుగుతారని ఐసీడీఎస్ సీడీపీవో ఈశ్వరమ్మ గర్భిణీలకు తెలిపారు. తల్లిపాల వారోత్సవాలను బుధవారం సూళ్లూరుపేట, గణపతినగర్, రాజీవ్‌నగర్, అంగన్‌వాడీ కేంద్రాలలో నిర్వహించారు. తల్లిపాల శ్రేష్టతను ఈ సందర్భంగా వివరించారు. గర్భిణీలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, బిడ్డ తల్లులు,గర్భిణీలు పాల్గొన్నారు.

సీజేఎఫ్ఎస్ భూముల పరిశీలన



రెవెన్యూ సిబ్బందితో మాట్లాడుతున్న గూడూరు ఆర్డీవో

చిట్టమూరు : మండలంలోని ఆరూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని రాఘవారిపాళెం గ్రామంలో ఉన్న సీజేఎఫ్ఎస్ ప్రభుత్వ భూములను గూడూరు ఆర్డీవో అరుణ్‌కుమార్ బుధవారం పరిశీలించారు. సర్వేనెంబరు 432లో ఉన్న సీజేఎఫ్ఎస్ అసైన్‌మెంట్ భూముల్లో ఆక్వాసాగు చేస్తున్న నేపథ్యంలో ఆ గుంటలను పరిశీలించి నిరుపేదలు సాగుచేస్తున్నారా...లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట తహసీల్దార్ చంద్రశేఖర్, ఆర్ఐలు శ్రావణ్, ప్రశాంత్, వీఆర్వోవో పోలయ్య, సర్వేయర్ ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ



విద్యార్థులకు స్కూల్‌బ్యాగులు పంపిణీ చేస్తున్న దాతలు

సూళ్లూరుపేట : మున్సిపల్ పరిధిలోని పందలగుంట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బుధవారం కృష్ణాఫౌండేషన్, సూళ్లూరుపేట సేవాసమాఖ్య స్కూల్‌బ్యాగులు, పలకలు, మిఠాయిలు పంపిణీ చేశారు. కృష్ణాఫౌండేషన్ నాగరాజు, సి. మునికృష్ణయ్య, ఎస్ఎస్ఎస్ ప్రతినిధి ఉస్మాన్‌బాషా, సమరసత దామోదర్, బి. విజయ, కౌన్సిలర్ వి. సరసమ్మ పాల్గొన్నారు. దాతలకు హెచ్ఎం నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు.

కాలుష్య తనిఖీ కేంద్రం ప్రారంభం

కోవూరు: జాతీయ రహదారి పక్కన ఆర్‌కే పెట్రోలు బంకు ఆధ్వర్యంలో పొల్యూషన్ చెకింగ్ కేంద్రాన్ని బుధవారం డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ శివరామప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో హెచ్‌పీ డీజీఎం శ్రీనివాస్ , సీనియర్ రీజనల్ మేనేజర్ ఎం.ఎన్.శ్రీనివాస్, పెట్రోలు బంకు అధినేతలు రవికుమార్‌చౌదరి, సురేష్‌చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

నెర్రికాలువ ఆక్రమణలపై అధికారుల సర్వే



సర్వే చేస్తున్న నాయుడుపేట, సూళ్లూరుపేట సర్వేయర్లు

సూళ్లూరుపేట : సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలో నెర్రికాలువ ఆక్రమణలను సర్వే చేస్తున్నారు. నెర్రికాలువ ఆక్రమణలకు గురైపోవడంతోపాటు పట్టణంలోని మురుగునీరు ఈ కాలువలోనే కలుస్తుండటంతో రైతులు ఆందోళన చేసిన విషయం తెలిసిందే. మురుగునీరు నెర్రికాలువలో కలవకుండా అడ్డుకోవడంతో పలు గృహాలను ఈ నీరంతా ఇటీవల చుట్టుముట్టిన విషయం తెలిసిందే. చివరికి మున్సిపల్ అధికారులు, కాలువలో పూడికను తొలగించి నీరు సజావుగా వెళ్లేలా చేస్తామన్న హామీతో ఈ వివాదం సర్దుమణిగింది. ఈ నేపథ్యంలో చెరువులకు నీరందించే ఈ నెర్రికాలువ ఆక్రమణలను నివారించేందుకు కలెక్టర్ సర్వే చేయమని ఆదేశించారు. ఆమేరకు నాయుడుపేట డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ శ్రీరామమూర్తి, సూళ్లూరుపేట సర్వేయర్ కంజాక్షరం, ఇరిగేషన్ ఏఈ వెంకటేశ్వర్లతో కలసి ఆక్రమణలను సర్వే చేసే కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. కీర్తి ఎన్‌క్లేవ్ వద్ద నుంచి చెంగాళమ్మ ఆలయం వరకు ఈ నెర్రికాలువ గట్టుపై శాశ్వత కట్టడాలు సైతం ఉన్నట్లు గుర్తించారు. సర్వేరాళ్లను ఏర్పాటు చేయిస్తున్నారు. ఈ ఆక్రమణలపై కలెక్టర్‌కు నివేదిక ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు.

వేనాడు దీవిలో పర్యటించిన అధికారులు

తడ : అటవీశాఖ అడిషనల్ కన్జర్వేటర్ బీకే సింగ్ బుధవారం వేనాడు దీవిలో పర్యటించారు. వేనాడు దీవిలో పర్యాటక రంగ అభివృద్ధి కోసం అధికారులు నిర్ణయించిన ప్రదేశాలను ఆయన పరిశీలించారు. అనంతరం వేనాడుదీవిలోని దావూద్‌షావలి అల్లాతాతా దర్గాను దర్శించుకున్నారు. బాబా సమాధి వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆయనతోపాటు వన్యప్రాణి విభాగం డీఎఫ్‌వో హిమశైలజ, అటవీ సిబ్బంది ఉన్నారు. అలాగే ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ కేవీ నాగజ్యోతి ఇరకందీవిలో పర్యటించారు. అక్కడ ఏర్పాటు చేసి ఉన్న ఆర్వోప్లాంట్‌ను పరిశీలించారు. ఆమె వెంట ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ నందకుమార్, జేఈఈ సురేష్, తదితరులు ఉన్నారు.



బాబా సమాధి వద్ద ప్రార్థన చేస్తున్న అటవీశాఖ అడిషనల్ కన్జర్వేటర్

ఆటోడ్రైవర్ల కడుపు కొట్టొద్దు..

● సీఐ రత్తయ్యకు సీఐటీయూ నేతల వినతి



సీఐతో మాట్లాడుతున్న సీఐటీయూ నేతలు

నాయుడుపేటరూరల్ : ఏ రోజుకారోజు ఆటో నడుపుకొని జీవించే డ్రైవర్ల కడుపు కొట్టద్దని సీఐటీయూ నాయకులు పోలీసులను కోరారు. తనిఖీల నిమిత్తం ఆటోలను అదుపులోకి తీసుకున్న పోలీసుల జాప్యం లేకుండా కోర్టుకు హాజరుపర్చాలని సీఐటీయూ మండల కార్యదర్శి ముకుంద, ఆటో యూనియన్ నాయకులు నాయుడుపేట పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రత్తయ్యకు వినతిపత్రం అందజేశారు. వాహనాల తనిఖీల నిమిత్తంలో భాగంగా సరైన పత్రాలు లేని ఆటోలను అపరాధ రుసుం విధించకుండా అగ్నిమాపక కార్యాలయం వద్ద, సబ్ ట్రెజరీ కార్యాలయం వద్ద ఉంచడంతో ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఆటో నడిపితేనే తమ కుటుంబం గడుస్తుందని, అటువంటిది ఆటోలు రోజుల తరబడి వినియోగం లేకపోవడంతో కుటుంబాలు పస్తులు ఉండాల్సి వస్తుందని పలువురు ఆటోడ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన సీఐ రత్తయ్య ఆటోల కేసుల విషయంలో ఎటువంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని ఇకపై మరింత వేగవంతంగా చర్యలు తీసుకొని ఆటో కార్మికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రవినాయక్, ఆటో కార్మికసంఘ నాయకులు, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

నాయుడుపేట

సీఎస్‌తేజ :	దండుపాళ్యం
మురారి :	మాయమాల్
శ్రీవెంకటేశ్వర :	ఫిదా

సూళ్లూరుపేట

శ్రీలక్ష్మి :	ఫిదా
ఎన్‌వీఆర్ :	దండుపాళ్యం

7న పొదలకూరులో చేనేత దినోత్సవం

పొదలకూరు: పట్టణంలో రామమందిరం వీధిలోని నిర్మలానందబాబా నిత్యయోగా సాధనా కేంద్రంలో ఈ నెల 7వ తేదీ ఉదయం 9గంటలకు చేనేత దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు బీజేపీ చేనేత సెల్ రాష్ట్ర కో-కన్వీనర్ చింతగింజల చినసుబ్రహ్మణ్యం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ చేనేత దినోత్సవంలో నేత వృత్తి, చేనేత కార్మికుల కష్టాలపై చర్చించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రయివేట్ ఉద్యోగులు, వ్యాపారస్తులు, చేనేత కార్మికులు పాల్గొనాలని ఆయన కోరారు.

● ఇంటర్వ్యూ



ఈ నెలలో వరి విత్తనాల పంపిణీ

● శేషగిరిరావు, వ్యవసాయాధికారి

? టార్పాలిన్ పట్టల పంపిణీ ఎప్పటి నుంచి చేస్తారు...

!. చాలా మంది రైతులు టార్పాలిన్ పట్టలు కోసం డీడీ ద్వారా నగదు చెల్లించారు. ఇందుకు సంబంధించి ఇండెంట్ పంపాం. మరో 15 రోజులు పట్టే అవకాశం ఉంది.

? వరి విత్తనాలు సకాలంలో అందిస్తారా...

!. మండలంలో వరి సాగు చేసేందుకు ఇంకా సమయం ఉంది. వచ్చే నెలాఖరు నాటికి వరి విత్తనాలు పంపిణీ చేస్తాం. రైతులకు సక్రమంగా సకాలంలో అందించేలా చర్యలు తీసుకుంటాం.

? పిల్లిపెసర విత్తనాల పంపిణీ ముగిసిందా...

!. తొలకరి జల్లులు పడుతున్నప్పుడే పిల్లిపెసర తీసుకెళ్లిన రైతులు చల్లుకోవాలి. ఇదే మంచి అదును. చాలా మంది రైతులకు అందించాం.

? బయోమెట్రిక్ విధానంపై రైతుల అభిప్రాయం...

!. ప్రభుత్వం కొత్తగా విత్తనాల పంపిణీకి పెట్టిన బయోమెట్రిక్ విధానంపై మొదట్లో రైతులు అసంతృప్తి వ్యక్తం చేశారు. తరువాత దీని వల్ల రెవెన్యూ రికార్డులు సరిచేసుకోగలిగామని, రాబోయే రోజుల్లో సబ్సిడీలకు ఇబ్బందులు లేకుండా పోయాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- మనుబోలు

●థర్మల్ కాలుష్యంతో వాగర్త దళితవాడ విలవిల
●అనారోగ్యాల బారిన జనం
●కాపాడాలని వేడుకోలు

బతుకులు బూడిదమయం

ముత్తుకూరు: స్వచ్ఛమైన గాలి, ప్రశాంతమైన వాతావరణం, పచ్చని భూములు ఆ వాడ సొంతం. ఇది ఒకప్పటి మాట. ప్రస్తుతం ఆ వాడను 'థర్మల్' బూడిద కమ్మేసింది. ఎక్కడ చూసినా బూడిదమయం. ఏ చెట్టును పట్టుకున్నా అంగుళం మందాన పేరుకుపోయిన బూడిదే. ఇదీ ముత్తుకూరు మండలం పైనాపురం వాగర్త దళితవాడ పరిస్థితి. శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ కేంద్రం, సెంబ్‌కార్ప్ గాయత్రి థర్మల్ కేంద్రాల మధ్యలో ఈ దళితవాడ ఉంది. థర్మల్ కేంద్రాల నిర్మాణం కోసం ఆ ప్రాంతవాసులు తమ భూములిచ్చారు. అభివృద్ధిలో వారు భాగస్వాములయ్యారు. తమతోపాటు తమ బిడ్డల జీవనోపాధి మెరుగుపడుతుందని భావించారు. ప్రస్తుతం పరిస్థితులు అందుకు భిన్నంగా మారిపోయాయి. చుట్టూ థర్మల్ కేంద్రాల నిర్మాణంతో ఊపిరి ఆడక ఇబ్బందులు పడుతున్నారు. ఆహార పదార్థాలపై మూత వేయడంలో కాస్త ఆదమరిస్తే చాలు. బూడిదమయమవుతోంది. అలాంటి భోజనాన్నే గత్యంతరం తింటున్నామనీ, కలుషితమైన గాలి పీలుస్తున్నామనీ, రోగాలు కొని తెచ్చుకుంటున్నామని ఆవేదన చేస్తున్నారు. గాలిలో కలిసే బూడిద పీల్చడంతో శ్వాసకోశ వ్యాధులు ప్రబలే ప్రమాదం అధికమని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. థర్మల్ కేంద్రాల నుంచి కాలుష్యం రాకుండా నివారిస్తామని యాజమాన్యాలు హామీ ఇచ్చినా గాలికి వదిలేశాయి. కాలుష్య నియంత్రణ మండలి అధికారులూ పట్టించుకోవడం లేదు. యాజమాన్యాలు నిర్లక్ష్యంగా ఉంటూ కాలం వెళ్లబుచ్చుతున్నాయి. ఫ్యాక్టరీల నిర్మాణ సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసి తమను ఆదుకోవాలని దళితవాడ వాసులు వేడుకొంటున్నారు. అధికారులు స్పందించి ఆదుకోవాలని కోరుతున్నారు.


పైనంపురం వాగర్త దళితవాడ గ్రామం


జెన్‌కో థర్మల్ కేంద్రం

తిండి తినలేకున్నాం



థర్మల్ కాలుష్యం దెబ్బకు తిండి కూడా తినలేకున్నాం. తినే ఆహారంపై బూడిద పేరుకుపోతోంది. మూతలు పెట్టినా తప్పించుకోడానికి వీలులేని దుస్థితి. పీల్చే గాలి, తినే తిండి కాలుష్యంతో నిండిపోవడంతో అనారోగ్యం పాలవుతున్నాం. శ్వాసకోశ వ్యాధులు అధికమయ్యాయి.

- దాసరి రమేష్, గ్రామస్థుడు

పచ్చని చెట్లు వాడిపోతున్నాయి

ఇంటిలో ఉన్న పచ్చని చెట్లు బూడిద దెబ్బకు వాడిపోతున్నాయి. ఇళ్లలో కూరగాయలు, ఆకుకూరలు పెంచడం మానుకున్నాం. ఏ కొమ్మ చూసినా బూడిద పేరుకుపోయి కనిపిస్తోంది. చెట్లు బతకడంలేదు. బూడిద భయంతో అన్నింటిపైనా పట్టలు కప్పుకోవాల్సి వస్తోంది.

- పెడకాల నర్సింహ, గ్రామస్థుడు



తల్లి పాలే బిడ్డకు శ్రీరామరక్ష

మనుబోలు: శిశువు జన్మించిన గంట నుంచే తల్లి ముర్రుపాలు తాగించాలని, అవే బిడ్డకు శ్రేష్ఠమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అన్నపూర్ణ అన్నారు. బుధవారం మండలంలోని జట్లకొండూరు అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ తల్లుల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ ప్రతి ఏడాది ఆగస్టు ఒకటో తేదీ నుంచి 7వ తేదీవరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది తల్లిపాల సంస్కృతి, సుస్థిర ప్రోత్సాహకంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. శిశువుకు ఆరు నెలల వరకే కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలన్నారు. తరువాత తల్లిపాలతో పాటు అదనపు ఆహారం ఇవ్వాలన్నారు. అనంతరం బాలింతలకు శిశువులకు పాలు ఇచ్చే విధానాలపై, వాటి అవసరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు సుబ్బరావమ్మ, విజయమ్మ, వెంకటసుబ్బమ్మ, పెంచలమ్మలు పాల్గొన్నారు.

వెంకటాచలం: తల్లి పాలతోనే బిడ్డకు సంపూర్ణ రక్షణ లభిస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతిలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం పూడిపర్తి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవంలో పాల్గొని ఆమె మాట్లాడారు. తల్లిపాలల్లో బిడ్డకు జీవితాంతం సరిపడే పోషకాలున్నాయని అనేక పరిశోధనలు రుజువు చేశాయన్నారు. ముఖ్యంగా ముర్రుపాలు పిల్లలకు ఔషధంలా పని చేస్తాయన్నారు. కొందరు తల్లులు పిల్లలకు పాలు ఇస్తే తమ అందం చెడిపోతుందని మొదటి నుంచి పోత పాలు ఇస్తారన్నారు. ఈ పద్ధతి వల్ల పిల్లలకు అనారోగ్యంతో పాటు తల్లులు కూడా పలు రకాల ప్రాణాంతక వ్యాధుల బారిన పడే ప్రమాదముందన్నారు. అందువల్ల అందరూ తల్లిపాల ప్రాధాన్యతను తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ భవాని, ఆరోగ్య కార్యకర్త చంద్రకళ, అంగన్‌వాడీ కార్యకర్తలు అమరజ్యోతి, కామాక్షి, విమల తదితరులు పాల్గొన్నారు.


మనుబోలులో మాట్లాడుతున్న సూపర్‌వైజర్ అన్నపూర్ణ

రోడ్ల మరమ్మతుకు నిధుల మంజూరు

మనుబోలు: మండలంలోని పలు గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే రోడ్ల అభివృద్ధి, మరమ్మతులకు ప్రభుత్వం రూ.18.70 లక్షలు మంజూరు చేసిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్‌డీఆర్ఎఫ్ పథకం కింద గురవిందపూడి రోడ్డు మరమ్మతులకు రూ.10 లక్షలు, గ్రామీణ రోడ్ల మరమ్మతుల పథకం కింద కుడితిపల్లి రోడ్డుకు రూ.1.50 లక్షలు, లింగారెడ్డిపల్లి రోడ్డుకు రూ.3.60 లక్షలు, మడ రోడ్డుకు రూ.2.10 లక్షలు, గొట్లపాళెం రోడ్డుకు రూ.1.50 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.

ఘనంగా పోలేరమ్మ జాతర


పూజలు నిర్వహిస్తున్న భక్తులు

తోటపల్లిగూడూరు: మండలంలోని వరకాయపూడి, అనంతపురం, మండపం, గొల్లపాళెం గ్రామాల సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న పోలేరమ్మ అమ్మవారి జాతరను బుధవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పొట్టేళ్ల బలిదానం చేసి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. గొల్లపాళెం గ్రామానికి చెందిన మామిడాల రవి ఆధ్వర్యంలో దాదాపు వెయ్యి మందికిపైగా అన్నదానం నిర్వహించారు. సాయంత్రం 7గంటలకు అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ట్రాక్టర్‌లో ఏర్పాటు చేసి విద్యుత్‌దీపాల కాంతుల మధ్య గజమాలతో అలంకరించి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రావూరు జయరామిరెడ్డి, కార్యనిర్వాహకులు రావూరు సుబ్బరామిరెడ్డి, రావూరు అమరేంద్ర, మనుబోలు శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పొదలకూరు ట్రాన్స్‌కో
ఏడీఈగా మధుసూదన్‌రెడ్డి



పొదలకూరు: పొదలకూరు ట్రాన్స్‌కో సబ్‌డివిజన్ ఏడీఈగా మధుసూదన్‌రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఏడీఈగా పనిచేసిన బడుగు జనార్దన్ డీఈగా పదోన్నతిపై తిరుపతికి వెళ్లారు. ఆయన స్థానంలో చిత్తూరు నుంచి బదిలీపై మధుసూదన్‌రెడ్డి పొదలకూరు కు వచ్చారు. మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం పొదలకూరు, కలువాయి ట్రాన్స్‌కో ఏఈలు శివారెడ్డి, దామోదర్, సిబ్బంది ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

మొక్కలు నాటడం అందరి బాధ్యత

వెంకటాచలం: మొక్కలు నాటడం అందరి బాధ్యత అని అక్షర విద్యాలయ ప్రిన్సిపాల్ కుముద అన్నారు. బుధవారం వెంకటాచలం అక్షర విద్యాలయంలో ఎన్‌సీసీ విద్యార్థులచే మొక్కలు నాటారు. కుముద మాట్లాడుతూ నానాటికి నశించిపోతున్న పచ్చదనం వల్ల పర్యావరణానికి పెనుముప్పు పొంచి ఉందన్నారు. పర్యావరణంపై అవగాహన పెంచుకుని విద్యార్థులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకోవాలన్నారు. లేదంటే భూమిపై జీవుల మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. అయితే మొక్కలు నాటడంతోనే తమ బాధ్యత పూర్తయినట్లు భావించకుండా వాటిని కాపాడే బాధ్యతను కూడా తీసుకోవాలన్నారు.


మొక్కలు నాటుతున్న ఎన్‌సీసీ విద్యార్థులు



న్యూఢిల్లీలో బుధవారం ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎం.వెంకయ్యనాయుడును కలిసి సన్మానిస్తున్న వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

ఎంపీడీవోగా మాణిక్యం బాధ్యతల స్వీకరణ

కలువాయి: ఎంపీడీవోగా మాణిక్యం బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఓజిలి ఈవోపీఆర్డీగా పని చేస్తూ పదోన్నతిపై ఆయన ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న గాయత్రీదేవి సెలవుపై వెళ్లిన తరువాత ఈవోపీఆర్డీ నరసింహారెడ్డి ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వహించారు.

పేదల గోడు పట్టదా!



సాగుకు సిద్ధమైన భూములు

● సాగు భూముల హక్కు కోసం ఎదురుచూపు

బాలాయపల్లి: ఏళ్ల తరబడి సాగు చేసుకొని జీవనం సాగిస్తున్న భూములకు హక్కు కల్పించాలంటూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్న పేదల గోడు అధికారులు, పాలకులకు పట్టడం లేదు. వివిధ గ్రామాలకు చెందిన కొందరు పేద రైతులు ఎంతో కాలంగా ప్రభుత్వ భూములు సాగు చేస్తున్నారు. ఆ భూములను పరిశీలించి అర్హులకు హక్కు కల్పించాలని కోరుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆరు విడతల భూ పంపిణీ కారక్రమం జరిగినా అప్పటికే సాగులో ఉన్న భూములకు మాత్రం పట్టాలు ఇవ్వలేదు. పట్టాలు ఇచ్చిన వారికి భూముఉ ఎక్కడున్నాయో తెలియదు. ఆరో విడత భూ పంపిణీలో పట్టాలు పొందలేని అర్హులకు ఏడో విడతలో అర్హత కల్పించేందుకు జాబితా సిద్ధం చేశామని అప్పట్లో అధికారులు రైతులకు సూచించారు. అయితే రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో ఏడో విడత భూ పంపిణీ నిలిచిపోయింది. అప్పటి నుంచి పేదలు తాము సాగు చేస్తున్న భూములకు పట్టాలు పొందేందుకు తహసీల్దారు కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. మండలంలోని గొట్టికాడు, కడగుంట, వాక్యం, నిండలి, మన్నూరు, అలిమిలి, కయ్యూరు, గాజులపల్లి, జార్లపాడు, పిగిలాం తదితర గ్రామాలలో సుమారు వంద మంది పేదలు వంద ఎకరాలకు పైగా ప్రభుత్వ భూములను చదును చేసి ఎన్నో ఏళ్లుగా సాగు చేస్తున్నారు. ఈ భూములకు హక్కు కల్పించాలని మండలస్థాయి నుంచి జిల్లాస్థాయి అధికారుల వరకు మొరపెట్టుకున్నా ప్రయోజనం లేదు. ఇదే విషయాన్ని గతంలో వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ దృష్టికి పలువురు తీసుకువెళ్లగా సీఎం చంద్రబాబునాయుడుతో చర్చించి పేదలు సాగు చేస్తున్న భూములకు పట్టాలు మంజూరు చేసేలా చూస్తానని హామీ ఇచ్చారు. అయితే నేతలు, అధికారుల హామీలు రెండేళుగా ఆచరణకు నోచుకోలేదు. దీంతో లబ్ధిదారులలో ఆందోళన వ్యక్తమవుతోంది. భూములకు పట్టాలు లేకపోవడం వలన ఎల్లి పైర్లు అయిన మినుము, పెసర పంటలను మాత్రమే సాగు చేసుకుంటున్నారు. వేరే భూములు లేకపోవడంతో జీవనాధారం కష్టంగా మారిందని వాపోతున్నారు.

ప్రభుత్వం ఆదేశిస్తేనే..



ప్రస్తుతం భూ పంపిణీ జరగడం లేదు. ప్రభుత్వం ఆదేశిస్తే ఇప్పటికే సాగు చేసుకొంటున్న రైతులు అర్హులైతే వారికే హక్కులు కల్పిస్తాం.

- రాంబాబు, తహసీల్దారు

హక్కు కల్పించాలి

ఆ భూమిలో ఆరేళ్లుగా సాగు చేస్తున్నా. అయినా పట్టాలు పొందలేకపోయా. సాగు చేసుకుంటున్న భూములకు హక్కులు కల్పించాలి.

- టీ కోటేశ్వరరావు

బోర్లు వేసుకుంటాం

సాగు చేస్తున్న భూములకు ప్రభుత్వం పట్టాలు మంజూరు చేస్తే ఆ భూముల్లో బోరు బావులు ఏర్పాటు చేసుకుని పంటలు పండించుకుంటాం.

- మస్తాన్

రైతులను పట్టించుకోవాలి

పేదలు సాగు చేసుకుంటున్న భూములకు అధికారులు పట్టాలు ఇవ్వాలి. హక్కు కల్పిస్తే ఆ భూముల్లో అన్ని రకాల పంటలు పండించుకుంటాం.

- రామయ్య

అంగన్‌వాడీ సిబ్బంది ర్యాలీ

కలువాయి: తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ కలువాయిలో అంగన్‌వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. తల్లిపాలపై ప్రజల్లో చైతన్యం కల్పించారు. తల్లిపాల ప్రాముఖ్యత, పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. అనంతరం గర్భిణులకు ప్రభుత్వం సరఫరా చేసే పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ జిల్లా కోశాధికారి రాజేశ్వరమ్మ, మండలంలోని సిబ్బంది పాల్గొన్నారు.

'కోన'లో భోజనశాల ప్రారంభం



భోజనశాలను ప్రారంభిస్తున్న తానంకి నానాజీ

రాపూరు: పెంచలకోన క్షేత్రంలో నూతనంగా నిర్మించిన కాకతీయ అన్నదాన సేవా సమితి భోజనశాలను ఆలయ ధర్మకర్తలి మండలి ఛైర్మన్ తానంకి నానాజీ బుధవారం ప్రారంభించారు. వెంకటయ్య నాయుడు జ్ఞాపకార్థం భార్య కాంతమ్మ, కుమారుడు రమణయ్య ఈ భోజనశాల భవనాన్ని నిర్మించారు. తొలుత దాతలు ప్రత్యేక పూజలు, హోమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. క్షేత్రంలో భారీ భోజనశాల ఏర్పాటు చేయడం పట్ల ఆలయ ఛైర్మన్ నానాజీ హర్షం వ్యక్తం చేశారు. దాతలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సత్రం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సత్రాన్ని అన్ని కులాలకు చెందిన భక్తులు వినియోగించుకునే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లినేని ఆసుపత్రి నిర్వాహకులు గిరినాయుడు, సమితి సభ్యులు రమణయ్యనాయుడు, శ్రీనివాసులునాయుడు, సుబ్బరామానాయుడు, ఆలయ ట్రస్టీ విజయ పాల్గొన్నారు.

సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు

● మున్సిపల్ చైర్‌పర్సన్ దొంతు శారద



బొగ్గుల మిట్టలో వర్షపు నీటిని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ దొంతు శారద

వెంకటగిరి: రెండు రోజులుగా అప్పుడప్పుడు కురుస్తున్న వర్షానికి పట్టణ పరిధిలోని 14వ వార్డు బొగ్గుల మిట్ట ప్రాంతంలో వర్షపు నీరు పోయే కల్వర్టును మూసివేయడంతో వర్షపు నీరు ఇళ్లల్లోకి చేరింది. బుధవారం స్థానికులు ఈ సమస్యను మున్సిపల్ చైర్‌పర్సన్ దొంతు శారద దృష్టికి తీసుకురావడంతో స్పందించిన ఆమె సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. వెంటనే సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతానని హామీ ఇచ్చారు. అదేవిధంగా సమస్య శాశ్వత పరిష్కారానికి సంబంధిత అధికారులతో చర్చించి చర్యలు చేపడుతామని స్థానికులకు హామీ ఇచ్చారు.

ఎస్డీవీ ప్రసాద్‌నాయుడు మృతి టీడీపీకి తీరనిలోటు

డక్కిలి: సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు, వెంకటగిరి ఏఎంసీ మాజీ ఛైర్మన్ ఎస్డీవీ ప్రసాద్‌నాయుడు మృతి టీడీపీకి తీరని లోటని అండమాన్ నికోబార్ దీవుల టీడీపీ ఇన్‌చార్జి మాధవనాయుడు అన్నారు. బుధవారం ఎస్డీవీ ప్రసాద్ నాయుడు కర్మక్రియలకు హాజరైన ఆయన ప్రసాద్ నాయుడు తల్లి సీతాలక్ష్మమ్మను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగితెలుసుకున్నారు. వెంకటగిరి నియోజకవర్గంలో టీడీపీ ఓ మంచి నాయకుడ్ని కోల్పోయిందన్నారు. ఈ కుటుంబాన్ని టీడీపీ అన్నివిధాల ఆదుకుంటుందన్నారు. ప్రసాద్ నాయుడు పెద్దకర్మకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గంగోటి నాగేశ్వరరావు, చెలికం శంకరరెడ్డి, డక్కిలి జడ్పీటీసీ ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు, వెంకటగిరి ఏఎంసీ ఛైర్మన్ పులికొల్లు రాజేశ్వరరావు, బీజేపీ సీనియర్ నాయకులు ఎల్ కోటి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కేవీకే ప్రసాద్, దేవునివెల్లంపల్లి స్తంభాలగిరి ఈశ్వరయ్య స్వామి దేవస్థానం మాజీ ఛైర్మన్ నర్రావుల ప్రకాశం నాయుడు, మాధవాయపాళెం సింగిల్ విండో అధ్యక్షుడు నర్రావుల వేణుగోపాల్, లింగసముద్రం సర్పంచు వేముల నాగభూషణంనాయుడు తదితరులు హాజరయ్యారు.



ఎస్డీవీ ప్రసాద్ నాయుడు కుటుంబసభ్యులను పరామర్శిస్తున్నటీడీపీ నేత మాధవనాయుడు

సాంఘిక బహిష్కరణ ఎత్తి వేయాలి

వెంకటగిరి: గరగపర్రు గ్రామంలో దళితులపై విధించిన సాంఘిక బహిష్కరణ ఎత్తివేయాలని సామాజిక హక్కుల వేదిక నాయకులు డిమండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ప్రధాన వీధుల్లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వేదిక నియోజకవర్గ కన్వీనర్ వడ్డిపల్లి చెంగయ్య మాట్లాడుతూ పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరు మండలం గరగపర్రు గ్రామ చెరువు కట్టపై అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు విషయమై 400 దళిత కుటుంబాలపై సాంఘిక బహిష్కరణ చేయడం దారుణమన్నారు. ఈ విషయమై ప్రభుత్వం స్పందించి దళితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మున్సిపల్ కార్మికుల కడుపు కొట్టే 279 జీవోను వెంటనే రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జనతా హాస్పిటల్ డాక్టర్ సుధాకర్, బాలకృష్ణయ్య, సుబ్రహ్మణ్యం, ప్రసాద్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

5వ రోజుకు ఎమ్మార్పీఎస్ దీక్ష

రాపూరు: ఎస్సీ వర్గీకరణ తక్షణమే చేపట్టాలంటూ స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ చేస్తున్న రిలే దీక్షలు బుధవారం నాటికి 5వ రోజుకు చేరుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి కేంద్రానికి అఖిలపక్షాన్ని పంపి ఈ పార్లమెంటు సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లు పెట్టాలని నాయకులు రంగయ్య డిమాండ్ చేశారు. ఐదో రోజు తెగచెర్ల గ్రామానికి చెందిన మాదిగలు పెద్ద ఎత్తున దీక్షల్లో పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రి భవనాల పరిశీలన

రాపూరు: పట్టణంలో రూ.4 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి భవనాలను జిల్లా వైద్య విధాన పరిషత్ సమన్వయ అధికారి సుబ్బారావు బుధవారం పరిశీలించారు. భవన నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని, మిగిలిన పనులను వేగవంతంచేయాలని కోరారు. ఆయన వెంట స్థానిక వైద్యులు చంద్రశేఖర్, మయూన్, కృష్ణకుమార్ తదితరులు ఉన్నారు.

సినిమా గైడ్

వెంకటగిరి

త్రిభువని:	గౌతమనంద
జ్యోతిమహాల్:	నాయకి
భ్రమరాంభ :	ఫిదా

రాపూరు

శ్రీనివాసమహల్:	గౌతమ్‌నందా
వేంకటేశ్వరమహల్:	ఫిదా